Printed by
V. VENKATESWARA SASTRULU
OF V. RAMASWAMY SASTRULU & SONS
AT THE 'VAVILLA' PRESS, MADRAS.

శ్రీరస్తు

శ్రీమదధ్యాత్మరామాయణకీర్తనలు.

బాలకాండము.

1. ధన్యాసి - ఆదితాళము.

పల్లవి.—నమ శ్శివాయ తే నమోభవాయ.

అనుపల్లవి.—సమానాధికరహితాయ శాన్తాయ స్వప్రకాశాయ। ప్రమోదపూర్ణాయ, భక్తౌఘ, పాలనాయ నమ.

గర్వితదానవలోక, ఖణ్డనాయ శ్రీరజత। పర్వతాగ్రనిలయాయ, పావనాయ। సర్వలోకపాపపుంజ,నిర్వాపణాయశర్వాయ। దర్వీకర భూషణాయ, సర్వోత్తమాయ నమ. 1

అణ్డజాధిపవాహన కాణ్డాయ మేరుశైలకో। దణ్డాయ శితికంఠాయ పండితాయ। మండితత్రిపురజయో, ద్దండతాండవాయ బ్రహ్మాండనిలయాయ మహా, మాయాతీతాయ నమ.

మందహాసవదనార, విందసుందరాయ యోగి। బృందానందదాయ శత్రు భీకరాయ। ఇందుసూర్యాగ్ని నేత్రాయ, నందిత ప్రమథగణాయ। నందివాహనాయ పోషిత, బృందారకాయ. నమ 3

నిరుపమానందఘన, నిశ్చితాయ శాశ్వతాయ। వరదాభయంకరణాయ, గిరిశాయ। తరుణేన్దు శేఖరాయ, పరమపురుషాయ భవ। హరణాయశ్రీకాళ, హస్తీశ్వరాయ. నమ. 4

గఙ్గాభఙ్గతరఙ్గ, సఙ్గతజటాజూటాయ । సఙ్గీతలోలాయ శుభ, సఙ్గతాయ। అఙ్గజాన్తసఙ్గమద, భఙ్గాయస్ఫటికోష।మాఙ్గాయ శేషశై, లాధీశమిత్రాయ. నమ. 5

2. రేగుప్తి - అటతాళము.

పల్లవి —ఈసంశయము వారింపవే పర, మేశ నన్ను మన్నింపవే.

అను.—శ్రీసదాశివ ప్రశ్న, జేసెద వివరింపు। వాసుదేవ తత్త్వము, మహాత్త్వము। భాసమానవిలాస నేనిదె నీసత్కృపావలోకనమున । నీసమయమున దెలియవలసినదే సమస్తమిదే ప్రశస్తము. ఈసంశ.

జ్ఞానవిజ్ఞాననిశ్చలభక్తివై రా, గ్యానందములకు నిధానమైన విన్న । శ్రీనిలయమై వెన్నవలె మృదువై యస, మానమై నుతిగన్న, మార్గము మిన్న । గ్గైన బహుగోప్యతరమైన య, నూనముగ సెలవిమ్ము చంచల । లే నితంబినులనకు నే నీదాన దానవవైరి మ్రొక్కెద. ఈసంశ. 1

వారిజాక్షు జగదాధారమూర్తియైన, శ్రీరామునియందు సారసద్భక్తి।కారూఢమై ముక్తికారణమైయల, రారు నొక్కయుక్తి, నాదిశక్తి। మీరరసిధీరరసికాళికి, సారకళలూరఁబలుకుముభవ । నీరధికి తారకము భక్తి, మీర సుజనులు వేతె లేరని. ఈసంశ. 2

దేవ శ్రీరాముని దేవదేవుగా ష, డ్భావాతీతునిఁ గాసుధీవరు లెల్ల । భావము రంజిల్లఁ బల్కుదు రతని, భావింతురదియెల్లఁ, గల్లగాదె । గావునను శ్రీవిభుఁడు ముక్తికి, కేవలము తావలమలైనను । శ్రీవెలయుభూవలయమున తను, భావుఁడై జీవుఁడైనదేమి. ఈసంశయ. 3

మాయావృతుఁడై రామస్వామి సన్మూర్తి దాయకుని
గను తను దాఁ దెలియలేఁడు । వేయేల నతఁడు జూడు, ఆత్మను
తత్వవేత్తలకే నేఁడు దెలిపినాఁడు। మాయికుఁడటందు రాకకొంద
ఱి, దేయథార్థము నేఁను సుజన । ధ్యేయుఁ డెటులగు నైన
జానకి, కాయొడలఁ దానడల నేటికి. ఈసంశయ. 4

ఈవాక్యముల కర్థమీావుగా కితరులు, భావించి పలుక
నేర్పరులెవరు లేరు । దేవుఁడవై చెలువు మీారునిన్ను జేరు,
ధీరాత్ములు గోరు, కోర్కెలీడేరు । ఈవసుధ శేషశైలాధిపుఁడై
వెలుఁగు రాఘవుచరితము సు। ధావర్షమై చెవులపండువు గా
వించు సేవించుజనులకు. ఈసంశయ. 5

3. భైరవి - అటతాళము.

పల్లవి.—వినవే సత్యవాణి శర్వాణి అలి, వేణి నీరజపాణి.
అను —వనుగోరి భజియించి, నను మదిలో నుంచి । నను వర
దుఁడనౌదు, సంశయము లేదు । మునుపు ఇటులిదియడుగ
రెవ్వరును మహాయోగివరసంభా।వనముజీవనమమృతసే,వన
ము, జన్మపావనము. వినవే.

శ్రీరామునకు నమస్కారము జేసి యని । వారణనాత్మ
త, త్వము నీకు వివరింతు । నా రాఘవుఁడు శౌరి, యజ్ఞానహారి
జి । తారి శ్రీవిహారి, మాయాధారి। తారకకీర్తిప, త్యజ్ఞానస్ఫూ
ర్తివి। దారితార్తి దేవ, తాచక్రవర్తి, చిదానందమూర్తి । యై
రాజిలు శ్రీ, హరిమాయకెల్ల నా । ధారమైనందువల్ల, మోహా
ము కల్ల । శౌరి ప్రకృతికి నాదినిజమూ, యారూఢిజగములు
సృజియించి య । నారతము నభము గతి వెలిలోను, పూర్ణ
తసుబూను. విన.

విततమాయచే ని, ర్మితమైనజగము వి। స్మృతి సూచి చుంబిత, శిలచేఁ బరిణమించు। గతియె కర్తృత్వము, అతనికి లేదు దు। ర్మతులెఱుఁగరీదారి, కోర్కులఁ మీరి। మతిహీను లైరి యే, మనవచ్చు వారిసం। సృతియె కోరియందు, చే బద్ధు లైరి యామధుకైటభారి। అతిశుద్ధచిద్ఘనుఁ డని తెలియకజ్ఞాన। మతనికిఁ గలదందురు, భువిలోఁ గొందఱు। తతవసుద్యుతిల సన్మాలిక, నుతగళాన్వితమయ్యె మఱచిన। గతి మనస్థితుఁడౌ జగద్గురుని, ఖలు లెఱుంగరని. విన. 2

అకటా సూర్యునియందు, నప్రకాశత్వము। యొకనాటి కైనను, యున్నదేయటువలెనే। ప్రకటమైజ్యోతిస్సు, భావమాత్ము నియందు। పనిలేదుమాయవాదు, వీవికమీఁదు। అకలంక గనవే ని, త్యముసమ్మిమనవే ర। ఈకుఁడనవే శేష, శైలేశుగనవే భక్తి యుచేకొనవే। అకుటిలునకు చాంచ,ల్యము చెప్పుటలు చలదృ। ష్టికిచూడనునికిపట్టు, భ్రాంతమైనట్లు। సకలకాలములను ప్రభా మా,లికిపగ ల్రాత్రి లేనటులా। త్మకును జ్ఞానాజ్ఞానములు రెండు, లేనివైయుండు. విన. 3

4. కేదారగౌళ - ఆదితాళము.

పల్లవి —సీతారామమారుతిసంవాదము, చేరివినవే శ్రీదము.

అనుపల్లవి —సీతాంశుముఖియా, చరితమునందలి। చాతుర్యముచూడు, సంశయమువీడు। ఖ్యాతిగ మును దశ,కంఠుని రవికులజాతుఁడై నరఘురాముఁడుసబల। వ్రాతముగనుజంపి, సాప్తుఁడై సా, కేతపురిజేరియు,న్నతఱిని నడిచిన. సీతా.

హాటకసింహాసనమున రాముఁడు, కోటిసూర్యసమకాంతిని వెలుఁగుచు। పాటలాధరిధరాసుతతోడను, పరగవసిష్ఠాది

గురుబుధమిత్ర । కోటిసేవింపనాదినారాయణుఁడౌ, మేటిభక్తా
సుమోదికమలావినోది।దీటు లేకకొలువుండి హనుమంతుమనసు,
దెలిసి సీతను బలుకుమన ముద్దుగులుక । మాటికిభక్తజనాగ్రణి
కృతమతి, సాటిలేని శౌర్యధైర్యఘనుఁడును మేటియైనయనిల
సూనుగనుఁగొని, తేటముగనులోకవిమోహినిబలికెను. సీతా.1

రాముఁడు పరమానందమయుఁడు సర్వచరాచరపరి
పూర్ణుఁడవ్యయుఁడు। సామగానలోలుఁడచలుఁ డాద్యుఁడు,సర్వ
సాక్షి సుమ్ము వినిర్ముక్త । కాముఁడిదినిజమ్ము, పరమాత్ముఁడనుచు
వేమారు దెలిసికొమ్ము, భక్తులసొమ్ము । సామీరీసంశయమెల్లను
బోజిమ్ము, నామాటమదినమ్ము, ధీనిధివిగమ్ము । యేమనవలెనే
మూలప్రకృతిని, యీమహాత్ముసన్నిధానమాత్రను।ఈమహాద్భు
తము, లొనర్చుమూధులు, స్వామియందునారోపణసేయుదు
రనె. సీతా. 2

ఈకోసలపురిలో రాముఁడై దశరథునకు, నితఁడు బుట్టు
టయు విశ్వామిత్రుయాగము। సాకల్యముసేయుటయునహల్యకు
శాపము బాపుటయు, విలువిఱచినన్ను । చేకొనిచెలఁగుటయు,
పరశురాముని, డాకయడంచుటయుఁ, బురిఁజేరుటయు । కైక
వనుప దండ, కాటవికేఁగుట, ప్రాకటమాయాసీతహృతియందు
చేత । శ్రీకరరవిసుతుఁ, జేరి వాలినటు, జీరి వారినిధిగట్టి రావ
ణుని । భీకరాజిఁ దునిమి నన్నుగైకొని, సాకేతము జేరవెల్ల
మత్కృతియనె సీతా. 3

ఆరాఘవునియం, దీవిధమజ్ఞాను, లారోపణసే,యుదురు
మధుకైట । భారినిర్వికారుఁ డఖిలాత్మకుఁడు, పరిణామరహి
తుఁడు బ్రహ్మమేయితఁడు । సూరిబృందనుతుఁడు ఆనందయు

తుఁడు, భూరిభువనహితుఁడు, సకలసమ్మతుఁడు । కారుణ్యానైర్ఘృ ణ్యా, హేయోపాదేయసుఖదుఃఖ, గమనాగమనాది,ద్వంద్వము లు లేవి । శ్రీరమణీయునకీవిభునెఱిఁగిన, వారిఁ జేరవెలచిమాయ పరువిడు । దారితారి శేషశైలశిఖరవిహారిఁ జేరి కడతేరుదారి యిది. సీతా. 4

5. సావేరి - ఆదితాళము.

పల్లవి —వినుమని శ్రీరాముఁడు తాఁ బలికెను, విశదముగను జేరి.

అను.—జనకజచే విన్న యనిలజునికి జ్ఞాన । జనకమానట్లు గాను మోదముతోను.

సమతను ఆత్మానాత్మపరాత్మల, జాడలు త్రివిధములు పవనజ ।మమ తాహంకారకర్తృత్వములన, మరినయది యాత్మ। రమణ నన్మృతజడదుఃఖములను నీరసమయినది యనాత్మ, నిత్య ము । విమలము సత్యజ్ఞానానందా, త్మిక మిదియె పరాత్మ, మహాత్మా విను.

ఆకాశము త్రివిధం బయినట్లు ప, రాత్మ త్రివిధమాయె, దెలియఁగ । నైకముగాను పరాకారము జ,లాశయబింబిత మైన । చేకొని తదవచ్ఛిన్నాకాశము, చెలఁగి భిత్తియందు, నెంతయు । ప్రాకటముగ నిటు ప్రతిబింబితమై,ప్రబలినదీచాయ, శ్రీయాంజనేయ. విను. 2

చాతురి మీరినఖండాద్వితీయ, చైతన్యమువలన, బింబ భూతుఁడై త్రివిధాహంకారవిరా, ట్పురుషుఁడు జూపట్టె।అతని యందాభాసరూపమయి, భూతేంద్రియమనో, వృతమయి ।

ఖ్యాతిఁగాంచి జీవాత్మయనఁదనరెఁ, గనుఁగొనుమీజాడ, క్రమ
ముతోడ. విను. 3

గుణమయమాయకర్తృతయు బాసం,గినజీవత్వాదిమలి
నములు । గణుతింప నవిచ్ఛిన్నమైనయవి, కారపరాత్మ,యందు।
అనయముననునారోపణసేయుదు, రజ్ఞానులుభువిలో, నెఱుఁగక।
అనిశము శుక్తిరజతమని భ్రమయుటే,యాభాస మనఁ దగును,
దెలియనగును. విను. 4

చెలఁగు నవిచ్ఛిన్నతబ్రహ్మముఁవి,చ్ఛేదము కల్పితము,
గావున, నలభిన్నునకు పూర్ణాత్మకునైక్యము, వలనను సుజను
లచే, అలఘుతత్వమస్యాదిమహావా,క్యములచేఁ బ్రకటమై,
యలరెడు । వెలయఁగ నైక్యజ్ఞానము గల్గన,విద్య మాయ
మాను, గుణములతోను. విను. 5

పావనులై యీక్రమ మెఱిఁగినమ,ద్భక్తులు మత్పద
ముఁ, జెందుదు । రీవసుధను భక్తివిహీనులుగ, గర్వితులై,
దుర్మతులై। కేవలమును శాస్త్రగర్తములఁబడి, కెరలి భవశత
ముల, నొందుచు । భావము చెడి సుజ్ఞానదూరు లయి, పోవుట
నిశ్చయము, నీకేమిభయము. విను. 6

పరమమైనయీయుపదేశము గో, ప్య మిది భక్తిలేని
వారి । కరయ నింద్రరా,జ్య మొసంగిన నియ్యకు మిది, భవహా
రము । గరిమ నఖిలవేదాంతసారసం,గ్రహము శుభావహము,
కనుఁగొను । సురుచిరశేషాచలశిఖరనివా, సుఁడనై భువిలోను,
వెలసినాను. విను. 7

6. కాంభోజి - ఆదితాళము.

పల్లవి—నే ధన్యనైతి నే జగత్ప్రభో, సాధులోకవిభో.

అను—మాధవ చరణారవింద, మకరందము గ్రోలఁ గల్గె. నే ధన్య.

మునుమిడి సంశయ మనే, ముడి వీడె నీయనుగ్రహా। మున రామ తత్త్వము సంక్షేప, ముగ వింటి కడతేర గంటి। మనసుతనివి దీరదాయె। మన్నింపవే దైవరాయ, అనువందనిను జేరమాయ, యతిదూరమై తొలఁగిపోయె. నే ధన్య. 1

అద్వితీయాఖండపరిపూ,ర్ణానంద వారిధిలోన। చిద్విలా సోల్లాసినై రం,జిల్లఁ జేసి నన్నుడాసి। హృద్వికాస మొనరించి, హితవాక్యము లుపదేశించుటచే। విద్వన్నుత శంకర వి, శ్వేశ శంభో మహాదేవ నే ధన్య. 2

స్వామీ నే నీచేవిన్న యీచరితము నవరసభరితము, వేమాఱు దీని వినఁ బల్కు, వీను లమృతముఁజిల్కు, శ్రీమహి ళాభిరాముఁడై, శేషాద్రి ధాముఁడైన శ్రీరాముని దేవతా సార్వ, భౌముని నీవలన దెలిసి నే ధన్య. 3

7. గౌళిపంతు - ఆదితాళము.

పల్లవి—వినుము ధరాధరవరతనయా ధృత, వినయా సరస గుణాభినయా.

అను—చనువుమీఱ నన్నిడిగిన యీశుభ, చరితము పాతదు రితము యిది నిరతము. వినుము.

రావణాదిదుష్టాసురకోటుల, మోవలేక భరపీడితయై భూ।దేవి విమల గోరూపము గైకొని, శ్రీవిలసిలు బ్రహ్మలోక మునకు।తీవిగ నేఁగి విరించిచరణా,జీవము లశ్రుకణమ్ములఁదడ పుచు। సావధానముగ మ్రొక్కి వినతయై తా వచ్చుట విను పించె విశదముగ. వినుము. 1

వనజభవుం డొకముహూర్తమాత్రము, మనముననంత
యు నూహ చేసి క్రొ । న్ననవిల్తునితండ్రిని గనుఁగొనుటకు, ముని
సురపరివృతుఁడై భూసహితము । గను చని క్షీరసముద్రతీర
మున, ననుపమభక్తి వినమ్రుఁడై హరిని । వినుతించెను వేదాంత
వాక్యముల, ఘనవిన యానందములు పురిగొన. వినుము. 2

కోటిసహస్రాంశు సమప్రభ చే, మాటికి దిక్కులు తేట
ము సేయుచు । హాటకాంబరము కటిపై వెలుఁగ కిరీటహారకే
యూర కాంతులు ల । లాటకంఠబాహువులను దనరగ, మేటి
కౌస్తుభ శ్రీవత్సములకు । నాటపట్టయి చతుర్భుజుఁ డగుచు ని,
శాటవైరి గనుపట్టె మోదమున. వినుము. 3

గరుడవాహనారూఢుఁడు కమలా,ధరణీయువతీయుగళ
యుతుఁడు శం।ఖరథాంగగదాపద్మ విరాజితుఁడురుతరవనమాలి
కాభిరాముఁడు । ధర నీరేజవిశాలలోచనుఁడు, వరమామృతక
రుణాలోకనుఁ డగు । హరిచరణద్వయి శిరము సోఁకగను, సర
సిజగర్భుఁడు మ్రొక్కి పలికె నది. వినుము. 4

తనువు మనసు ప్రాణము లింద్రియముఁలు, వినుత నిశ్చ
యాత్మిక మగుమతితో । నొనగూర్చి భవత్పదవినతుఁడ నై,
తినని సుహృత్పుండరీకమునకును । గొని నిరతానందాను
భవంబున, నెనయువారు భవరహితుల భవత్రిభు । వనముపుట్టి
పెరిగిగెడయు టిదినీ, ఘనమాయగదాయనె పితామహుఁడు.
విను. 5

సూరిజనులు వేదాంతమునందలి, సారవిచారము చేసి
ఘోరసం।సారరుక్పీడితుల కౌషధంబు, దారభక్తి యనిపల్కరి
గానయ । నారత మది దయ జేయు మనిన విని. శౌరి యజుని,

కరుణార్ద్రదృష్టిచే। నారసి నీయభిమతము లొసంగుదుఁ, గోరు మనినసుత్సుకుఁడై పలికెను. వినుము. 6

శ్రీలలనాధిప చిత్తగింపుమీ, భూలోకమునను రావణుఁ డనఁగా।పౌలస్త్యునిసుతుఁ డొకఁడు గలఁడు సువిశాలమైతగు మదీయవరంబున । మేలు జెంది సురకంటకుఁడై కడు, చాలి యున్నవాఁడతనికి మర్త్యుని। చే లయంబు విధియించితి దను జాని, నీవా మనుజుఁడవై వధింపు మనె. వినుము. 7

వనజోదరుఁ డిట్లనియెను కశ్యప, ముని మును ననుతన యుని గమ్మని వేఁ। డిన నే సమ్మతిపడితి నిపు డితం, డినకుల మున దశరథుఁడైనా డా। ఘనునకు కౌసల్యకు పుత్రుఁడనై, జనియించెద నిజయోగమాయయె । జనకునియింటను సీత యగునుపొ,మ్మనిచక్రి తిరోధానము నొందెను. వినుము. 8

సురలకు నిట్లనియెను చతురాస్యుఁడు, హరివాక్యము లెల్లవింటి రేవా। నరుల సృజింపుఁడు మాయంశములను, పర మేశునకు సహాయము సేయుఁడు। పరమసమ్మతంబగు ననుచు వసుం,ధరనూరడించి నిజనివాసమున। కరిగె నలువ శేషాచల వాసుని, శరణాగతవత్సలుఁ డని పొగడుచు. వినుము. 9

8. కన్నడ - ఆదితాళము.

పల్లవి—అందముగ నీకథవినవే రజ, తాచలసదనా, పరిహాసి తవి । నిందితారవింద చంద్రవదనా, కుందబృందసుందర రదనా.

అను—మందయాన దశరథవసుధేశుఁడు, మాన్యయశుఁడ యోధ్యా, కాంతుఁడు పొందుగఁ దనయులు లేనందుకు వగఁ, జెంది వసిష్ఠునిఁజేరి పల్కెసా. నంద.

మనవివినుముస్వామీనాకిఁక శ్రీ, మంతులైసుతులు, ఏవె
ర । పునజనియించెవరాత్మజహీనునకు ధ, నంబు సుఖకరంబు
గాదుగదా । అనినరాజుకనిరియె నావసిష్ఠుఁడు, జననాయకనీకు,
కొడుకులు । ఘనులమనయశోధనులునల్వురిక, గల్గెదరందు
కుపాయముగలదనె. నంద. 1

శాంతుఁడైన ఋశ్యశృంగ మహానీ, శ్వరుని బిలువనంపు
మీఁవుని । తాంతపుత్రకామేష్టినిసంతర, సంతోషస్వాంతుఁడ
వైయొనరింపు/మంతయుఁద్వరగాననుఁడును శాంతా, కాంతుని
రావించి, రిపుదు । ర్దాంతుఁడుమునిపరివృతుఁడై సరయువు, చెంత
యజ్ఞదీక్ష చేకొనినిలిచె. నంద. 2

వేదమంత్రములు బలుకుచు శుచియై, వేల్వగహుత
వహుఁడు, హవ్యము । సాదరమునఁగైకొనితగఁ బ్రదక్షి, ణార్చు
లలరజ్వలియించెనువసుప్రభుఁడై । ఖేదహరుఁడుయజ్ఞేశుఁడుదశ
రథ, మేదినీశ్వరునకు, శుభసం । పాదకమగుపాయసపాత్రమొ
సఁగి, పరమాత్ముఁడుసుతుఁడగునీకనిచనె. నంద. 3

లలి నలరిరి మానులులబ్ధమనో, రథుఁడై దశరథుఁడు,
ముదమునఁ । జెలఁగుచు ఋశ్యశృంగవసిష్ఠుల, చేననుజ్ఞఁగొని
హవిస్సువేడుకను । కలితగుణుఁడు కౌసల్యకుసగమును, కైకకు
సగమొసఁగ, వారలు । దెలిసి సుమిత్రకుదమయంశములం, దెల
మిసగముసగ మొసఁగిరి నిరతా. నంద. 4

పరమాన్నము భుజియించినముప్వురు, తరుణులుగర్భిణు
లై, వెలిఁగిరి । నిరతముసురకాంతలనఁగఁదొమ్మిది, నెలలునిండ
కౌసల్యగనెనుసుతుని । పరఁగఁజైత్రశుద్ధనవమిని పున, ర్వసున

త్పుత్రమున, సుమనో । హర కర్కాటకలగ్నమునను శ్శేషాచలే శుండగుహరిజనియించెసా. నంద. 5

9. శంకరాభరణము - అటతాళము.

పల్లవి —శ్రీరాముని గాంచెను, పార్వతీవినవే-మనకౌసల్యయా, త్మారాముని గాంచెను.

అను.—ఘోరమైహర్నాశ్రు, పూరముకన్నుల । జారభయసంభ్రమా, శ్చర్యము ల్బైనఁగొనఁగా. శ్రీరాముని.

అలనల్లకలువఙే, కులచాయ మేనిచేఁ । జెలఁగువాని పసిఁడి, చేలఁగట్టినవాని । వెలయునాల్గుభుజ, ములవాని కను గొల్కుల నరుణరేఖలు, కలవాని స్వర్ణకుం । డలలసితగండ మం,డలములవానియ।స్ఖలితరవికోటి ప్ర,కాశుని రత్నో।జ్జ్వలకి రీటము వాని, నళినీలకుటిలకుం, తలముల చేముద్దు, గులుకుచుం డెడివాని. శ్రీరా. 1

ఘనతరశంఖచక్ర గదాబ్జములవాని । వనమాలికయురు తదనరువాని చిఱున । వ్వును వెన్నెలలా. ననచంద్రుఁడు దిక్కు। లను వెదచల్లఁజే, ల్వాలలారెడువాని । యనుపమానకరు, ణామృ తపూర్ణనే । త్రునిమంజీరాంగ, దునిశ్రీవత్సకటకకం । కణ హారకేయూర, కౌస్తుభాదిభూ, షణభూషితునిఁజూచి తనివిదీ రక తిరుగ. శ్రీరా. 2

శరణాగతులను, కరుణరక్షించుశ్రీ,ధరనీకు బహువంద-నములొనర్చెద । శరణుగర్వితదనుజ,చయవిరామ రామ। శర ణుదేవతా, సార్వభౌమ నీవే । పరమాత్ముఁడవుజగ, త్పతివీశుఁ డవు హరివి । వరయోగిబృందహృ, ద్వనజకర్ణికాం । తరమున

సురుచిర, రాకాజ్యోతివై మెఱయునిన్నెన్ననా, తరముగాదని తిరుగ. శ్రీరా. 3

ఈశనీవునిఖి, లేంద్రియసాక్షివి । శ్రీశుఁడవీవిశ్వ, సృష్టి సంరక్షణ । నాశములొకటను, జేసిసేయకయున్న । వాశిచేఁ బోయి, పోవనివాఁడవై ప్రకృతి । డాశిడాయనివాఁడ, వై శాశ్వతుఁడవై యా । కాశాదిభూతసం, ఘముల కెల్ల నవ । కాశమై నీవుప్ర, కాశింతువిదిమాయపాశాదిబద్ధుల కెఱుఁగ వశముగాదని తిరుగ. శ్రీరా. 4

నీజఠరమునంద, నేకబ్రహ్మాండము లీ । రోజఁబరమాణువులై, యున్నవిప్పుడునీవు । రాజిల్లునాయుద,రమునబుట్టుట కల్ప । భూజమునుముంగిట, మొలచి నట్లయ్యెనం । భోజాక్షపతి ధన, పుత్రాదిసక్తనై । నేజెల్ల సంసార, నీరధిఁబడనొల్ల । శ్రీజాని నీశరణు, జెందితి నామదిని । తేజరిల్లుచునుసు,స్థిరుఁడవు గమ్మని. శ్రీరా. 5

ఈయఖిలమునుమో, హింపఁజేయునీదు । మాయకు నగుపడ, జేయకుననుశేష! శాయియిారూపము, సంహరింపఁగ బోయి । కాయజజనక చ,క్రనిముద్దుపట్టివై । హాయిగానన్నలర, జేయుమమితానంద । దాయివనినినుమదిని, దలఁతుర ఘనులెల్ల । మాయురేయనుచువే, మారునువినుతించి । శ్రీయుతమూర్తియా, శేషాచలేశుఁడా. శ్రీరాముని. 6

10. ముఖారి - ఆదితాళము.

పల్లవి.—రామునిసకలగుణాభి, రామునినిఖిలరాక్షసవి, రాముని వర్ణింపవశమా.

తు త్రమున, సుమనో । హర కర్కాటకలగ్నమునను శ్శేషాచలే
శుఁడగుహరిజనియించెసా. నంద. 5

9. శంకరాభరణము - అటతాళము.

పల్లవి —శ్రీరాముని గాంచెను, పార్వతీవినవే-మనకౌసల్యయా,
త్మారాముని గాంచెను.

అను.—తోరమైహర్షాశ్రు, పూరముకన్నుల । జారభయసంభ్ర
మా, శ్చర్యముల్బెనఁగొనఁగా. శ్రీరాముని.

అలనల్లకలువతే, కులచాయమేనిచేఁ । జెలఁగువాని
పసిఁడి, చేలఁగట్టినవాని । వెలయునాల్గుభుజ, ములవాని కను
గొల్కుల నరుణరేఖలు, కలవాని స్వర్ణకుం । డలలసితగండ
మం,డలములవానియాస్ఖలితరవికోటి ప్ర,కాశుని రత్నోజ్జ్వలకి
రీటమువాని, నళినీలకుటిలకుం, తలముల చేముద్దు, గులుకుచుం
డెడివాని. శ్రీరా. 1

ఘనతరశంఖచక్ర గదాబ్జములవాని । వనమాలికయరు
తదనరువాని చిఱున । వ్వను వెన్నెలలా. ననచంద్రుఁడు దిక్కు
లను వెదచల్లఁ జే, ల్వాలలారెడువాని । యనుపమానకరు, ణామృ
తపూర్ణనే । త్రునిమంజీరాంగ, దునిశ్రీవత్సకటకకం । కణ
హారకేయూర, కౌస్తుభాదిభూ, షణభూషితునిఁజూచి తనివిదీ
రక తిరుగ. శ్రీరా. 2

శరణాగతులను, కరుణరక్షించుశ్రీ,ధరనీకు బహువం
దనములొనర్చెద । శరణుగర్వితదనుజ,చయవిరామరామ । శర
ణుదేవతా, సార్వభౌమ నీవే । పరమాత్ముఁడవుజగ, త్పతివీశుఁ
డవు హరివి । వరయోగిబృందహృ, ద్వనజకర్ణికాం । తరమున

సురుచిర, రాకాజ్యోతివై మెఱయునిన్నెన్ననా, తరముగాదని తిరుగ. శ్రీరా. 3

ఈశనీవునిఖి, లేంద్రియసాక్షివి । శ్రీశుఁడవీవిశ్వ, సృష్టి సంరక్షణ । నాశములొకటను, జేసిసేయకయున్న । వాశిచేఁ బోయి, పోవనివాఁడవై ప్రకృతి । డాశిడాయనివాఁడ, వై శాశ్వతుఁడవై యా । కాశాదిభూతసం, ఘములకెల్ల నవ । కాశమై నీవుప్ర,కాశింతువిదిమాయపాశాదిబద్ధుల కెఱుఁగ వశముగాదని తిరుగ. శ్రీరా. 4

నీజఠరమునంద, నేకబ్రహ్మాండము లీ । యోజఁబరమా ణువులై, యున్నవిప్పుడునీవు । రాజిల్లునాయుద,రముఁనబుట్టుట కల్ప । భూజమునుముంగిట, మొలచి నట్లయ్యెనం । భోజాక్షపతి ధన, పుత్రాదిసక్తనై । నేజెల్ల సంసార, నీరధిఁబడనొల్ల । శ్రీ జాని నీశరణు, జెందితి నామదిని । తేజరిల్లుచునుసు,స్థిరుఁడవు గమ్మని. శ్రీరా. 5

ఈయఖిలమునుమో, హింపఁజేయునీదు । మాయకు నగుపడ, జేయకుననుశేష ! శాయియీరూపము, సంహరింపఁగ దోయి । కాయజజనక చ,క్కనిముద్దుపట్టినై । హాయిగానన్న లర, జేయుమమితానంద । దాయివనినినుమదిని, దలఁతురు ఘను లెల్ల । మాయురేయనుచువే, మారునువినుతించి । శ్రీయుతమూ ర్తియా, శేషాచలేశుఁడా. శ్రీరాముని. 6

10. ముఖారి - ఆదితాళము.

పల్లవి.—రామునిసకలగుణాభి, రామునినిఖిలరాక్షసవి, రాముని వర్ణింపవశమా.

అను — వేమారులుకౌసల్యనీవే, మేమి గోరినావదియెల్ల । శ్రీ
మాఱనొసఁగితిననుచు, ప్రేమచేజననితోఁబలికిన. రాముని.

మున్ను బ్రహ్మానన్ను వేఁడు, కొన్న భూభారముదీర్ప । వ
న్నెమీరఁగను నేఁడు, నీగర్భమున । జెన్నలరఁబుట్టితిఁ జూడు,
రావణాసురుఁడన్నిటగర్వించినాఁడు, వానివధియించి । సన్నుతి
గాంతు నీరేడు, జగములలోన । మున్నలరదశరథుఁడునీవు,
నన్నుదపమునమెప్పించి । కన్నారునీవదితివతఁడు, కశ్యపుఁడని
కౌసల్యకుఁ దెలిపిన. రాముని. 1

అనుచుఁ దల్లితోఁ బలికి, హరి ముద్దుబాలుఁడై కలికి ।
తనమున హరి నీలగాత్రుఁడై, వికసితనవ్య । వనజదళవిశాల
నేత్రుఁడై, చక్కనివాఁడనుచునుతియించపాత్రుఁడై, అమలప్ర
కాశమునకుఁ జూడఁదరుణమిత్రుఁడై, విలసిల్లెనంత । ఘనుఁడైన
తనయుఁడుగల్గె, ననివినిదశరథుఁడానంద । మునను గురునితో
డఁగూడి, చనుదెంచికన్గొనెను శ్రీరఘు. రాముని. 2

విరులవానలపుడుగురిసె, వేడ్కజయదుందుభులు మొర
సె । సురసుందరులెలమినాడిరి, గంధర్వనరులు । సరసులై రాగ
ములుబాడిరి, మానులుదోషా । చరులవలనిభయమువీడిరి, పో
రులానంద । కరునిచూడగుమిగూడిరి, దశదిశలయందు । పరిమళ
మిళితములైన తెమ్మెరలువిసరెదివినిసురలు । వరవిమానారూఢు
లై శ్రీ, హరిహరియని మ్రొక్కిరాత్మా. రాము. 3

ఘనవిభుఁడైనకౌమరుని, గనెను కైకచంద్రబింబాననం
లను సుమిత్రగనెను, సుతులనిర్వురను । మొనసిసంతోషమున
ను, దశరథుఁడుసకల । ధనములవిప్రులదనిపెను, వసిష్ఠమహా ।
ముని యాబాలురకు క్రమమునను రామభరతలక్ష్మణశత్రుఘ్న

లనుచునామకరణములొనరించె భరతుండును శత్రుఘ్నుఁడు
జోడై లక్ష్మణుఁడుననుసరించెనుదశరథ. రాము. 4

చెలఁగిసౌమిత్రితోఁగూడ, మెలఁగుచుఁదేనియలొలుకఁ।
బలుకుసుతుని నృపుఁడుగాంచి, భూషణజాల । ములతోడనలంక
రించిశిస్తుగఁగస్తూరి। తిలకమునుదుటనుంచి, గళమునరత్న।కలిత
హారములుగీలించి, ముద్దాడునపుడు । కలకల నవ్వుచు మద్ది,
కాయలల్లాడనందియలు । ఘలుఘల్లుఘల్లనుచుమ్రోయ, లలిత
గతులనటియించు శ్రీ. రాముని 5

చిన్నారిబొజ్జలోనన్ను, గన్నవాఁడానాపాలిటి । పెన్ని
ధానమరారా, యోరినాచిన్ని।యన్నబూచివచ్చేరారా, పరుగె
త్తవల । దన్ననాతోనలుగమేరా, పాటబాడుచు । నిన్నులాలి
యూఁచేరారా లాలబోసేను । మన్నుచేతనంటవద్దు వెన్నబెట్టే
ననుచుచాలా । మన్నించిపలుకు కౌసల్యకు, ముదులురెట్టింపఁ
జేయు శ్రీ. రాముని 6

ధరణివిభుఁడుభుజియించు, తఱిని కౌసల్యతనయుని ।
మురిపెమునరక్షనుచుఁ జీర, వరయోగిహృదయుఁడు । తరము
నందుఁ జెట్వ్వమీరాక, పసియించుదేవుఁడు । చిరుతవాఁడయిముద్దు
గారవచ్చినఁజూచి।తరుణితనదుకోర్కెలుమీఱ, కౌఁగిటనుంచి ।
కరుణించిభుజియించుమనిన, కబళముచేనందుకొని । తిరుగానాట
లాడుపరుగె, త్తినమాయాబాలకుఁడౌ శ్రీ. రాముని. 7

వితతయశుఁడుదశరథభూ, విభుఁడంతటకొమారా । న్వి
తులసుతులఁదిలకించి, యుపనయనములు। నతులముగ నొనరించి,
వసిష్ఠునొద్ద।శ్రుతులనెల్లఁజదివించి, చతురంగముల। గతులదెలియ
నేర్పరించి, చౌషష్టివిద్యల। చతురులనుగావించి, హర్షించవారు

సతతము గురుబంధుమిత్ర, జనులకెల్ల హితులై ధైర్యో।న్నతు లై పరగిరందులో శ్రీ, యుతుఁ డయిసత్యవ్రతుఁడైన శ్రీ. రాముని.

తల్లిదండ్రులకు ప్రియము, దనరగ నశ్వము నెక్కి।విల్లు నమ్ములు చేపట్టి, వేఁటలాడుచు। మొల్లముననడవినున్నట్టి, మృగ ములగుండెలు। ఝల్లుఝల్లనఁ జొట్టిముట్టి, పోనీకవాని। నెల్లచల పట్టిపడఁగొట్టి సౌమిత్రిఁగూడి । బల్లిదుఁడై యన్నియయోధ్యా, వల్లభునకు కాన్కజేసి । సల్లలితుఁడై సకలజనుల, సవినయగాఁ బాలించు శ్రీ. రాముని. 9

శైలరాజకన్యకా యీ, చందమున మనుజావతార।లీల మెవర్తించెశౌరి, కనుఁగొనుమింద్ర । జాలికుఁడు చక్రధారి, స మస్తవేద । మూలమైవిలసిల్లుదారి, యజ్ఞులు దెలియఁ । జాల రతఁడు నిర్వికారి, విమతసంహారి। శ్రీలచేఁ జెలువందు శేష, శైల శిఖరాగ్రవిహారణ । శీలుఁడై సద్భక్తలోక, పాలుఁడై దనరు నిత్యాత్మ రాముని. 10

11. నాదనామక్రియ - ఆటతాళము.

పల్లవి —ఇందువదనా వినవె యీచరితము, కుందరదనా.

అను —డెందము శ్రీమన్ము, కుందునిపాదార । విందములందా, నందింపఁజేసి రా. కేందు.

ధీరుఁడు విశ్వామి, త్రుఁడు తాన యోధ్యకు। శ్రీరామునిఁ జూడవచ్చెను, అని । వార్యుఁడై సౌధముఁజొచ్చెను, ఎదురు॥ గా రాజు చనితోడి తెచ్చెను, మునికి । చారుసింహాసన మిచ్చెను, మహా। దారుఁడై పూజయొనర్చెను, కరము । లారూఢినొదల జేర్చెనుస్వామి । మీరువచ్చుటకేమి, కారణ మది దెల్పుఁ । డీ రాజ్యమైనమీ, కిచ్చెద ననెను రా. కేందు. 1

కౌశికుఁడాపూజఁ, గైకొని పల్కెఁ భూ । మీశమరీచసు
బాహులు, మాం । సాశనులద్భుత దేహులు, ఘోర । పైశాచి
ప్రేతవాహులు, కాల । పాశవిడంబిత బాహులు, దివి । జేశాది
సురముని ద్రోహులు, యజ్ఞ । నాశకు లధికదుర్మోహులు, గా ।
డాసి వారలపొగర,డంచసలక్ష్మణుని । జేసి రామునిబంపు, మీ
శుభమౌనననె ఇందు. 2

భూమీశుఁడే కాంత,మునవసిష్ఠుతోఁ బల్కె । నేమి సేయు
దు నేమందును, నెట్లు । రాముని నెడబాసి యుందును, సుగుణ ।
ధాము నెన్నఁడుగనుగొందును, గురు । స్వామియెవ్విధిసుఖము
జెందును, ఈవి । శ్వామిత్రు నుడియెటువిందును, ఇతని । కేమి
మనవి జేసికొందును, నేను । యీమాట వినకున్న, నిపుడె శాప
మిచ్చు । నీమానియనినగురుఁ, డిట్లనియనెను రా. కేందు. 3

నరవర వినుమిది, పరమరహస్యము । నరుఁడా శ్రీరఘురా
ముఁడు, ఘోర । దురితాంధకారవిరాముఁడు, హరి । పరమా
త్ముఁడు కమలాకాముఁడు, భక్త । వరదుఁడు ప్రణతసుత్రా
ముఁడు, దిన।కరవంశజలనిధిసోముఁడు, మౌని । వరదేవతాసా
ర్వభౌముఁడు, ఇతఁడు । పరమేష్ఠి చేతొల్లి, ప్రార్థితుఁడయిభూ
మి, భవముమాన్పనీ, వరతనయుఁడాయెననె నిందు. 4

రాజానీవు కశ్యపబ్రహ్మవుకౌసల్య! జేజేలకెల్లనుతల్లి, అ
దితి । నాజనుతరుణీమతల్లి, మీరు । శ్రీజానిభజియించితొల్లి,
చాలా । పూజింప నతఁడుల్లసిల్లి, సుతుఁడ । నైజనించెద మీకు
నెల్లి, ననియ । వ్యాజకరుణారసముఁజల్లి, నేఁడు । రాజీవాక్షుఁ
డు రాముఁ, డైజూపట్టె శేషుఁ । డేజూమిలక్ష్మణుఁ, డిదినిజమనె
నురా. కేందు. 5

వరశంఖచక్రము, ల్భరతశత్రుఘ్నులై । రరుదారహారి
యాజ్ఞచేత, సుర । చిరయోగమాయయెసీత,యనఁగ । మెఱసి
జనకవంశజాత, రై । పరగుచున్నది ధీసమేత, వినుత । సరస
సద్గుణమణివ్రాత, యిది । పరమగోప్యముసల, క్ష్మణునిరాముని
మౌని । వరువెంటబంపుమని, బల్కె వసిష్ఠుఁ డిందు. 6

రామలక్ష్మణులను, రాజుపిలువఁబంచి । ప్రేమతోఁ గౌఁగి
టనుంచెను, తనమహా । మహిమనునుతియించెను, తన । దేమ
హాద్భాగ్యమనియెంచెను, వి । శ్వామిత్రుఁజాలపూజించెను,
ఘన। శ్యామునినతనికర్పించెను శుభ।మౌ మీఁకనిదీవించెను, శ్రీ
రాములంతటధను, ర్బాణతూణీరధరు । లైమించి మునివెంట,
నతిమోదమునజని రిందు. 7

లలినిబలాతిబ,లలనురెండువి । ద్యలురామునకు మౌని
యిచ్చెను, రాముఁ । డలరిగంగానదినిమెచ్చెను, ఆ।వలఁబోవఁ
దాఁటకి, వచ్చెను, దాని । బొలియింపముని సెలవిచ్చెను, ఒక్క।
ములికియురమ్మునగ్రుచ్చెను, దనుజ । విలవిలతన్నుక చచ్చెను,
ఆ వెలఁదియాబిడరూపు, విడియక్షసతియై । చెలఁగి రాముని
బొగడి, శ్రీమీఱజనెను రా. కేందు. 8

కౌఁగిట రాముని, గదియించి జడదారి, వేగమే శిరము
ముద్దాడెను, అంత।బాగాయె నని కొనియాడెను, మహా।యోగి
ధ్యేయుఁడవనుచువేఁడెను, హర్ష।సాగరముననోలలాడెను, మ
హా।భాగుఁడుముదమున, గూడెను వీత।రాగుఁడై భయమెల్లవీ
డెను నిగ।మాగమ మంత్రర,హాస్యము లనుదెల్పె। నీగతిశేషగి,
రీశుఁడౌహరికి రా. కేందు. 9

12. సౌరాష్ట్ర - ఆదితాళము.

పల్లవి.—వినవే సుగుణాన్వితా, గిరిరాజసుతా.

అనుపల్లవి.—మునియుతులై రాఘవులు కామాశ్రమ। మునను
నాఁడునిలిచివేకువ । ఘనులుసిద్ధాశ్రమగతులై రచటి ।
ముని లా రాఘవులను బూజించిరి. వినవే.

శ్రీరఘురాముని, చే ననుజ్ఞఁ గొని । సారయశుఁడు విశ్వా
మిత్రుఁడు క్రతు । వారంభించె ను, వాజనవృతుఁడై । సారె
కుమారీ, చసుబాహులస్ర । గ్ధారలుగురిసి రహో । ధీరుఁడు
దాశర, థిమహోద్ధతుఁడై । మారీచుననిల, మార్గణమున ।
వారిధిలోఁబడ, వైచిసుబాహుని । దారితుఁజేసెను, దహ
నాస్త్రమునను. వినవే. 1

సునిశితబాణము, లను సౌమిత్రిత । దనుచరులను జం
పెనుబుష్పలజడి నెనసి సురలుగురి, యించిరి సంభ్రమ । ము
నను గుశికసుతుఁ డినకులతిలకుని । తనతోడ నిడికొని । నెన
రునఁగౌఁగిట నునిచి లక్ష్మణుని, మునునిడికొనియా, డి ఫలము
లు, అనఘులకునుభోజనములొనర్చెను, దినములుమూఁడిటు,
జనెనుసరసముగ. విన. 2

మునిపతిశ్రీరా, మునితోఁబలికెను । జనకునియాగము,
గనుఁగొనఁజనియెద।ననువుగ మీరు వచ్చిన శుభ మానని।వి
నతుఁ డగుచు నను, జునిఁగూడి తపో।ధనువెంటముదముతోఁ।
జనిచనియెదుటను, వనమొకటిఫలకు, మనస్తరులతాలం, కృ
తమై జనవిరహితమై, గనుపట్టినదీ, వనమేమనరా, మునితో
మునిబలికె. వినవే 3

గౌతముఁ డనుముని, గలఁడులోకవి । ఖ్యాతుఁ డాతని

క,హల్యయనుసతిని। ధాతయొసంగెనా, దంపతు లిచ్చట। బ్రీతి నుండనిం, ద్రుఁడు నొకనాఁడా। గౌతమవేషమున। నాతినె నసిచను, నాతరిస్నాతుఁడై। గౌతమమునివచ్చి, భస్మీ। భూతుఁ జేతునాతో బొంకకు।మనఁ బురు। హూతుఁడు దుర్మతి నైతి గావు మనెను. వినవే. 4

శాప మొసంగెను, సహస్రభగుఁడ। వై పొమ్మనివృత్రారినహల్యను। కోపమునశిలా, రూపము గమ్మనె। నేపరజంతుర, హితముగఁజేసెను।యీవనమూమౌని। బాపు రేయెన్నడు నీపై రఘుపతి, శ్రీపాదముపెట్టు, నాఁటికి। శాపముచెడునని, జనెసతీమణికి, పాపముబాపవె, పరమపురుషా యనెను. వినవే.

రామునికరముక, రమ్మునఁబట్టి ము। హాముని యప్పుడ, హల్యనుజూపిన।భామపైని దన, పాదమునుంచి మ।హామతియగుచున, హల్యతనరఁగని, రాముఁడుతామ్రొక్కె। రామామణియు సలక్ష్మణునిధను, ర్బాణధరుని కనకాం, బరుని। శ్రీమన్మందస్మితవదనుని శ్రీ, రాముని శేషాద్రి। ధాముఁజూచెను. వినవే. 6

13. బిలహరి-అటతాళము.

పల్లవి.—శరణు శరణని రామ, చంద్రుని యహల్య। సన్నుతించెను వినవే.

అనుపల్లవి.—పరమపురుషుఁడనుచు, గౌతమవాక్య। సరణిమదిలో నెన్నుచు।శౌరికిమ్రొక్కె।యరుదా, ర నర్ఘ్యపా, ద్యము లిచ్చిహర్షవి। స్ఫురితాతురైయెమించి, పులకించి నీ। చరణనీరజపరాగముననను, దురితమెల్లను, దొలఁగెనహహా।గరిమతో నుగ్ర, తార్థనైతి జగత్ప్రభో కము, లావిభోహరి. శరణు.

యేవిభు పాదరాజీవరేణువులచేఁ, బావనమైనది భాగీరథీమహా। దేవబ్రహ్మాదిసు, రావళి నేమహానుభావుఁడు గావించె, నేవరదు పదరజము। వేవేలవిధములఁ వెదుకఁబడును శ్రుతుల। చేవనజభవుఁ డెవని, శ్రీనాభిపద్మమం। దావిర్భవించెన,వ్యయుఁడైనపురవైరి। యేవిశ్వగురునామ, మేప్రొద్దుభజియించు। నేవీరవరుపాద, మీభువనజాలముల, నెల్ల నాక్రమించెను। శ్రీవనితామణికి నెవ్వనియురము,చెలఁగి విహరింప నునికిపట్టయ్యె నే। దేవునిపదమునిందితరాజయోగి హృ, ద్ధ్యేయమై తనరారిచెలువుమీఱు।నావిభుండా వరదుఁడా గురుఁడాపరుండాదేవుఁ డిదెనను। బ్రోవుటకు ప్రత్యక్షమయ్యెనహో విచిత్రమటంచునెంచుచు. శరణు. 1

శ్రీరఘువరనీ, లీలలత్యద్భుతము। లేరికితరముగాదివితెలియమర్త్యావ। తారమునను జగ, త్త్రయము మాయామోహా।పారవశ్యము నొంద, భ్రమియించితివి నిర్వి।కారుఁడవీవుచలనాది రహితుఁడవు వి।కారచలనాదులు, గలవారివలెనుండు।వారయపూర్ణుఁడ, వానందమయుఁడవ। క్రూరుఁడ వతిమాయి, కుఁడవు సంవిస్మయో।దారవిశుద్ధుఁడవాత్మప్రజ్ఞాఖండబో, ధస్వరూపుఁడ వజుఁడవు।పారమార్థికుఁడ వీ, వేభూతములకా, ధారభూతమునీవే, యీజగమునీవే, సారెకుజగదా,శ్రయుఁడ వీవేకర్తృ।కారణకార్యములు నీవిలాసములు।చేరికన్గొనఁగ నేరకతనుధారివందురుగానినిన్ను। విదారితాఖిలకలుష మగుపరతత్త్వమునఖిలులచే నగునా. శరణు. 2

జలజలోచసనీ, వలఘుమాయాగుణములచే బింబితుఁడవై,విలసిల్లి జగదుదయ। విలయములకు బ్రహ్మ, విష్ణ్వీశ్వరనామ।

ములఁబూనియున్నావు, తెలియఁగనొకడవై । వలనుమీఱఁగాను,
వాచ్యవాచకభేద । ములజగన్మయుఁడవై, యలరుచుందువునీ వ ।
స్ఖలితతేజుఁడవోం, కారవాచ్యుఁడవువా । క్కులకగోచరుఁ.
డవు । గూఢవర్తనుఁడవు । భళిభళిశ్రీరామభద్రగుణోన్నిద్ర,
ప్రథనాంగణరుద్ర, కలితకౌస్తుభ హా, రశ్రీశేషా । చలశిఖరవి
హార, మోహనాకార । చెలినిచంచలను ని, శ్చలజ్ఞానమార్గము ।
దెలియనెంతటిదానను, నీదానను । కలుగఁజేయుమునాకు నీపద,
నలినభక్తినిరంతరమ్ముగఁ । జెలఁగివందనశతములొనరిం, చెదను
దాశరథీదయానిధీ శరణు. 3

14. బేగడ-ఆదితాళము.

పల్లవి.—వినీలవేణి వినుతగుణశ్రేణి, వినవే శర్వాణి.

అనుపల్లవి.—ఘనాఘనాంగుఁడౌ రా, మునిచే ననుజ్ఞగొని గౌ
తమ । మునియొద్దకుఁజనె నహల్య, మునీంద్రుఁడా రామునిఁ
జూచి పలికె । ఘనంబుగను మిథి, లాపురంబునను, క్రతువరం
బుమా, హేశ్వరచాపము । కనుంగొనియనంతరం బయోధ్య
కుజనేవసతి వినమ్రుఁ డయ్యెను హరి. వినీల.

రంగదభంగతరంగగంగను, ప్పొంగుచుదాఁటి విదేహ
రాజపురి । చెంగటరాగనెఱింగి జనకుఁడు చెలంగుచు నెదురు
గను । రంగుగఁజనిగాధేయునకునుసా, ష్టాంగ మెఱఁగిపూజించి
దిశలు వెలుఁ । గంగఁజేయుచంద్రసూర్యులోసుర, పుంగవులగు
నరనారాయణులో । శృంగారకళలబంగారుతళుకుల । సంగాను
దగినవీరలెవ్వ, రెఱుంగవలయునన దశరథాత్మజులు । మంగళా
కరులీరామలక్ష్మణులు మహాభుజుల్ ఘను లని ముని దెల్పెను.
వినీల. 1

తీవిగమత్కౌశికుసంరక్షణమున,కై వీరలనే దోడితెచ్చు నెడ । పావనుఁడీరాఘవుఁ డొకశరమున, జావనేసె దాఁటక ను । భూవర మదీయయాగవిఘాతకు,లై వరలుసుబాహుప్రము ఖనిశిచ, రావళిఁద్రుంచియుమారీచుజలధిలోవై చెఁ బదాంబుజ రజమునను, యీవీరుఁ డహల్యను వేవేగఁ బవిత్రను, గావించి నేఁడు నీగృహంబునగరళకంఠువిల్లనుఁగొనవచ్చెను।నాపుడు నగ రికిఁదోడ్కొనిచని యానరేంద్రుఁడా రామునిబూజించెను॰వినీల.

అంతట జనకుఁడు మంత్రులఁబిలిచి పు, రాంతకు విలుదె మ్మనినభటులన।త్యంతబలుల నైదు వేలఁబంపినఁ, బంతముమీఱఁ జని।సంతతమును మణివస్త్రాదులచే, నెంతయుభూషితమై ఘం టాళత । కాంతమైనవిలు దెచ్చినధరణీ, కాంతుఁడుకౌశికుఁగనుఁ గొని యా, వింతనృపవరు లంతాజూడఁగ । సంతోషమునర ఘూద్వహుండీ, చాపమెక్కిడినఁజాలును సీతా । కాంతనిత్తునన విని శ్రీరాముని, కనుంగొనె మ్మునిదరహాసమునను. వినీల. 3

శ్రీరాముఁడువామకరంబున వి, ల్లారయాధిగఁగొనియెక్కి డినృపతులు । చేరిచూడదక్షిణకరముననరు, దారదిగిచినపుడె। పారముచెవిఫెళఫెళమనివిరిగెను, వైరివరులధైర్యముతోఁ గూ డఁద । దారవము దిశల్నిండెదివివిమా, నారూఢు లగుచుగనుఁ గొనుదేవత। లారాముని శ్రీమీఱఁ బొగడిరి।తోరంబుగాఁ బ్ర సూనవర్షము।దుందుభిధ్వనుల్పొరవనితాజన, చారునాట్యములు చెలఁగ రాఘవునిఁ, జనేశుఁ డర్మిలి గౌఁగిట నుంచెను. వినీల. 4

ఫుల్లాంబుజపత్రాక్షుఁడు రాముఁడు, విల్లువిఱచుటలు వినియంతగపుర।పల్లవాధరులు మనసీతకు శ్రీ, వల్లభుఁ డనఁదగి న । వల్లభుఁడిదెవచ్చెను చల్లనివాఁ, డెల్లజగములను నేలఁజా

లువాఁ। డల్లమరునైనజక్కఁదనమున నుల్లసంబులాడునటె
యమ్మ। చెల్లా రామునివల్లాకోరిక। లెల్ల ఫలించు వంశపా
వనుఁ, డీమహాత్ముఁడంచనిపలికి సరస। సల్లాపములాడుచు సీత
కుమణి, సరు ల్విరుల్ హారువుగ గ్గైసేసిరి. వినీల. 5

పట్టుచీరెగటిగట్టి రవికెచను, కట్టుదిట్టముగ గట్టిమృగమ
దము, బొట్టునుదుట నునిచి కనులకాటుక, బెట్టి కురులుదువ్వి।
చట్టముగా కీల్ముడివైచిమల్లెల్, మట్టుమీఱవేడుకచే సరములు।
జుట్టిస్వర్ణభూషణములు మేనను, దట్టముగాఁబూని యొక్కచెలి
కేల్।బట్టి, జనకుని పటి, శౌరికి। పట్టంపురాణి నౌదునేనని,
బాళితోడగుందనపు బొమ్మవలె। నెట్టనరాజమరాళ కరిగతుల,
నెరానిరాకరింపుచు నడిచెను. వినీల. 6

తాటంకద్యుతి దిక్కులనెల్లను, దీటుకొనఁగఁ బాపట
బొట్టునుసరి। సాటిలేనిచంద్రసూర్యులును స, య్యాటమునను
మెఱయ। తేటపుముత్యపుసరులు పతకములు, మేటిచిలుకతాళి
తోడబెనఁగొన। మాటికినందెలు ఘల్లని మ్రోయఁగ, దీటు
లేని వైఖరిసీతావ।ధూటి, గుణముల పేటి, హారకి।రీటాదిభూ
షణాఢ్య శేషగి,రీశు రామభూవిభునిచేరిమణి। హాటకమయ
మాలిక గళముననిడి, హరిఁ వరించితి ననిచనె ముదమున వినీల.

15. కాపి - జంపెతాళము.

పల్లవి — వినుహైమవతీఘనా, ఘనసుందరాకృతీ। వినుతధృతీ
కరుణామతీ.

అనుపల్లవి — తనమంత్రులను బనిచె దశరథునితోడి తె।
ష్మని జనకనృపతివేగా బాగా వినుము.

ఆరూఢిదివసత్రయమునవారలయోధ్యఁ, జేరి దశరథుని

గాంచి। ధీరులై మ్రొక్కి బహుదివ్యవస్తువులనరు, దారగాఁగాన్క
యుంచి। శ్రీరామునకుజయ శ్రీరమారామునకుసీతనీనిశ్చయించి।
నేఁడు శ్రీ। మీరమిముబిలువనం, పెను జనకుఁ డన సంభ్ర, మించి
వేడుక దలంచి మించి. వినుము. 1

జనవిభుఁడు శ్రీరామ, చంద్రునకుగళ్యాణ, మనిచాటనా
నతిచ్చి। జనకమంత్రులకు నుత్సాహమునరత్నభూ, షణాదుకూ
లములునిచ్చి। తనగురుండగువసి, ష్ఠునిసుమంత్రునిఁగని రా,
మునిపెండ్లివార్తదెచ్చి। తగుగదా, జనకవిభుబాంధవ్య, మనిన
కడులెస్సయని, రనువుగా ముదము హెచ్చిమెచ్చి. విను. 2

మరునాఁడుగురుహితస, మస్తజనులెల్లవే, మఱుబలసి
కొలువగాను, అరుదైనయాఁణిము, త్యములగొడుగులనీడ, నధిక
వైభవముతోను। భరతశత్రుఘ్నులిరు, వురుగజారూఢులై,
యిరుగడలజేరిరాను। రథమెక్కి, నరవరుఁడు మిథిలా, నగర
మునకుఁ జనె నెలమి, నాల్గుపైనములలోను, తాను. విను. 3

హితమతిని దశరథున, కెదురుగాఁజనిపురో, హితసహి
తుఁడై జనకుఁడు। చతురుఁడై పూజింప, సరసులై రామలక్ష్మ
ణులుతమతండ్రికపుడు। అతిభక్తిప్రణమిల్ల, నాలింగనమొనర్చి
నానందమునను నృపుఁడు। తతమహో, న్నత జనకరాజసద,
నమునసుతకౌశికా, న్వితుఁడై వసించెనతఁడు, జనహితుఁడు. విను.

తనయాగకర్మమం, తయుఁదీర్చి జనకుఁడుశ, తానందుతో
డననెను। దనరసంకాశ్యపుర, మునమదనుజుఁడుకుశ, ధ్వజుఁడుం
డుమోదమునను। మొనసిపిలనంపుమన, వినియట్లుసేయఁ జ,
య్యనవచ్చియతఁడన్నను। పొడగాంచి। తనకుమారికలు తా.

నునుమ్రొక్కి వర్ధిల్లుఁ, డనుచువీవెననుగొనెను, మనెను విను. 5

లలినిజనకుఁడు పురము, లంకరింపుమనఁదో, రణచయో
ల్లాసితంబు । అలఘుసౌధధ్వజో, జ్వలము గోపురవితా, నావలీ
రాజితంబు । ఫలభారనమ్రరం, భాస్తంభశోభిత, ప్రతిగృహప్రాం
గణంబు । కర్పూర । కలితాంబుపూరగం, ధిలరాజమార్గంబు,
కైసేసిరాపురంబు, డంబు. విను. 6

క్రమముతో నంతగపు, రమలంకరించిబం, గారుకుంభ
ములనుంచి । సమమైనపచ్చరా, జగతిపైనిలిపినీ, లములబోఁదె
లుఘటించి । రమణీయముగనుబగ, డములదూలములు వ, జ్ర
ములగొణిగెలురచించి । చతుర్ద్వా । రముల గోమరొప్పఁ గల్యా
ణవేదికగట్టి, రమరికనుసంతసించి, మేలెంచి. విను. 7

ఎలమిసీతాదికాం, తలకు నలుగులుపెట్టి, తలలంటిజలక
మార్చి, జిలుగులనుదడియొత్తి, చెలఁగిసరిగంచుచీ, రెలుగట్టికు
రులుకూర్చి । వలనొప్పగొప్పకొ, ప్పులుబెట్టిచందనం, బలఁది
తిలకములుదీర్చి । రవికలను । పొలయదను కట్టుపై, నలవరిచికై
సేయ, నలఁదిరసమముగఁజేర్చి । మదిచేర్చి. విను. 8

పరగకేకయపతికు, మారుఁడు యుధాజిత్తు. వచ్చెనచ్చ
టికినంత । వరుసదశరథుఁడు న, లువురసుతులభూషణా, వళుల
గైసేసిచెంత । సిసులలరవానుండు, తరిజనకుఁడానంద, భరితుఁ
డైభద్రదంతా, వళములను, గరిమమునబనుపరా; ఘుపులెక్కి
రాజమార్గమునఁ జూపట్టిరంత, వింత. విను. 9

పొదలుచును కౌసల్య, మొదలౌ సతులుగొల్వ, భూప
తులుజేరికొలువ ।విదితమాగధవంది, బృందములు గొలువ నట,
విట గాయకులును గొలువ । సదయులు వసిష్ఠ వి, శ్వామిత్రు

లాశీర్వ, చనము లొసఁగుచును గొలువ । కల్యాణ । సదనమున
కరిగెశే, షగిరీశుఁడగు రామ, చంద్రుఁ డెదముఁదము మొలు
వ, చెలువ. విను, 10

16. కల్యాణి - ఆటతాళము.

పల్లవి — కల్యాణము వినవే, నేఁడు సీతా, కల్యాణము వినవే.
అను. — కల్యాణమయమైన, కల్యాణనిలయమున । కల్యాణప్ర
దుఁడౌయు, హల్యావరదుని. కల్యా.

వేదనాదములు వేణుమర్దళవీ । ణాదుందుభి డిండిమాది
మహావాద్య । నాదములు పుణ్యాంగ, నాబృంద శుభగాన
నాదములుఁజెలఁగజ, నకుఁ డెదుర్కొని దశర । థాది భూపతు
లక, ర్హాసనమునిచి యా ।మీఁద సపురోహితుఁ, డై దేవ ముఖు
హైమవేదిఁ బ్రతిష్ఠించి, వివిధమంత్రములచే, వేదోక్తహోమ,
విధులొనరించి సీ । తాదికన్యలధన్యలనల్వురను స । మ్మోదమున
రావించి,మురియుచుశుభజాలా । పాదకముగమధు, పర్కమిచ్చి
వేడ్క, బ్రోదిజేసినృపుఁడు, పూజించె రాఘవుల కల్యా. 1

శ్రీమీఱ జనకుఁడు శృంగార వతియై సో । దామినీలత
మాడ్కిఁ, దనరెడుసీతా । కోమలి తెలియుఁ, గుసుమించిచా
లగా ,రామున రామాభి, రాముఁడైన శ్రీరామచంద్రునిపాద,
రాజీవములుగడగి । నేమమున తజ్జలము, శిరమున ధరియించి ।
నీమముతో సీత, నిఖిలలోకమాత, గామితసిద్ధసం । కల్పపూర్వ
కముగ । భూమీశుఁడుధార, బోసె నగ్నిసాక్షి । గామానవతి
ని రా, ఘవుఁడు చేకొనె దేవ । తామందారసుమ, ధారలు గురి
సెభ । ద్రామితగుణులై, యలరువధూవరులపై కల్యా. 2

అంతట దెరదీయ, నతివమోము జూచి । సంతసించెను,

రామచంద్రుకన్గవతార । కాంతుగనుఁగొనియలరు, కలువలపో
ల్కినా । యింతిచూపులుదనరె హృదయేశుపదయుగళి । నెంత
యుఁదామరల, నెనయు తేఁటులనఁగా । కాంతామణినిపాణిగ్ర
హణ మొనరఁజేసి।కంతుజనకుఁడుమం, గళసూత్రముగట్టె।దంతి
గమనకుమణులు, తలంబ్రాలుపోసిశ్రీ । మంతుఁడై లాజహోమ
ముజేసి కృతకృత్య । స్వాంతుఁడయ్యెను తాట, కాంతకుఁ డట
మీఁద । సంతతానందమున, జనకుఁ డూర్మిళ నిచ్చె, మంతు
కెక్కగాను లక్ష్మణకుమారునకు. కల్యా. 3

వరుసతోడనుకుశ, ధ్వజునికొమార్తెల । సురుచిరమాం
డవి, శ్రుతకీర్తులనిరువురను । భరత,శత్రుఘ్నులకునుజనకధరణీ
శుఁ డానంద । భరితుఁ డగుచు నొసఁగె నరుదారఁగాఁబెండ్లి ।
యలరారె నావేళఁ జిరతరయశులు, వశిష్ఠవిశ్వామిత్రు।లురువు
గనావధూవరులకుసేసలు । శిరమున నిడిరియా, శీర్వాదములు
జేసి । రిరవందదశరథా, ధీశుఁడుదీవించె । గరిమనుకౌసల్య,కైక
సుమిత్రాది । కరిగమనలు మం, గళహారతులొసంగిరా । తతి
రామలక్ష్మణభరతశత్రుఘ్నులకు. కల్యాణము. 4

జనకవిభుఁడుకౌశి, కుని వసిష్ఠునిఁ గనుఁ । గొనిపల్కెనార
ద,ముని యచటికొకనాఁడు । చనుదెంచినను వినుమనిపలికెహరి
భక్తజనవరదుఁడయి, నిర్జరులనుబ్రోవ రా।వణువధియింప రఘు
వంశమునను రాముఁ । డను పేరదాశరథి, యై నాలుగంశముల ।
జననమొందెనుసీత, యనునామమున నీయిం।టను యోగమాయ
బుట్టెనుదెలిసి కౌసల్య । తనయునకు సీతనిమ్మనిచనె నదిమొదలు
గనుసీత శ్రీసతి, యనిదలఁచి యేవిధమున రాముఁ డల్లుఁడౌనని
చింతించి ధనువును నెపమునమీఁద, యనుశుభముగంటినవె.క.

శ్రీరామచంద్రుని జేరి జనకుఁడుబలికె । శౌరీ నాజన్మము
సాఫల్యమాయెను । దారసింహాసనస్థలిని సీతాయుతుఁడవై రం
జిలనిన్ను జూడ నర్హుఁడనైతి రా।మారమణభువననిర్మాణనైపుణిగ
లిగె, నీరజభవునకు నీపాదవారిచే । నీరమ్యపదజలమునెరిదాల్చి
బలిమహా,వీరుఁడై సురరాజ్యవిభవముచేకొనె। సారమౌ నీపాద
రజమున నహల్య, ఘోరశాపమువోలఁగె కోవిదులును నీయు।
దారాంఘ్రిరేణువులు కోరిభవభయదూర,లైనట్టినీవే శరణని
పొగడెరాముని కల్యా. 6

పోరిదియౌసమయమున, సురదుందుభులుమ్రోసె । ధ్రి
గుడుతద్దిన్నాంతకిటతక, తా । థైథైయ్యయనుచు నచ్చరలా ।
డిరి గంధర్వవరులుబాడిరి భూసురవరులధరణీ,వరులఁబూజచేసి।
సరసమృష్టాన్నభో,జనములిడి రికరణిపరగనాల్గునాళ్లు, జరుగుట
యుఁగౌశికుఁ।డరిగె నల్లుంద్రకు, నరణమిచ్చినృపుఁడు కరుణచేఁ
బుత్రికల ఘనమతులఁ గాంచి । త్వరతోడఁ బనుప నా, దశరథ
క్షితిపతివరసుతులుగోడండ్రుసిరులలర నాశేష । గిరివాసుఁడైన
రఘు,వరునిమున్నిడుకొని పురికి ప్రయాణోన్ముఖుఁడయ్యె ముద
మున. కల్యా. 7

17. సురటిరాగము - ఆదితాళము.

పల్లవి.—చేరి వినవె శౌరి,చరితము । గౌరి సుకుమారి గిరివరకు
మారీ.

అనుపల్లవి —వారిజాక్షుఁడంతటను శ్రీ, మీరి వేడ్కతోన యో
ధ్యకుఁ । గోరిపోవుదారిలోనృపవైరియైనపరశురాముఁడు। కా
రుమొగులకరణి చాపధరుఁడై, కాలమృత్యువో యనఁగఁ

బం_క్తిరథు । కేరిహారియెదుటను నిలిచిపలికెను, వీరాధివీరుఁడని యెఱుంగక. చేరి.

బెండువంటివిల్లునడిమికి, రెండుజేసి పెల్లు, । పొందుకొండనేనయఁజెల్లు, నావిలు, దండివైరులకుముల్లు, కడు।గండుమిగిలి దీనినెక్కుబెట్టిన, గాని రాముఁడ ననుఁనిన్నునటుగా । కుండినఁ జంపుదు ననరాముఁడతనికో,దండముగొనిచక్కనెక్కిడియు, ఖండాశుగము తగఁ దొడిగి తెగ,నిండదిగిచిభార్గవుఁడనిను। కాండాహతచరణుఁజేసినృప, కాండాభిరాముఁడ వాదుననినఁ । బుండరీకలోచనుండితండనిపూర్వకాలసంస్మృతిపొడమిపొగడి। భండనప్రచండపండితుండవ, జాండాధిపతివవ్యయుఁడవనెను. చేరి.

బాల్యముననునేను, ఘోర, తపంబుసేయుచోను, హరివా । త్సల్యమొప్పఁగాను, వేగఁబ్ర, సన్నుఁడైపలికెదాను, సా । ఫల్యమయ్యెనీతపమునుజనస, మ్మతిముఁనచ్చి వంశయుతుఁడవగుసా, ఫల్యబలుఁడవగుచుఁ బిత్రుహాసనుఁడగు, కార్తవీర్యగెలిచి ఖలనృపుల వై । కల్యాత్మకులజంపిశమదమ, ములాశ్రితుఁడవగుమునేగొ,సల్యాగర్భమున రాముఁడనఁ, గల్యాణదాయినైజనించియ । హల్యాసతిబవిత్రఁజేసిసీతను, గళ్యాణమైనీకు దరిశనమ, తుల్యముగవొసఁగుదునని జసియొదయ, తో నాహరియనీవని
చనిరయెఁ. జేరి. 2

స్వామినేనుమించి, హేహాయ, వంశజులనుద్రుంచి శాంతుఁడ । నై ముదముదలంచి, చెలఁగెద, నీమహామహిమనుంచి, ఖగ।గామినీబలంబునీవుగొంటివి, గాననేనుధన్యతముఁడనైతిని, నీమహనీయదరిశనము గలిగెఁబి, తామహాదుల కగోచరుఁడవు శ్రీ, రామామనోహరుఁడవగు రఘు, రామా ప్రకృతికంటెపరుఁ

డవు। కామాద్యరివర్గదూరుఁడ వ, హోమాధవ భవరహితుం
డవు। కామకర్త గుణవర్జితుఁడవు నుద, కమున ఫేనజాలములు
ననలమున। ధూమమెటులనటులనేయఖిలమును, నీమాయచేఁ
గల్పితంబనె. చేరి.

ఎందాకనరుండమాయకు,హితవుమీరకుండు, వినువాఁ।
డందాఁక జడుండు, వానికినాత్మగానరాకుండు, తనయందుగల్గు
నవిచారముననవిద్యమిగులఁ బ్రబలినదై విద్యనణఁచు। పొందుగా
నవిద్యాకృతముగుటను, బంధుబింబితుండై జీవాఖ్యను। బొందు
తనుమనఃప్రాణములఁ బొందునపుడె స్వాభిమానము। నొందు
నపుడె సుఖదుఃఖముల, నొందునాత్మకుసంసృతిలే। దెందుజ్ఞాన
మిపుడుబుద్ధికినిలే, దిదినైజమువ్యాకృతమునఁబ్రకృతి। పొందు
గానుసంసారియయ్యెవహంత, భుగ్వారిమేళనంపుక్రియననె. చేరి.

ఎంతదాకనరుఁడు, నీపద, హితులపొత్తుఁజొరఁడు, విను
వాఁ। డంతదాఁకకరుఁడువలెను భ, వాబ్ధిదిరుగుపామరుఁడు వి।
కాంతుఁడై సుజనసంగతివలనను, గనినభక్తిచేతనెపుడునన్నున।
నంతునాశ్రయించినపుడు, మాయకు, నంతమజితుఁడును స్వప్ర
కాశుఁడును। శాంతాత్మకుఁడునైనసద్గురుఁ, డంతవానికగపడు
ను సుని। తాంతానందమతనిచేఁ గని, చింతలతలనెల్లఁద్రుంచిని।
రంతరాత్మసుఖముఁ జెందునీపద, రాజీవయుగ భక్తిలేనినరు।
లంతమొందిజ్ఞానముక్తిసుఖముల, నందవశముగాక చెడుదురనె.
చేరి. 5

ఈశ శరణుశరణు, దురితవి, నాశ శరణుశరణు, సుజన।
క్లేశహరణ శరణూ, జయజయ శ్రీరామశరణుశరణు, నేఁ।
జేసి నట్టిపుణ్యమెల్లనీదుమ, హాశుగమునకొసఁగినాఁడననుదయ।

జేసి బ్రోవుమనఁబరశురామునకు, సీతావిభుఁడు ప్రసన్నుఁడై పలి
కె। వాసినీమనంబుననుదల, పోసివరముఁగోరుమనినుకృపఁ। జేసి
నాననినభృగుకులుఁడు, భాసిల్లుచు నీదుపదరజో । లేశమునకు
నేవరంబు సుముఖి, లేశభక్తినిమ్మనఁ గృతార్థునిగఁ । జేసి
పన్నుఁజనియె జామదగ్ని ని, జేచ్ఛం దనుజరిపు నుతించుచుఁ
జనె. చేరి. 6

ప్రీతుఁ డయ్యెఁజాలా, దశరథవిభుఁడంతటలీలా, గుణ
ముల। చేత నలరిశీలా, తగపురిఁజేరిచక్రియావేళ, భూ। జాత
నెనసి తనరె ననుజులునునిజ,సతులరతుల నేలిరతులవిభవస, మే
తుఁడు జగత్ప్రభుఁడుఁ బ్రథితగుణ, జాతుఁడవ్యయానందమూ
ర్తిసం। గీతానంతకీర్తిసుగుణ, భూతాద్యఖిలసాక్షిమాయా।
జాతాఖిలకలుషహరుఁడు సా, కేతాధిపుఁడైయుండె హరిద।
యాతిశయత నిదియుఁ జెప్పె సుబ్ర, హ్మణ్యకవిశేషగిరీశుపేరవి।
ఖ్యాతిమీఱ నధ్యాత్మరామాయ, ణాఖ్యానమున బాలకాండ
మిది. చేరి.

బాలకాండము సంపూర్ణము.

శ్రీరస్తు.

శ్రీమదధ్యాత్మరామాయణకీర్తనలు.

అయోధ్యాకాండము.

---

1. కర్ణాటకసారంగ - ఆదితాళము.

పల్లవి — శ్రీసద్గుణాన్వితా శీతాద్రిసుతవినవే। కౌశేయ, వా
సుని శేషాచలవాసునిచరిత్రము.

అనుపల్లవి. — భాసిల్లునంతగిపురవరమునందు మణిసిం। హాసన
స్థితుఁడై మునినుతుఁడై మహో। ల్లాసుఁడై దరహాసుఁడై
శ్రీవాసుఁడై శ్రితదాసుఁడయినీ। తాసహితుఁడగు రాము
నిఁ గను తలఁపూనిసురమౌనివచ్చెను. శ్రీస.

శరదిందుచంద్రికాసదృశమౌ తనుద్యుతుల।, మెఱయు
చువచ్చువాని నారదునిగా। నెఱిఁగి సీతాజానియు దేవీయు
తుఁడయి। పారపొచ్చమింతలేని భక్తిచేమ్రొక్కి। పరఁగఁబూ
జించిమౌని నీదర్శనసం। స్మరణచే విషయాసక్తచిత్తులమైనసం।
సారచింతమాటికిఁ గలుగుమముబోటికి। దొరకదిదిదుర్లభము
నినుగని పరమపావనుఁడనైతిని, భా। స్కరుఁడు రాఁ దమము
డఁగుక్రియ నజ్ఞాన మడఁగునన ముని పల్కెను. శ్రీస. 1

శ్రీరామభ్రమయఁజేసెదవోననులోకాను। సారవాక్య
ములచేను సం। సారినటిదియరయసత్యమేనుజగదాదియా
మా। యారమణి గృహిణిగాను-జేయుటనునీసుతులైరి బ్ర
హ్మాదులెల్లను త్రిజగన్మహా సం। సారి నీవు హరి జనకజ లక్ష్మి

పురవైరి నీవుసీతహిమశైలజాత । వారిజభవుఁడవీవుధరణిజ -
వాణిరవివీవు ప్రభ జానకి । యారూఢిస్త్రీపురుష వాక్యములన్ని
సీతయునీవనియెను. శ్రీస. 2

స్వామీనీఛాయ యవ్యాకృతమనఁబడునది । యేమూల
ప్రకృతిదానమహత్తత్త్వమామ మహత్తత్త్వానలింగశరీరమై ।
మఱియదిసకలమైనతనువులఁజేసె న । హంకారబుద్ధిప్రాణాజ్ఞాన
కర్మేంద్రియ। సాముదాయకములింగ, శరీరమనఁబడునదె జన్మ
కర్మమూలము ఇంద్రజాలము । ఆమహాత్మయెజీవ, సంజ్ఞననా
ద్యవిద్యోపాధినొందిన । దైమించె స్థూలాదిదేహ, త్రయమె
జీవోపాధియనియును. శ్రీస. 3

స్థూలసూక్ష్మకారణాలజాగ్రత్స్వప్నసుషుప్త్యవస్థలు మూ
డుగల్గెనీసంసృతి । లీలచేనెనయువాఁడు జీవుఁడెపరమాత్మ త్రి
కాలసాక్షి యీరేడులోకములఁ కాది । మూలమదినీవేచూడు
మాయాభువన । జాతములు నీయందె జననస్థితిలయములై
జరుగుచున్న విరామా రాక్షసవిరామా । వ్యాళమని త్రాడు
గనిబెదరిన, పోలికను దను జీవుఁడనుకొను బాలిశుఁడుఘనుఁ
డాత్మ తానని భయరహితుఁడయి యలరుననియెను. శ్రీ స. 4

ఏనీతేజమునఁనీయఖిలమును వెలుఁగునిదిఖలుఁడు తెలియ
లేక, దేహమేపలి యనియెంచు పుణ్యశ్లోకయెందాఁక న, జ్ఞానము
తెగిపోకయుండునందాఁక । దీనుఁడగుజనుఁడు నీకారుణ్యము
నవి।జ్ఞానానంద మొదవిననముఁడౌనది నీపా, దారవిందభక్తిని
గలుగునదిముక్తిని । దానమగు రామనీదాసులదాసుఁడను కరుణ
నను బ్రోవుము । నీనాభికమలజుఁడు మాతండ్రి యటుగానసే
పౌత్రుఁడననె. శ్రీస. 5

అనిచాలా ప్రణతుఁడై యానందబాష్పములు । కనుల
జడిగొనజడదారి రఘువంశతిలకుని । వినుతించె వేడ్కఁ జేరి రా
వణవధార్థము జనియించినావు శౌరి దశరథుఁడు నిన్ను । జనవి
భుని జేయఁగోరి, యున్నాఁడటుల । యిన రావణుఁడు జచ్చుటె
టులతనిఁజంపుదు । నని ప్రతిజ్ఞఁ జేసినావు మును డాసి । వినుము
భూభారహరణమునకు, మొనయుమిదివనజభవు వాక్యము। ననినఁ
జిఱునగవు మొగమునఁజిగి, బెనఁగొనఁగననియె శ్రీరాముఁడు. శ్రీ.

వినునారద నే నెఱుఁగని దేమియును లేదు । మును ప్రతిన
నాచే, తనెటు జేయఁబడెనటు । లనేఁ జేతు సకలభూతముల, సు
ఖాసుఖములు । ఘనకాలసంజా, తములు ప్రారబ్ధ । మునగు
నవిభువననే, తనైతగులక నేనే। నెనసివినోదింతునిదె రేపుదండ
కాటవి కేగి । మునివేషము దాల్చి సంతోషము । నను జతుర్దశ
వత్సరములుందును సీతయును నెపమునను రా। వణునిసబలముగఁ
జంపుదుననవిని దేవగతిఁ జనెమునీంద్రుఁడు. శ్రీస. 7

6. పూరికల్యాణి - ఆదితాళము.

పల్లవి—వినవే శుకవాణీమాణిక్య, వీణావాదనపటువాణీ.

అను—మనువంశ్యుఁడు దశరథుఁడంతట మం । తనముసవసి
యిం, చివసిష్ఠుని ఘనముగ రావించిమన్నించి। వినుమనిపలికె
మహాత్మ నిఖిలజను । లును మాటికి వొగడెదరు శ్రీరాముని।
ఘనగుణాభిరాముని యువరాజును, గానొనర్పవలెనిపుడె భర
తుఁడను । జునిగూడిచనెను మామనుగనుఁ, గొన శుభదీక్ష
నునుపు రామునిరయముగననె. వినవే.

వరమౌని దశరథునివీడ్కొవి రఘువరునగరికి వేగ రాఁగా
శ్రీ। వారియెదుర్కొని బాగా వసిష్ఠునిపరఁగసత్కృతులు గాఁగా

జేసి సీతా । తరుణిహైమకలశోదకములొసంగఁగ।గురునియడుగులుగడిగి, శిరమునవవ్వారి । ధరియించిసేమమడిగి,పూజించినీ । చరణనీరధారణ, మునఁగృతార్థుఁడనై । మెఱసితినసుదా, శరధిపలుకువిని । చిఱునగవుదొలకఁగఁ బలికె మునునీ, చరణజలము హరుఁడుశిరమునందిడి। పరమపురుషుఁడాయెమాతండ్రినలువయు నీపదాంబువులసుఖియయ్యెననెను. వినవే.

ఇటులనఁదగు నేలోకగురుఁడవువి, శ్వేశుఁడవనియురమాపతివనియు సము।త్కటయశుఁడవనియుఁ బరమాత్ముఁడవనియు నిన్ను । కుటిలులకెఱుఁగవశ, మాభక్తపాలన । చటులుఁడవై భూభా, రముమాన్ప రావణుని జంపఁగమదినెం, చిపుట్టితివనిదిట వున నిశ్చయిం, చినాను నేను । అటులైనబహుగోప్యము జేసితినీ, వెటులమాయచే సర్వముఁజేయుదు। వటుల నేగురుఁడననిశిష్యుఁ-డవీ,వనుచునటనసల్పితిస్వామిజగ।న్నటనసూత్రధారియఖిలభూతాం, తర్యామియనఁ వెలయుదువనెను దపసి వినవే. 2

నీవు శుద్ధసత్త్వమయమైన మేను నెరిఁబూనిభువియందు మాయామనుజ । భావమునఁజెలఁగుచుం, దువకటరాజ । సేవగానిఁ జెం, దుపౌరోహిత్య । జీవనమతినిందితమని దెలిసియు । నీవురఘువంశమున జనియింతువని । భావించిసంతసముననీకు గురుఁడనై । యేవేడుకకిదినే, నియ్యకొంటినాతపమిప్పుడు ఫలియిం, చెనన్నికనిమా। యావిభూతికగపఱుపకుదశరథ, భూమివిభుఁడునిన్నుపట్టముగట్ట శు । భావహంగమ్మనెను సీతతోడీ, తావిధినుండుమని చనియె వసిష్ఠముని. వినవే. 3

శ్రీవిభుఁడులక్ష్మణునిగనినన్నుయువరాజ్యాభి, షిక్తుఁజేసెదరు నేనుసాక్షిమాత్రుఁడను । నీవెసకలముఁబూనుకర్తవు, భో

_క్తవు, నీవే నా ప్రాణములు మేనుసుమ్మనిపలికెనా వేళపౌరజనులు
రామునియువరాజ్య । శ్రీవినికడు హెచ్చి దశ, రథునిమెచ్చి ।
యావా_ర్త లపుడె దెచ్చి కౌసల్యా । దేవితోడసుమిత్రా దేవి
తోఁజెలుపవార । లావాక్యాకర్ణనమునసంతోషపూర్ణ । లై
వెలసిరిసురలు, సరస్వతిఁగని, దేవి నీవయోధ్యకుఁజని విఘ్నము
గావింపుము రామాభిషేకమున, నావిబుధప్రార్థనకియ్యకొనె
వాణి. వినవే. 4

కొమరారుకైకనగరదాసియొకతె, కుంటిదీగూనిది గుజ్జు
రూపు।దిమిడిగ్రుడ్లుముడిబొమలుడొంకమైగల,ది యయోధ్య
లోసురమణులకు, నవ్వులాటది మంథరయను । కుమతియొక్కతె
గలదు భారతిదానిఁజెంది, కుదురై యుండెనంతగపురి శృంగార
ముల । నమరియంతయువిం, తగ్గైయున్నఁజూచి । భ్రమసిమం
థర తొందర,రతోవచ్చి కైక రేపు । రామునకుపట్టాభిషేకమని
నకైక । ప్రముద మొదవిబంగారందెలొసఁగఁగాప,డఁతియొల్లకిది
భయసమయముసుఖ।సమయముగాదబలశేషశైల, స్వామిరైన
రామునిశుభము నీకనెను. వినవే. 5

3. తోడిరాగము - ఆటతాళము.

పల్లవి:—సరసగుణమణిసన్మందిర, సఖికృతేందిరా, వినవే.

అను:—గరిమమునరాఘవునియభిషే, కమహోత్సవము శుభ
మనకభయా।కరమనుటయేమిశ్రీరాముఁడు, కౌసల్యగాననుఁ
జూచునను। పరమసమ్మతములైన కైక, వచనముల్వినఁగఁజాల
కమం, ధరనీసుతునకునీకుసుఖము, దలఁచినానుదాయఁగాను
దలఁపకు సరస.

కైకవినుభరతశత్రుఘ్నుల, కేకయపురినికనిచినీకాంతుఁ।

ఓ కాంతరో యేకాంతమున సీ,తాకాంతుధరణీకాంతుగాను । ప్రా
కశైశ్వర్యమునకెల్లను, పట్టభద్రునిఁజేయఁదలఁచెను, నీకునీతన
యునకు దాస్యము, నియమించునొకయుపాయమున్నది, నీకు
రాజు దేవాసురాజినిచ్చి, నవరములు రెండుగలవు,నీకొడుకుదొర
తనము రాఘవుని, వనవాసమునునానసేయుమనె సరస. 1

ఈవిధమునమంధరపలికిన, హితవనితలఁచిసఖినిమెచ్చు
చు । నావనితధీజనితకోపము, ననుమాసినచీరెగట్టివెసను । శీవి
యుడిగి భూషణముల, న్నియుఁ బౌఱవైచియలుకయింటి। లో
నొంటిగానేలఁబడిపొర, లుచుండెనుదయగలవాఁడైన।పావనుం
డైన ధీరుఁడైన, దేవసముఁడైనఁ గానిసుజన । తావినోదమును
వీడఁడేని, తద్గుణానుసారియౌనునిజమిది సరస 2

అంతటనుదశరథుఁడుకైకగృ, హంబునకుఁజనినిశ్శబ్దమై ।
కాంతిచెడిభ్రాంతిపడిమెలఁగెడి, కలికితండముగనికలఁగివిభుఁడు ।
యింతవింతయి దేమి యనఁజెలు, లెఱుకమాకైకేయలగినయది ।
సంతసముసేయుమనవినియా, దంతిగమననుడాసినీకీ । చింతయే
మిటికికైకనీదు, చిత్తమెటులటులఁజేతుననిని। తాంతమోహాము
ననుపా, దములకపుడునృపుఁడుమ్రొక్కిదక్కినాననె సరస. 3

పలికిబొంకనివారుమీరలు, ప్రాణేశమునుపునాకొసఁగిన।
యలఘువరములకు భరతునిరా, జ్యాధిపతిగారామునికానలో ।
వెలయఁ బదునాల్గేండ్లు మునియై, నిలువ సెలవీయుమనుచు
కైక । పలుకవినివజ్రహతవృక్షము, చెలువుననుభువిఁబడియంత
లోఁ । దెలిసిచెడుగుకలగంటిననుచుఁ, దలఁచివెడఁగుకలకంఠినె
దుట । పులివలెంగనితిరుగమూర్ఛిలిన, చెలులుబోధచేసిరాఘ
రాధిపు సరస. 4

భార్యగావీవుశత్రువునా, పాలిటినీకు రాముఁడుపరి । చ
ర్యయాశ్చర్యముగసల్పును, సతినీవు రాముని మెత్తువెపుఁడు। ఆర్య
సమ్మతునిబొమ్మననే, నతివరాజ్యముగొమ్మని నృప । వర్యబొంకిన
నరకమునఁబడు, వాఁడవనిక్రైకవలుకదశరథుఁడు, కార్యమే
మనుచు వనటనొంది, కందియుండెనా రాత్రిచనిన । సూర్యోద
యమునదౌర్యత్రిక,సుభగనాదశుభవినోదము లెసఁగె. సరస. 5

ఛత్రచామరతురగకరిరథ, సముదయముగనుపట్టెభూషి
త । గాత్రునిబవిత్రుని సుమిత్రా, పుత్రయుతునికరీంద్రారూఢు
ని । జైత్రాతపత్రాన్వితునిరామ, చంద్రుఁగనిజనులలరియుండిరి।
ధాత్రీశుఁడేమోరాఁడనియత్తఱి సుమంత్రుఁడు చనిమ్రొక్కి-హా।
పుత్రలలామ హారామ యని, పొగులు రాజుఁగని కైకనడుగ ।
రాత్రినిద్రలేదితనికి శ్రీ,రాము సుగుణధాముఁ దోడితెమ్మనె.
సరస. 6

దశరథాజ్ఞను సుమంత్రుఁడు జని,తగ రామవిభువోడి
తెచ్చిన । శశివదనుఁ డసితతనుఁడగురఘు,సత్తముఁడు తండ్రికిఁ
బ్రణమిల్లెను । బిసరుహాక్షునిగౌఁగిలించుక, పృథివీశుఁ డేడ్వఁగ
వసిష్ఠుఁడు । మసలకనువచ్చె రాముఁడిదే, మనకైకభరతునకు
రాజ్యము । అసదృశాటవికినిన్నుబనుప, నడిగినాననిపితృవా
క్యము । వినువక నడపె దననె శేషగి, రిశిఖరాలయుఁడువిశాల
మతియై సరస. 7

4. ఆనందభైరవిరాగము - ఆటతాళము.

పల్లవి.—వినవే పల్లవమృదుచరణాకరుణా, వితరణగుణాభరణా.
అనుపల్లవి —జనవిభుఁడానతి, చ్చినదండకాటవికి । మునివేష
ధారినై, చనియెద నన విని, యనఘ రాఘవకాముకుఁ

డనై యతివవలనను జిక్కితిని నిను। వనమునకుననిచి ప్రాణ
ము లీతనువునను మనవనెను భూపతి. విన.

రామాజగదభిరామా సుబాహువి, రామాకులల । లా
మాహా హైమవతీచింత్య, నామ హాభీమోద్దామసం । గ్రామ
హా శ్రీమహితముఖజిత, సోమా నిన్ను । నేమనిపొమ్మందు,
నెటులనోర్చియుందు । యీమోహాబ్ధికిఁగట్టు, ఏదని విలపింప,
నామహీపతినడలవలదని సౌమిత్రితోఁ దల్లినగరికి। స్వామి చని
నతిసుమిత్రాకా, సల్యలకు సేయ దీవించిరి. విన. 1

అనువందవనభూమికరుగఁగార్యమువచ్చె, నమ్మానెలవి
మ్మాయనిన । వినిసొమ్మసిల్లియాకొమ్మహా, వనజాక్ష ననుఁజేర
రమ్మారాజు । నినుబొమ్మనుట నిజమ్మాన, మ్మ। నన నగుచు
కైక, తన నందనునిదొరనుగా । ననుపదునాల్గేండ్లు, వనమున
వసియింప। జనవిభునివేఁడెఁ బితృవాక్యమున, మనుపజనియెదనన
భరతునిక। వనియొసఁగి తనయునిచటనె నిలు, మనుచుఁ గౌసల్య
విలపించెను. విన. 2

కైకయెవ్వరుధరణి, కాంతుఁడెవరుచూడునా। ధాకప
రాకాకైకనీకైకడిగిదివిజా, నీకములు । డీకొనినఁ ద్రుంతు
షో, నీకరాజ్యశ్రీకినిపట్టాభి । షేకమిపుడుప్రాకటముగఁ, జేతు
భరతుఁ డల్గినవతనినిఁ । గేకయులత్రుళ్లడఁ, గింతు ననిలక్ష్మ
ణుఁడు । పీకమైఁబల్కరాముఁడువిని, నీకడిమియును నీదు
భక్తియు । లోకములకెల్లఁదెలియునువ, త్సాకైకపై యలుగవ
లదనె. విన. 3

జడమునశ్వరముయిా, జగము రాజ్యముతనువు, సత్య
మాయిది, నిత్యమా ఆస, పడ భోగఫల, మాన్నత్వమా,

కలిమి । పడఁతిచంచలసుజన, స్తుత్యమాభ్రాంతి । యుడుగ
కుండుటస, త్కృత్యమామాన । వుఁడసుఖమునకుకర్మ, మొడిగ
ట్టితనకంటె । నొడలువేఱని తెలియ, నుడుగుకోర్కెలుతృణతతి।
నడిఱేయేటఁగూడిమడసినక్రియ, మాతృపితృసతిసుతహితాదుల ।
నడకయిది స్వప్నసమమనియెన్నకజడుఁడుకోరుననె రాముఁడు.
వినవే. 4.

ఆయువల్పముజరావ్యాధులు పులులవలె, డాయదెళిఁ
యఁడాయునరుఁడు । ఈయఖిలసుఖములు, హేయమనడు। మా
యురేఖగవస్మాయదేహ। మే యాత్మయనుకుమతి,ఛాయామా
త్ర, మైయస్థిత్వజ్ఞేదోమ, జ్ఞాస్పృజ్ఞాంసని, కాయమాకాయమె,
ట్లాయనాత్మ చెపుమా । యీయాసవిడువుమహామికభ్రమ,
హేతు విదియయవిద్యనేనన, హాయమగుసచ్చిదానంద, బ్రహ్మ
మనుటిదివిద్యయనెహరి. వినవే. 5.

మొదలు క్రోధము పాప, మునకు మనస్తాపమూలము
ఇంద్రజాలముక్రోధము। సదయాత్ములకు ప్రతికూలము క్రోధము।
హృదయగ్రంధికి నాలవాలముక్రోధము।విదితధర్మములకు, శూ
లము, మదియుం దదియుంచకనునినునీ, వఖిలసాక్షిగా నెంచి ।
ముదమునసుఖియింపుము యీజ్ఞానము ! మదయుతులకీవలదు
లక్ష్మణ, మర్మమనితల్లికీత త్త్వమె । సదయుఁడై తెలుపఁగొఁగిట
సుతుఁ, గదియించిపోయిరమ్మనెసతి. విన. 6.

హరిసుమిత్రకుమ్రొక్కియన్నలక్ష్మణనిలువు, మన్న మన
సువెన్న।కరణికరుగఁ బల్కెనీకన్నమునునే । నరిగెదనను రానీ,
కున్నఁజత్తు । పరమేశయనినఁ గడుఁజెన్నారంగ । కరుణించియను
జురాకకు సమ్మతించియా । ధరణిజనుజేరినే, దండకాటవికేగి,

తిరిగివచ్చెద నిలువుమననీ, చరణములయాన నేనిలువను ।బరమా
త్మయనిన శేషాచల, పతియతివతోఁ గూడికదలెను. విన. 7

౫. యదుకులకాంభోజి - ఆదితాళము.

పల్లవి.—చికురనిందితాళీరణకేళీ, జితమదాసురాళీనిలయాకృత।
సకలభువనపాళీలలనా, జనమాళికాళివినవే.

అనుపల్లవి—సకలరాజన్య రాజను భా । నుకులరత్నము వి
భవమునుడిగిజ । నకసుతాలక్ష్మణసమేతుఁడై, వికసితాంబుజ
లోచనుఁడై చను । టకుఁ గతమేమనితండ్రియాజ్ఞనడ, వికిఁ
బోవుటెఱిఁగి పురజనులుపొగల । నకటవగవకుండనుచువా
రితో, ననియె వామదేవుఁడన్మునీంద్రుఁడు. చికుర.

ఈరాముఁడు నారాయణదేవుఁడు, ఈశుఁడవ్యయుఁడు
మహానుభావుఁడు। శౌరి యోగమాయసీతయయ్యెను, కోరి శేషుఁ
డేలక్ష్మణుఁడై యలరెజను । లారా బ్రహ్మవిష్ణురుద్రా, కారమై
యీనిగుణశ్రీ । మీారజగదుదయస్థితిసం, హారములు జేయుఘ
నుఁడు హరి । ఈరాముఁడు మత్స్యకూర్మసూకర, నారసింహ
వామన భృగురామశ । రీరములుదాల్చియిపుడుదశరథకు, మా
రుఁ డయ్యె ఖలులఁ జంపుటకునని. చికుర. 1

రావణాదిదుర్జనులవధార్థము, రాముఁడుద్భవిల్లుట ఈ
యర్థము। దేవముని దెలిసిపలుకనతనితోఁ, దెల్పె రేపవని కేగెద
ననియితఁడు ధర ।జీవల్లభుఁడు నైకహరినట, వీవాసమునకనుప
లేదితఁ ।డే వారలనిటనియమించెను, దైవాధీనము సర్వజగము।
గావునమీారిందుకై యడలకుఁడీవనజో దరుహృదయపద్మమున।
భావించినఁజింత లెడలుననిముని, పలుకఁబౌరులలరి హరినుతించిరి.
చికుర. 2

ఆమీఁదటరాముఁడు కైకనగరి, కరిగియడవికేగమాకు
ముగురికి। భూమిపతియాజ్ఞ కొనుమనిన కైక, దీమసముననిచ్చెనా
రచీరెలు, అవి।సౌమిత్రియు రాముఁడుగట్టిరి, భూమిసుతచేఁగా
కున్నను।స్వామిజనకజకటిఁ జుట్టెను, ఏమీయనలేక నృపభార్య ।
లీమానవతికిచీరెతగదని । యేడ్వఁగవసిష్ఠుఁడదరిపడి కైక।నీమది
చెడసీత కదియొసఁగఁదగు, నేయని దుకూలములవనిజకొసఁగె. చి.

రాజుసుమంత్రునిచేఁ గుమారులకు, రథము దెప్పించనపు
డెజనకునకు । శ్రీజానిసలక్ష్మణుఁడై మ్రొక్కెను, సీతయందఱికి
మ్రొక్కియరదమెక్కెహరి, జేజే లలరఁగ తేరెక్కెను, జేజేయ
నిప్రజలు వొగడనహి।తాజేయుఁడఖిలసాధనములు, తాఁజేకొ
నిసుమిత్రకొమరుఁడు । రాజిలురథమెక్కె సుమంత్రుఁడురథ,
రథ్యములనడుప నిలుమని దశరథ । రాజువిలపింపఁ దరమిసడచి
జన, రాజితోడఁ దమస దాఁటె రాముఁడు. చికుర. 4

పుడమితేఁడవనిపైఁబడిపుర, పురఁబొక్కి పౌరలియేడ్వ
భృత్యు లధిపుని। యడరికౌసల్యనగరకిఁగొనిచని, రాయువతివిభు
నిబోధింపుచునుండె న।క్కడరాముఁడు నిల్చి జనుల నిటు, విడ
రాదని పురికి రథముగొని।నడురాతిరి సుమంత్రుఁ బొమ్మని, యు
డు రాజ నిభాననయునునను।జుఁడుఁగూడి నడువనపుడొకదలిచని,
సుమ । హోత్తరంగకలికలుషభంగ మృడ జటాజూటసంగగం
గఁగనిమెచ్చుశౌరిఁ జేర గుహుఁడు వచ్చెను. చికుర. 5

చరణకమలయుగళికిఁ బ్రణమిల్లెడు, యెఱుకువానిరా
ముఁడు సుధఁజల్లెడు।గురుదయాదృష్టిఁ గని కౌఁగిట నిడు, కొ
న్నఁబొగడె గుహుఁడుభక్తినచ్యుతుని । హరిధరియించె జటలు
మునినైవనిఁ జరియింతు ననుచు లక్ష్మణుఁడును । ధరియించెను.

సత్యవ్రతుఁడని కురియించిరివిరులుసురలు। శ్రీధరుఁడు గంగనీటఁ గ్రుంకి జలములు ద్రావితరుమూలమునఁ బవ్వళించెఁ। దరుణి తోడ నట రామచంద్రునా, గరులుగానలేక పురికిఁబోయిరి.

మాయామానుషవేషధారి తృణశాయియై నిదురవో వఁగధను।స్సాయకములుబూని గొలిచియుండెడు, సౌమిత్రితో నిషాదవిభుఁడు పలికెఁ దృణ। శాయి శ్రీహరినిటుగనికను, దో యిసంతోషింపకున్న। దోయి ఈదుగఖమునకు కయి, కేయిహే తువుగదాయనెను। మాయికముసుఖాసుఖమునొడలుతమ, కే యొడలేదని లక్ష్మణుఁడు శర। నాయకునకుఁ దెల్పఁగ నరుణోద య, మాయె శేషగిరిపతియు మేల్కొనెను. చికుర. 7

6. భూపాలము - అటతాళము.

పల్లవి:—సఖిమణి వినవే నీ వీ సచ్చరితము సలలితానం, దదా యకమనవే.

అను—సుఖాజడశుభసుషుప్తిదేరి, ముఖాబ్జకాంతి వొదలర ఘుకుల। శిఖామణిగువహాసీతానుజుల్, సేవింప స్నాతుఁడై సుప్రీతుఁడైలస। దఖండమగుయోడ నెక్కి యమ, రాపగ గడచిగువానిబిలిచి। సఖాపురికిఁబొమ్మనుచుఁబనిచె, సదయుఁ డై ప్రయత్నపూర్వముగ. సఖి.

మించిరాఘవులు మృగమునొకటి వ,ధించిపచనముఘం చిగాఁగా। వించిముగురుభుజించియచటవసించి మేల్ కాంచి, మ రునాఁ। డంచితగతిధరాత్మజతాను, దంచద్భరద్వాజాశ్రమము, గాంచిమునికితమ, వేంచేయు డెఙఁగించఁగాఁ, బంచి హర్షించి రమ్మునిశిష్యు చేనృప, పంచాననులు వచ్చుటదెలిసి, చంచదర్ఘ్య ముఁగొంచెదురు చని, చక్రినీక్షించితనువుపుల, కించనుతియించ

మునికనఘులు నమస్కరించకౌఁగలించి రామునిపూ। జించెను
శ్రీరామునిస్మితముఖ జితసోమునిజగదభిరాముని. సఖి. 1

నాదబిందుకళాతీతజగ। దాదిపురుషమహాత్మ వినునీ। పా
దరజమునఁ బ్రోదిసేయుము, నాదుమందిరము అనినముని। నాద
రించితదాశ్రమమునవి, నోదించితదనుజ్ఞసుజనా। ప్లోవి వాల్మీ
కాశ్రమముశ్రుతి, నాదబంధురముగనిముని। పాదములకునవని
జానుజాల, తోదవిలి ప్రణతుఁడై యలరు మహాదేవునిసుమా
స్త్రరుచిరుని, నబ్జదళనేత్రు రమాకళత్రుని శ్రిత। మేదినీసుతా
లక్ష్మణు లావాల్మీకిఁగాంచిగారవించిపా। ద్యాదివిధుల నర్పించి
ఫలము లర్పించి భజించిహరి పలికె సఖి. 2

స్వామివినువనభూమిదశరథ, భూమివిభు పంపునఁ జరిం
పఁగ। మేమువచ్చుటమీకుఁ దెలియని, దేమియున్నది నేను యీ
మానవతి। తోమెలఁగియిచట శ్రమించునది, నేమింపుమని రా
ముఁడుపలుక। నామహానియఖిలార్థసంవేదియై ప్రేమచేఁ బల్కె
భువనమునకు। శామనీవే నిలయ మవినీకు ధామమిది సాధారణ
మనుత్తమమైన దే। వామహానుభావావిను మేమహాత్ములతి శాం
తులు సములిచ్ఛాసూయావిరహితులునీ। శేముషిగలవారి మది
నీకు శ్రీయుతముగనిలనునికి యనెను. సఖి. 3

శమదమదయాసత్యములుగల, సుమతులెవ్వరుశుభాశుభ
ముల। సమయములహర్షవిషాదముల, భ్రమయరెవ్వరుసుజన
బృం। దములఁగూడి ధర్మాధర్మసమరసమువీడి మది నినుశరణము
వేఁడి గర్వముదిగనాడిమమతగోరాడియెవ। రమునులయితన
రారుదురయెవ రమితధృతిశ్రీరామనీమం। త్రము జపింతురు
ద్వంద్వరహితులయి, తజ్జనులస్వాం। తముని శాంతము నీకుమ।ద్వి

మతషడూర్మిషడ్భావములకుమీఱి యవలవెలుఁగునినుదే। హా
ముగసర్వగతునిగనొకనిగ, నరయుజనులమదియిలునీకనె. సఖి.

అనవరతయోగా, భ్యాసబలమునదృఢీకృత। మనస్కులు
నిను ప్రతినిమిషమును, గనుఁగొనుచునఘులయిమించు । ఘ
నులహృద్వనజమునసీతాయుతుఁడవయి, మొనసినవిహారింపుమ
దియనీకు । ననువైనతావునినువర్ణింపఁజాల, నంచుఁబలికివనజాక్ష
నీప్రభావముచే, ననువందబ్రహ్మఋషినయితిని । జనమాత్రమే
త్మామరుఁడనుని, పాదపురిఁబెరిగివిలుబట్టనెఱిఁగి బో।యనెలత
నొకతెనెనసికొడుకులఁ, గనినేవారి బ్రోవజీవుల। మునుమిడియ
మునివలెనెజంపుచు, ముచ్చులతేఁడన నెగడితి ననె. సఖి. 5

ఈగతిచరియింపసప్తఋషు, లాగమవేత్తలరుగవారల।
సాఁగిపోనీకాఁపిననిరి, వేగనీవరిగి నీసుతుల।నీగరితలను నెమ్మిఁ
బిలిచి,భోగఫలముల పొల్కుదురితము। భాగములుగొమ్మనివారి,
నాగరికమెఱిఁగిరామా। తోగర్వమెందుకనఁజనినే, నాగరితనడు
గనాలుబిడ్డలు। మూఁగియడచినమొఱకునయిమరలి, యోగివరు
లనుగనియదిదెలుపవినికడు । రాగిలియుపదేశమిచ్చి వారవలఁ
జనము, రామరాయనివి । రాగినై జపించితిపుట్టలు, ప్రబలెనాదు
తనువుననవెముని. సఖి. 6

అంతటబహుసహస్రాబ్దములు, పంతముననుదపంబుసే
యఁగ । దాంతులగుసప్తఋషులువచ్చి, దనరననుఁదెలుపభాసుఁ
డు । మంతుమీఱుదమమునడఁచుక్రియ, వింతగావల్మీకమువెడ
లి । సంతసముననుసంయములఁగని, సద్భక్తిసలుపధీ। మంతుఁడవు
బ్రహ్మఋషివైతివి, వంతదీఱెనువాల్మీకి యని । యంతర్హితులై
రింతయును శేషాద్రీశనినుమదినుతియించుఫలమిదియని । కొంత

బోగడిసురనదికిచిత్ర, కూటగిరికి నడుమగ్రహము ముని । కాం తుఁడురచింప సీతా, లక్ష్మణయుతుఁడై హరియుండెనచట. సఖి.

7. అసావేరిరాగము - ఆదితాళము.

పల్లవి —హృద్వనజార్చితరామాయా, శ్రితజనకల్పారామా సద్వాచోభిరామా రామా వినవే.

అను.—ఆద్వయముగసుమంత్రుఁడరదముఁగొని, యయోధ్య కరిగి,దశరథునకెఱఁగిర । ఘూద్వహుఁడు జానకీ లక్ష్మణులను, గూడి గంగ కావలజనన్నృపుఁడు । విద్వన్నుత రామచంద్ర సీతా, విభోజగత్ప్రిభోవిధాతనినుమ । హద్వైభవానుభవ యోగ్యనడవి, నడల వ్రాసెనాయని యడలెను. హృద్వ.

పుడమిజనులునినుదయగలవాఁడని, పొగడగవైకల్యమే టికి । అడరినీదుకోరికలన్నియునే, డకటా సాఫల్యమాయెను । వెడవెడయేడ్వకయుడుగుమనుచు సు,ర్వీశునిఁ గౌసల్యదూరిన । నిడుదకన్నులనీరోడియునతనికా, నుడియెహృదయశల్యమాయెను । పిడుగుబడినవానితోఁ అనిఁజూడిన, వడువుననేఁచెదుప్రాణము ల్నిలవు, పడఁతివినుము పుత్రశోకమునదనువు, వెడలుననుచు నొకమునితిట్టెఁదొల్లి । కడకనేనువని వేఁటలాడమున్ని, కొడుకొకఁడు రేయినది ఘటమునుంచ । బుడబుడమున గజమునిశర మేయ న, తఁడు హాయతి నసె జనపతి. హృద్వ. 1

డాయఁజనియయోయనినేమునిపద,తో యజములుదడ వియోముని । నాయక నేనపరాధిని దశరథ, నరపతిననినుడివి మొక్కిన । సాయకవేదనకోర్వలేనునా, జననీజనకు లడవినొర లెద। రాయెడకేగుమువైశ్యుఁడనననిశ । రమ్మువెరికినిడివిసేయక। తోయముఁగొని చని హాకుమారకా, హాయజ్ఞదత్తాయని జీరు

వారి। కాయతమతివలగొనియుదక మొసఁగి యయ్యో, ధ్యావిభుఁ
డను దశరథుఁడ దంతి । నేయమీతనయుఁ డీగ్లైనన నీవు, మా
యటులనెసుతు నెడసినపుడె చని । పోయెదవని గెడసిరని దెలిపిమ్ము
తుఁ, డాయెహరిహరి యనుచున్నపుఁడు. హృద్వా. 2

మోహముకొని యహాయనికొస, లాశ్యదిముదితలువిలపింపవ
సిష్ఠుఁ । డాదయితలవారించి శవము, తైలముచేఁ గ్రాఁగింపఁ
బంచటు । మీఁదభరతశత్రుఘ్నులఁబిలవనం, పినత్వరదీపింపవా
రే । డోదినమేవచ్చియయోధ్యఁగనిభయ, ఖేదములుజనింపఁ
బురజను । లాదరింపమియుగని యిదేమోయని, యంతిపురికేగి
కైకకుమ్రొక్కిన । మోదమొదవిసుతుఁ గౌఁగిలించితన, పుట్టి
నింటిసేమమరసెభరతుఁడు । మేదినీశుఁడేడని కైకనడుగ విని
సీతారామలక్ష్మణుల నీ । మీఁదిదయచేనడవికనిచితి, మృత్యుఁ
డాయెనానొలసె నతఁడు. హృద్వా. 3

కొంతవడికి సేదదేరభరతుడు, కోపదృష్టినిజూచికైకా
శాంతమూర్తిని గృపాళుని శ్రీరాము, చంద్రు నడవిఁద్రోచి భువి
పతి । హంతవైతి వయయో నరకము, నందుపడెదవే ఛీయని నే।
నెంతపాపకర్మికి కొడుకైతి, నింకేలననుచు లేచిపోయి । కాంతు
బాసి వనరెడుకౌసల్యను, గాంచి పాదములపైఁబడి యేడ్చిన ।
చింతయేమినీవు కైకకరుణను, శ్రీమంతుఁడవైతని జననిపలుక।
యింతకైకకృత మే నెఱిఁగినగురు, హింసజేసినట్లనఁ గౌసల్యా ।
శాంతతనయుఁ గౌఁగిటనిడికొని యా, క్రందించెమహారవమెసఁ
గఁగ. హృద్వా. 4

అపుడు వసిష్ఠుఁడువచ్చి భరతుతో, ననియె వగచుటేలా
దశరథుఁ । డపరిమితసుఖము లనుభవించిదివి, కరిగె జ్ఞానశీల

జీవుఁడు । చపలజన్మమృత్యురహితుఁ డమలుఁడు, శాశ్వతుఁడు
త్రికాలాబాధ్యుఁడు ।కపటశరీర మెజడ మనృతమిందు; నైవికార
మేలామూఢుఁడు । అపవిత్రమైన సంసారదుఃఖా,హతులై బాం
ధవులు దెగిరనిపోగలు । నిపుణుఁడుజీవితముచిగురాకుకొన,నీర
బిందువును గాఁదలఁచుననుచు । కృపచే నెఱిగింప నృపునితను
వ,గ్నిచే దహించి క్రియల్ జేసి నోద । రపురస్సరుఁడై భరతుఁడు
శేషగి, రిపతిరామునిఁ జూడఁదలఁచె. వ్యాదవ్. 5

8. మం౯శకౌశికరాగము - అటతాళము.

పల్లవి —ఎలమిచేసేవింపవే, శ్రీరాముని । చెలిమిచేభావింపవే ।
యోాళలనా.

అను —సలలితముగరామ, చంద్రునిశ్రీపాద । జలరుహానిష్యం
ద, సద్భక్తిమకరంద. మెలమి.

భరతుఁడామీఁదటబంధుమిత్రమంత్రి । వరసేనాపరివృ
తుఁడై కోసల । పురికి హరిని దేనుద్యుక్తుఁ డైవసిష్ఠాది, గురుసజ్జ
నాన్వితుఁడై కదలిగంగా । సరిదమలపులినాం, తరములవిడిసె
నచ్చెరువంది గుహుఁడుచె, చ్చెరశరశరాసన । ధరుఁడై యోధుల
తోడ, దరమినడిచియుతేఁడు । పరమపావనుఁడేని, సురనదిదాటిం
తు, హరికీవంచకుఁడేని, యరుగనీననివచ్చి । భరతురామసే
వా, నిరతురాజ్యకాంక్షా, విరతుఁగనిమెచ్చియు, ర్పించె కాన్క
లుమ్రొక్కి. ఎలమి.

కూరిమిభరతుఁడు, గుహునిమహామహుని । సారెఁగౌఁ
గిటనుంచియచ్యుతుచెంత । జేరినట్టాత్మనెంచియచ్చటనీవు, శౌ
రినిఁ బొడగాంచినావని యతని । చే రాముఁడు విశ్రమించియు
న్నచోటూరసి తిలకించిమ్రొక్కియచట । నారాత్రియుండిమఱు

నాఁడుప్రొద్దునభా, గిరథిదాఁటియరుదార భరద్వాజ । శ్రీరమ్య
చరణరాజీవములువలగొని, యారూఢితావచ్చుటంతయుఁ దెలిపి
స । త్కారములతనిచేఁ, గాంచినాడచట శ్రీ । మీరసిల్చిముని
చేదారిదెలిసివేగ, శ్రీరాముఁలుండెడి చిత్రకూటముజేరె. ఎల.

బలములభరతుఁడి, మ్ములనునిచిగుహాశత్రు । ఘ్నులు
రానడచితనమై, పులకలునిండఁ । దిలకించె మునిధనమై, ఫల
కుసుమకు । ట్మలపాళికాఘనమై, శాఖిశాఖా । విలసద్ఘనాఘ
నమై, మయూరకో।కిలకీరసేవనమై, పావనమైశ్రీ యలరునావన
ముపరిహాసి, తానందనమచటహాల । కులిశధ్వజనీలాబ్జరే, ఖల
చాలు బొలుపొందుసీతారాములపాదముద్రిత । స్థలులుగని
హర్షాశ్రుజలముకన్నులజార, ఫలియించె నాదుకోర్కెలు నేధ
న్యుఁడనై ।వెలసితి నని యెంచి వినుతించిహరియున్న।నిలయము
శుభలక్ష్మి, వలయముఁజూచెను. నెలమి.

వెలిధమ్మితేకులగెలుచుకన్నులవాని, వెడదయుఁరమువాని
నల్లనివాని । మొలకనవ్వులవాని సీతాలక్ష్మ, ణులతోఁ గ్రీడిం
చువాని నారచీ । రలజడల దనరువాని నీరేడుజగ, ములనేలిన
వానిరామునిఁ జూచి । సలలితభయభక్తి, సంభ్రమాద్భుతము
ల । వలగొనితత్పాదనలినములపై హస్త । ములుజేర్చి సా
ష్టాంగముఁగమ్రొక్కికనులనం । గుళములొత్తుచు మేలు, దలఁ
చుభరతునికృపా । కలితదృష్టిఁగాంచి కౌఁగిలించితొడలనెలకొ
ల్పిగుహాశత్రు । ఘ్నులునతులొనర్పఁగ లలితుండుదీవించి వెల
శేషిచనువిచ్చె. నెలమి. 4

స్వామికౌసల్యాది జననులురామ్రొక్కి, వసిష్ఠముని
గాంచిపూజజేసి । భూమీశునెచ్చరించి నేమమడుగ, నీమీఁడి

మమతమించి దశరథుఁడు ని । న్నే మదిలోనుంచి దివికరిగెనన, వేమారు శోకించి గంగానదికి । రాము లందఱు వెంట రా నరిగి స్నాతుఁడై । ప్రేమఁదిలోదక క్రియలుదశరథునకు । సౌమిత్రియు సుదాను, సల్పికృతకృత్యుఁడై । నేమమునవాదినము, నెర వేర్చి మరలి నిజ । ధామము జేరిస, త్ఫలములందఱికొసఁగి। శ్రీమీార మన్నించె శేషగిరిప్రభుఁడౌ శ్రీమహిళావిభుఁడీ, లీలవినోదించె. నెలమి. 5

9. జుజావంతి - ఆదితాళము.

పల్లవి.—వినవేవళదరవిందదళసుందర । విశాలలోచననిజకింకర జనభయమోచన.

అను —రనుకులతిలకఅయోధ్యకురమ్ము తు, మాపతివై మమ్ము బ్రోవుము। ఘనయాగములజేసి సుతుల గాంచి।తనయులరా జ్యమ్ము,న నునిచి పిమ్మట । వనమునకేగుట రాజధర్మ మిటు, వలెజేయుమువైకదురితమతినై । యొనరించినయపరాధము క్షమింపు, మని భరతుఁడన్న పాదములకు మ్రొక్కెను. వినవే.

భరతునిరాముఁడు తొడపైనిడుకొని, పరగబుజ్జగించి దశరథ । నరనాథుఁడు నన్నరణ్యమునపదు, నాల్గేండ్లు వసించి మీరఁదట । పురముఁ జేరుమనెనంతదనుకనిను, ధరణిఁగావఁగఁ బంచినాఁడిది । యిరుపురమును నెఱపవలెననిభరతుఁ, డిందిరే శుఁగాంచి జనకుఁడు । కరటికాముకుఁడు భ్రాంతుఁడతనివా,క్య మనృతమన వత్సా దశరథుఁ । డరయ సత్యవాదియతనిమారకు మనినసామిమునినై నేవనమున । జరియింతు నీవుధరయేలుము నుడు, హరి య దేటితగవటంచననేనునీ । చరణముల్ గొలిచి వత్తునని దాశరథి వలదయోధ్యకుఁబొమ్మనెదమ్ముని. వినవే. 1

శ్రీయొల్లనయోధ్యయొల్లఁదనువృత్య, జింతునసుచు లేచి భరతుఁడు । ప్రాయోపవేశమునకై కుశభూ, శాయియైనఁజూచి రాముఁడు । మాయురేయనికులగురునికనుసైగఁ, జేయనతండేచి భరతుని। డాయఁబోయినావాక్యమునతండ్రి, మాయలుబోదో చివినునా । రాయణుఁడచ్యుతుఁడీరాముఁడు, బ్రహ్మచేతఁబ్రార్థితుఁడై రఘుకుల । తోయధిఁబుట్టెనురావణాదులను, దునిమి వచ్చునన నతఁ డద్భుతముగ । శ్రీయుతునకునతుఁడై పాదుకల, ర్థించరాముఁడొసఁగమాలినిడికొని । తోయజాక్షుసమయాతీతమైన, నేయనలముజొచ్చువాఁడననెభరతుఁడు. వినవే. 2

కైకసాశ్రుజలనయనయై శౌరి, గని మంతనమందు రామా । నీకపరాధముఁ జేసితిఖలనై, నిందఁబడితి నెందునను దయ । చేకరుణింపుము నీమహామహిమ, శ్రీనివాసముందు ఎఱుఁగగుణాకరుఁడవగుణుఁడవు విష్ణుఁడవ, వ్యయుఁడవు నీయందులోకా । నీకముల్ నీదుమాయచేజనన, నిలయవిలయములను జెందును । నీకన్యము లేదుఇంద్రజాలికు, ని తెలుఁగునమాయామనుజతనువు । చేకొనినటియింతునీవునీచే, లోకులుప్రేరితులై చరింతురది । వొకసకార్యమొనర్చితినీమా, యాకళామోహితాత్మనై నేనుననె. విన. 3

పాహిపాహి దేవ దేవనమోస్తు, పద్మనాభసీతానాయక । మోహాముసెడిముడివిడుమనిజనని, బొగడనత వ్రాతావనుఁడగు । శ్రీహరిచిరునగవుదొలుకఁబలికెను, చెలఁగిధీసమేతనిజమేయు । దాహరించితివినిర్జరకార్యా, ర్థము నేనీచేతనిటుల । వ్యాహృతముగ బలికించితి నీకు భ, వము లేదదె నన్ను దలఁపుము । ద్రోహాస్నేహములు లే వితని కని దు, ష్టులు ననుదె

లియలేరనిన ఖగ । వాహనునకు మ్రొక్కి కైకవీడ్కొని, వ
రసేనాయుతుఁడై భరతుఁడు జని । మోహానముగనంది గ్రామము
నను, బాహుకంఠలుంతనునిదలఁచుచుండెను. విన. 4

కుండలిశయానుఁ డిచట జనసం, కులమని భూమిసుతాల
క్ష్మణు । లండదండలనునడువ దండకార, ణ్యముఁ జొచ్చి శ్రితా
శ్రితుఁడై । యుండెడియత్రిమునికి మ్రొక్కిన నతఁ, డొసఁగెన
ర్ఘ్యము జితాహితునక । ఖండభక్తి ననసూయకు జానకి, దండ
మిడ నభిమతార్థసిద్ధి । దండిగ నగునని దీవించియిచ్చెఁ, గుండల
యుగ మవనీతనయకు । మెండుగ జతుర్దశాబ్దములకుకా, క్షీర
చందనాద్యలంకారములు । నిండుమనంబుననొసఁగెననసూయ,
నృపలలాముఁడగు రాముఁ డత్రిముని । మండలాఖండలుని
తోడఁ దత్త్వ-మహితగోష్ఠినుండె నమరసన్నుతుఁడై, విన. 5

భాషాపతినుతుఁడగు శ్రీరాముని, భయభక్తులుమీఱఁ జే
రియ। శేషభువనములుసృజించియవి, పోషించుటకును దా రాకృ
తులను । వేషధారివలెఁ బూనెదవునీవు, రోషదూరా మాయా।
యోషామణి యఖిలము భ్రమించునది, యొదుగునీకు వీరాధి
వీరా।దోషాచరహరహరచాపదళన, పోషితముని సవనాయవని
కడు।భూషించె లక్ష్మణుఁడునాచేని, మ్ముగబలుకఁబడిన యీచరిత
మాంధ్ర । భాషనధ్యాత్మరామాయణమున, బరఁగ నయో
ధ్యాకాండమురచించె । శేషాచలపతిపేరనతనికృప, చేసు బ్ర
హ్మాణ్యకవీంద్రుఁడు ముదమున. విన. 6

అయోధ్యాకాండము - సంపూర్ణము.

శ్రీ ర స్తు.

శ్రీమదధ్యాత్మరామాయణకీర్తనలు

అరణ్యకాండము.

1. దేవగాంధారిరాగము - ఆదితాళము.

పల్లవి.—శ్రీశేషాచలవాసునివినుతి - సేయనెవరికినైనఁదరమా,
ఉమా.

అను.—శ్రీశుఁ డత్రిమునిచేదా రెఱిఁగిది, నేశోదయకాలమున
గదల సీతాసుమిత్రసుతులతో మదవే, దండపుండరీకానీ
కచమ । రీశశవరాహామహిషశరభకపి, వృకాదిమృగభయ
దమైఖగకులా। వాసమైప్రచండమౌదండకా, వనముజొచ్చి
యజునితో ననియెను. శ్రీశేషా.

మనుజాశనకంటకావృతంబీ, వనముననతిప్రయత్న
ముగబో।జనుచు ఖేటముల్గొనుచు, జనకజముందఱవెనుకరామ
లక్ష్మణులిరువురు జనికనిరి యసురనా, ఘనవిమానిఖగవ్యాధుని
విరాధుని । ఘనశూలము ద్రిప్పుచువాఁడువచ్చి, కట్టలుకఁ
మీరెవరని యడిగిన । విను రాఘవులముదశరథవిభుసను, పున
సూనులఁ బ్రోవఖలులజీవ । ధనము గొనివచ్చితిమన బ్రతికెడి,
తలంపుగలిగినలలననొసఁగి, చనుఁ । డనికదియమహాసిచేరా
మంఁడాదనుజ కరచరణశిరములువరుసనరకె. శ్రీశేషా. 1

శ్రీరామునిగౌఁగిటఁజేర్చెసీత, చెలఁగెదుందుభిరవమువి
రులుగురిసెఁ । దోరముగాఁగడుశృంగారముగా । సారెకునచ్చర

లాడిరిపాడిరి । చేరి కిన్నరుల్విరాధుజంపుట, చేరాజిలిరరికరిహారి
రైయినహారి । చారుభూషణద్యుతి నసమధృతిను, దారశుభాకృతి
నమలాంబరభృతి । తారాపథమధ్యగుఁడగుకవిగతి, దనరుచక్ర
ధరునిశౌరినిగని । కోరికడీఱవినమ్రుఁడై మ్రొక్కి, గుణాఢ్య
విద్యాధరుండ దుర్వాసుభూరిశాపమున నసురనైతిని దె, ముక్తి
నీవలననగు టనెవిరాధుఁడు. శ్రీ. 2

భవరోగవైద్యడమూకరనమో, భవళాంబుజాక్షనినుద
లఁచుచుగను । చువినుచునుడువుచునంటుచును, నవిరళముగ
మ్రొక్కుచునుండఁగ, నే । యవలెనాయనోనేత్రశ్రోత్రజిహ్వా
కరశిరములురామతారకనామ, భవనుతయని బలుకహారి, నగు
చునాభక్తిదుర్లభంబదినీకుఁగల్గెఁ । బ్రవిమలసుజ్ఞానివైతివనవిని,
ప్రకటసుగుణభద్రా రామభద్రా । ఎవరునీకుసములధికులటంచు,
నిజేచ్ఛ నరిగెవిద్యాధరుఁడంతట । రవికులమౌళిజేరెశరభంగా
శ్రమమ్మునిగనె సీతానుజుఁడగు. శ్రీ. 3

చూచియెదుర్కొని పాద్యమొసఁగియ, చ్యుతుసుఖాసీ
నుఁజేసిపూజించి । నీచమతుల్ఘనసంసారరతుల్ । ఓచిత్తజజనక
నినుదెలియలే, రురుతరమగు కటాక్షముననిను । జూచితినేఁచి
యఘములబోఁద్రోచితియ । హాచిత్రమనుచుఁబలికిశరభంగ,
యోగితారువుల్ ప్రోవిడియనలములఁజేచితి దరికొల్పియందురి
కెపీ, తాచంపకగంధీయుతుహృద్గ్రంథి । మోచనువిశాలలోచ
నుమానసమునందునిచి ముక్తతనుఁడయ్యెదటి । వేచిదండకా
వాసులైనమునులాచతుర్భుజునిజేరజనిపాడగనిరి. శ్రీ. 4

మ్రొక్కిరఘూత్తముఁడుమునులారాసుఖ, ముగదామీరా
శనిన రక్కసులచేఁజిక్కితిమిబాధలస్రుక్కితిమిగ్రక్కునమము

బ్రోవుమనుచు రాముని । కక్కడనున్న కపాలముల్ జూపి వెక్కస మునవృజినులఘనులమునుల । జక్కజేసిరింతయుదైత్యకృతమే శరణుమా మొరాలింపుమనినవిని । యుక్కడంతు దానవులనని, యభయ మొసఁగెమునులకెల్లమదిరంజిల్ల । మక్కువతో భరతాగ్రజుఁడునిలిచె, మౌనిగృహములందుఁగొన్నేండ్లచట। నక్కఱతో జనికనియె సుతీక్షణుఁ, డనుమునీంద్రుఁడు పరబ్రహ్మమూర్తి యగు. శ్రీ. 5

2. మంగళకౌశిక - ఆదితాళము.

పల్లవి—వీనులవిందుగనువిన, వేయిాచరితమిమ్ముగను.

అను—శ్రీనివాసునిబూజించి సుతీక్షణుఁడు స, మ్మానముగాంచి సానందుఁడై పలికెను. వీనుల.

రామనీతారకనామమంత్ర జపము । నేమమునఁజేసితి, నీరజాక్ష । శ్రీమహిళాధీశ శివవిరించసేవ్య । కామసంసారసాగర తరణచరణాలయని. వీనుల. 1

సతిసుతాదిఘోరసం, సారాంధకూప । పతితుఁడనై, పాపమతినై । గతిగాననినను, గననిర్హేతుకదయా।మతివై నీవే వచ్చితివనెనుసంయమి. వీనుల. 2

సకలభూతమౌన, సాలయుఁడవైనను । బ్రకటించినిన్ను జపమ్ము సేయని । వికలులమాయావివశులగజేతు । వకట నిను భజియించనఘముబాపుదువనెను. వీనుల. 3

విశ్వసృష్టిస్థితినిలయములకజహరి । విశ్వేశరూపముల, వెలయుదీవుహరి।దశ్వోఁడనేకపాత్రముల గనఁబడుభంగి।శాశ్వతుఁడవిడిమూఢ, జనులెఱుఁగరనేఁదపసి. వీనుల. 4

పరమేశప్రకృతికిఁ బరుఁడవౌ నీదివ్య । చరణముల్గంటి

దృక్స్వాంతములకు గో।చరుఁడవుగావైన, హరినీనామస్మరణ ।
పరమతుల కెప్పుడుగను, పట్టుదు ననెమౌని. వీనుల. 5

రూపాద్యుపాధిదూ, రుఁడవైనమాయానట । నాపా
దితమౌనీమూ, నవరూపముయిది । గోపాడగంటిస్మర, కోటి
సుందరముశర । చాపాన్వితముకరుణా, శ్రయనేత్రయనెను
ముని. వీనుల. 6

స్మితలలితాస్యము, సీతాయుతమజినాంబరము । జితము
సౌమిత్రిసేవితపాదమున । ప్రతిమమసితోత్పలా, భముమద్భా
గధేయ।మతిశాంతమగునీశు, భాంగముగంటిననె. వీనుల. 7

దేశకాలకర్త్రాతీతవిజ్ఞాన సుఖ । లేశ నీరూపమతి, హిత
మమలము । నాశరహితము స్వప్రకాశమునిఖిలావ । కాశము
చిద్ఘనా, కాశమని పొగడెముని. వీనుల. 8

ఈ రూపుభావించి, యికనొకటినామనసు । కోరలేదనిన
మునితో రాముఁడు చె । న్నారగఁబల్కెముని, నాథ నీమది
మత్స।మారాధనమునని, ర్మలమౌటెఱుఁగుదుననె. వీనుల. 9

మీవంటిభక్తులఁ బ్రోవ వచ్చితినన్ను । భావించివిను
తించి, సేవించిమా । కీవేగతియనువారి, కెప్పుడుఁజూపటుచుఁ ।
గోవిందుఁడవీవు ముక్తుఁడవైతివనెఁ జక్రి. వీనుల. 10

ఈపావనస్తోత్ర, మెవరు పఠించినఁ । దాపత్రయమ్ముచు
బాపుదురు । దీపించిమద్భక్తి,దృఢమౌసుజ్ఞానము । ప్రాపింతురు
పరమ, పదమనెను రాఘవుఁడు. వీనుల. 11

మనమగస్త్యునిజూడ, జనవలెననిసుతీ । క్ష్ణాయుతుఁడై
సీతాలక్ష్మణులతోడఁ । జని యగస్త్యానుజుని, గని యవలశేష
శై । లనివాసుఁడగస్త్యా, శ్రమముఁజేరినుతించె. వీనుల. 12

3. నవరోజురాగము - ఆదితాళము.

పల్లవి.—వినవే తరుణీమణీ శ్రీరాముని । వినుతగుణస్తోముని సుచరిత్రము.

అనుపల్లవి.—ఘనమైన షడృతుఫలసుమశో । భనమై, రాజిత బహువిహంగ । స్వనమై జితనందనమైమునిధనమై, నరసుర మనోనురం।జనమై,తగునగస్త్యునితపో।వనమినకులమణి, గని మెచ్చిసుతీ, క్ష్ణనీగురునకు, మారాక దెలుపుమనె. విన.

స్వామిమహా ప్రసాదమనిసుతీ । క్ష్ణుఁడగస్త్యుని డాయఁ జని మ్రొక్కియు । హోమహాత్మ సీతాలక్ష్మణులతో, రాముఁడిటకు వచ్చినాఁడనినమౌని । యామాటవిని హెచ్చియెదురేగివారికి, శ్రీమీఱ నర్ఘ్యమిచ్చి, తోడితెచ్చి । రామా, యంబుజహిత కులాబ్ధిసోమా, నీలవారివాహస్తోమ । శ్యామా, శ్రీరామా హృద, యాభిరామసంగర । భీమాపాలకడలికడనజా, చేమును బ్రార్థితుఁడవై దశరథుని నోముపంటవై పుట్టితివని నుతించె.విన.

సకలభువనసృష్టికి పూర్వమునం దొకఁడవై నిరుపాధి కుఁడవై యే । వికల్పములేకయున్న నినుజెంది మూల, ప్రకృతి యైననీమాయయవ్యాకృతమనఁగ।ప్రకటమైసృజనసేయ, మహ త్తత్త్వమున।నొకటిగల్గెమునిగేయ, దానికహంకృతినామకమై, యొకటిజనించెగుణా। త్మకమై, అహంకారమున కర్తృకమయ్యె నుదానివలననేకమై, తన్మాత్రభూతేంద్రియా । త్మకమయ్యెనన్ని టికిసూత్రా, త్మకమగులింగ మొదవెనందు విరాట్టు కలిగిజగ ములతఁ, దుసృజించెననెముని. విన. 2

నీవురజస్సత్త్వతమోగుణముల, నేర్పునను గొని బ్రహ్మావిష్ణు మహే । దేవరూపములఁ గ్రీడింపుచు జగదుదయ, స్థితిలయముల

నుచేయుచుందువు మాయాగుణభేద । భావాభావముల నొంద
వు, అవస్థాత్రయములఁ । గేవలుఁడవైకనుగొందువుసా, క్షివి
చిన్మయుఁడవు । దేవాధిదేవ యోమహేను । భావా యెపుడు
సృష్టిలీలకుఁ । గావాంఛింతువపుడుమాయను । నీవంగీకరించిగుణ
వంతుని । క్రీవనుందు వామాయవి । ద్యావిద్యలురెండైదనరు
విద్యయమృతకరమనుముని. విన. 3

వినుమవిద్యనొందినఖిలులగుదురు, విద్యనెనయనమరు
లౌదురదినీపా । దనలినభక్తిచేఁగానిదొరకనేరదు, గనుకనీసేవఁ
బూనిజేసిన్నయతఁడె । ఘనుఁడుకమలజానిపాదసేవకు, మొనయ
నీవాఁడజ్ఞానిస్వప్నమునంబైనను । కనరా, దతనికిముక్తిమార్గ
మనరా, బుధులువేయునేటికిఁ । దనరా, రనుమోక్షముబుధ
జనరా, జితోడసంగతిననిమును । లనరా, జపగర్వమోహామద
గుణ రహితులుశమదమరతులుసర్వ, జనహితులు భగవద్భక్తి
రతులనెతపసి. విన. 4

ఏయుపాయమున, నైననీయందుఁ । దోయజాక్షునా, కు
ప్రపత్తిగలుగఁ । జేయుమునిరతము, నీదర్శనముసఫలమైచెలఁ
గెనాజన్మము నేఁడు నాక్రతువులెల్ల । శ్రీయుక్తములాయెఁజూ,
డునాటనుండి నేఁ । జేయుతపమునకు నేఁడు, నీపాదార్చనముగ
దోయి, సీతతోడనీవహృ।శాయి, నామదినిల్వుమెందు । బోయి,
నావునసుని । ర్మాయి, స్మృతిగలుగఁజేయునతసుఖ, దాయియను
చుఁబొగడియక్షయ । సాయకతూణీరచాపకృపాణ, సాధనము
లగస్త్యుఁడు రాఘవునకొసఁగె. విన. 5

మేదినిభార, హరణార్థము, యీమేనుబూనినా, వుగా
వునరావ।ణాదులఁ జంపుపొమ్ముపంచవటి గౌతమీనది చెంతదన

రారు రెండు యోజనముల। మీఁద నది చెలువుమీరునట కొన్ని
నాళ్లు వినోదింపు ముదము చేకూఱుఁ గమలా కాంతా, వి।నోది
గర్వితదనుజ చయవిభేదీ యోగిజనానందా । పాదీనిరతము జగ,
దాదీసత్యవాదీయ ఖేదమణీ । వేదియనుపల్కు కుంభభవు, పాద
ములకునతుఁడై శేషశైలవాసుఁడవలజనె నవనిజానుజులతో. వి.

4. దేశియదేవగాంధారి - అటతాళము.

పల్లవి —చానరో వినవే శ్రీరామ, చంద్రునిచరితము రసభరి
తము.

అనుపల్లవి —శ్రీనివాసుఁడు త్రోవఁబోవుచోఁ బర్వతశ, రీరుని
జటాయువునిగనిసౌమిత్రితోఁబలికెను. చాన.

విలుదేలక్ష్మణావీనిఁబొలియింతు వీఁడసుర । వలెనున్నాఁ
డనిన నామాట, విని ఖగరాజు । అళుకుచు నిచ్చోఁట రామా
నీవుశ్రీరామా నీవి । ట్లలుగకు భవత్పితృసఖుఁడను జ,టాయు
వను వాఁడనాపైదయ । జిలుకవేయనుడుకౌఁగిట, నలమి యతనికి
వారిసెలవొసఁగె. చాన. 1

భానువంశమౌళీ, పంచవటీగౌత । మీనదీతటమునం,
దుఁజేర నచ్చటరం । మానుజుఁడనువొం, దుపర్ణశాలలు, ఆపర్ణ
శాలలు । పూనరెండురచించెనొకశుభ, మైనలగ్నమునసీతా
యుతుఁ।డైనరేంద్రుఁడచటనిలిచి, యలరుచునుగడపెమూఁడు
నెలలు. చాన. 2

కందమూలములుల, క్ష్మణుఁడుదెచ్చియన్న। ముందరనిడి
చరణ, ముల్ గొల్చుచురాత్రు । లందెల్లజాగరణ, ముల్సేయు
చు,ఆసేయుచువి । ల్లందిశరములుఁబూనిసేవా, నందుఁడై యుండి

యొకతఱిగని । మందహాసవదనార, విందుఁడగు రాఘవునకని
యెను. చా.

మోక్షకారణమా, మొదలితత్వ మంబు। జూక్ష నీ
వలననే, సుదెలియఁగోరితి । రక్షింపునీకన్న రక్షకులు, ఆరక్షకు
లులేరి రక్షయజ్ఞానవిజ్ఞానవి, రాగయుతమనిదానిదెల్పు।। మో
క్షణంబయనననుజున కిట్లనెను దాశరథీ ధీనిధీ. చాన. 4

వినుమాయస్వరూపమువివరించి, వెనుకసంవిద్రూపుఁ దెలి
పెదను । అనాత్మయైన యీతనువె, యాత్మగానెవను దోఁచులే
మాయ, తోఁచులేమాయ । అనఘదానివలనసంసారమూ, యా
విక్షేపావరణము । లనెడుయీరెండామూ, యకాకృతులనె
రాముఁడనువుగ. చాన. 5

పరగజగములింగాద్యబ్రహ్మాండముగవిక్షే, పముసృజించె
మించియా । వరణముపరమాత్మనావరించిజ్ఞానరూపమై, జ్ఞాన
రూపమై । బెరసెఁద్రాడహియని భ్రమసిన, ట్లురుమాయచే
నైన జగములు పరతత్వమునగల దనుటరయనవిచారమనె
రాముఁడు. చాన.

కలలోఁగన్నవస్తువుల, వలనెసత్తుగా దఖిల । ములు
మహేంద్రజాలమసంసారమను, బలుచెట్టునకుమూల, ముదేహ
మేనని, దెలిపితన్మాత్రభూత హృదింద్రియాహంకారబుద్ధిప్రకృ।
తులునహంతయునుతనువన, జెలఁగు నన్నిటికాత్మసాక్షియనే.
చాన. 7

జ్ఞానమునకు నహంకార, మానడంభజయమలుక, మా
నుటబుజుభావము సేవించిభక్తి। చేనిజగురుని దైవముగాఁగ
నెన్నుట, గాఁగనెన్నుట। మేనిదోసములెఱుఁగుటతనుము, నోని

గ్రహము ఈషణవిరతి, బూనినాఁడందనన్యం, బైనమతియును సాధనములనె చాన. 8

ఆసలన్నిటినిజ్ఞా, నాసిచేఁదునిమి, సచ్చిదానందచైతన్య ముతానని దెలిసి। భాసిలుటెపోజన్మము, వాఁడెధన్యుఁడు। డాసి యనుభవము గురుశాస్త్రాభ్యాసముచఁగని జీవపరులవి । లాసవైఖ రులఁగూర్చఁదొలంగు మాయయిదెము క్తియనె. చాన. 9

మచ్చరణస్మృతిలేని, మనుజులిదిజెందలే। రచ్చపుతమ ములో, నజ్యోతిలేకగని, వచ్చునేయేరికైనగావుననన్ను, గావు నన । నిచ్చఁదలఁచువారలకుని, ష్మావిద్యయొరులకీవలదని। హె చ్చుగాఁదెలిపె శేషగి, రీశుఁడనుజునకుముద మొదవఁగ. చా.10

5. అఠాణరాగము. - ఆదితాళము.

పల్లవి.——వినఁగద వేమద, వేదండగమన। మనసారసార, సనేత్రు చరిత్రము.

అను ——మనుజాశ నికా, మరూపిణియు శూ। ర్పణఖయనెడు మా, నినివచ్చియపుడు। కనుఁగొనెరఘువ, రునిజగద్గురుని. విన.

ఆదరహాసమామహోల్లాస । మాదరస్మేరకటాక్ష విలాస। మాదరదళితాబ్జాస్యవికాస, మాయిందిరాసఖిసుఖనివాస। మేదనర్చ్యయురముసుందర, మైయుఒరునుదరముఆనతజన । ఖేద ములనడఁచిమోదములనొసఁగఁ, గాఁదగుచరణపల్లవములు ఆ। మీఁదటనఖసౌష్ఠవములజిగిఁ । బ్రోదియిడు తొడలచందము రామునిపాదపద్మములయందనుగని, యాదానవిమదనాశుగము లచే, నదరిచెదరి దనుజారితోఁబలికె. విన. 1

ఎవ్వరుమీరువేమి మీపేరు, లివ్వనికిట్టేలనే తెంచినారు

ఎవ్వరికిని మూపలి చెలువారు । జవ్వని యెవ్వతె, నిన్ను వేమారు।
బువ్వవిల్లు కేళిఁ గలయఁగఁ, బూనినాను బాలి నన్నేలుము। నవ్వు
గావనఘ నా పేరు శూర్పణఖ యంద్రు రావణునకుఁ జెల్లెలి। నివ్వా
ర్తకతఁడు ముదము చేఁగడు, నివ్వాటిల్లు ఖరదూషణాదులు నిన్ను
గొల్తురరి భీషణా యనిన। నవ్వుచు సీత విన, గ రాముఁడనియె, నవ
నితకు భయ హితవులాడవు గాను. విన.

మనుకులుఁడను రా, మాభిధానుఁడను, వినుదశరథవిభు
తనయుఁడ నతఁడను। పనిటవచ్చితి మదనుజుఁడ విగోకనుఁ, గొను
మీ పతి నే, ననలసాక్షిగాను। ఘనతఁ బెండ్లియాడినాను, గనుక
దీనితో, డిఁబ్బా పోటికి, మొనసి నీవు రో, పు దు వె సౌమిత్రి, నెన
యుమునినఁ, జని వేఁడివనతఁ, డని యొలలన, ననుఁగూడిననీ, పుడు
దాసివవుట నిజ, మన రాముని, యొద్ది కేగియది ఘనాకృతిఁ, గనలి
సీతపైఁ జన లక్ష్మణుఁడపి గొని ముక్కుఁ జెవులఁ, గోసెరక్కసికి. వి.

అఱచుచుఁ బారి, యనిఖరునిఁ జేరి, మొరవెట్టసురారి
భూరిరణ ఖేరి, పరఁగఁగదలి, శూర్పణఖ చేదారి, నెతెఁగి బలములరి,
ముడిన డచెమీరి, పరులు వచ్చుటగని యనుజుని, ధరణిజనుం దో
డొక్కని, యగ్గిరిగుహ, కరుగఁ బనిచి రాఘవుఁడు ధనుశ్శర, వర
కరుఁడై బలువీరుల దార్కొనె, ఖరదూషణత్రి, శిరులు దాఁకిరి,
హరిపైజను నేనుఁగులసా, హరిమెఱయ సేన, నొకబగలునఁ దెగ,
నరికి నారాయ, ణాస్త్రమున రాముఁ డరుల దొరలతలల, దొర
లనేసె నవనిపై. విన. 4

తమ్ముఁడు వచ్చి సీతను వోడి తెచ్చి యమ్మెఱుఁ న న్నసా,
హాసము మెచ్చి, నెమ్మినుండెను సు, ఖమ్మున హెచ్చి యమ్ము విర
శక్కసి, యటులంకఁ జొచ్చి, పమ్మి రావణు చరణమ్ములఁ బడి, వగవ

నతఁడు కరుణ జెలియలిఁగౌఁగిట, గ్రమ్మియిదేమన రామలక్ష్మ
ణులు, కాంతారసీమ మెలఁగ రామునికలికిచెలుఁపలరిచెలఁగగానీ
కిమ్మన నన్నిటుజేసిరినీ, తమ్ము, లిందుకై పోలసిరియనిన, కొమ్మ
మూరార్చిర, తోఁవిభుఁడురాముని నిమ్మహి శేషగిరీశునిగాఁ
దలఁచె. విన. 5

6. ఫరజురాగము - అటతాళము.

పల్లవి.—ఇంతిచెంగల్వ, బంతిచెలువలమేల్, బంతిగుణముల,
దొంతివినవే.

అనుపల్లవి —శ్రీకాంతుఁడుగాకున్న ఖరదూషణాదులనా, వంత
లోనఁ జంప, నెంతవారునరులని చింతించిదశకంఠుఁడసురుల,
శిక్షింపఁ జక్రియినకులమున, వంతుకెక్కజనించె శ్రీరా,
మాఖ్య బ్రహ్మాదినుతుఁడై యనె యింతి.

వినఁగానిమ్ము శ్రీ, హరిచేతఁబోలిసితె, మానుగవైకుంఠ,
మందిరమేలుదు, నేనతనిగెలిచితి, నేనిరాక్షసరాజ్య, మీనేల
గలదనుక యేలుదుననితలఁచి, భానునిభ మగురథమెక్కివిధి,
పూనిక్రేపదుర్మతివై, రానుగత హృదయుఁడై చనియెను
రావణుఁడుమారీచునింటికి. నింతి. 1

వచ్చినదను జేకుఁ, జెచ్చెరఁబూజించి, వచ్చినపనిదెలుప,
వలెనన్నమారీచు, మచ్చికజేసిరావణుఁడు, బలికెరాముఁడు,
హెచ్చికానకుదశర, థేశుఁడు బంపఁగ, వచ్చిమునులకు నెల్ల
నభయంబిచ్చి మనఖరదూషణాదుల, ద్రచ్చినాఁడటరాముని
సతిని, దెచ్చియేలుదుననతఁడనియె. నింతి. 2

రాముఁడు నరుఁడని, రావణతలచేవు, శ్రీమహావిష్ణువు,
సీతామహాలక్ష్మి, మీమేనుబూనినాఁ, డిచటనినుబోరిగొన,

నామహాత్మునిచెనకు, టదియేమృత్యువువినుమి। శ్వామిత్రుక్రతు
వునసుబాహాని, జంపిరఘుపతి నన్నుశరమున। నీమహోదధి
పై చెబ్రదికితి, నేమిసుకృతముకతనయో యనె. నింతి. 3

హరినన్నుబోలియింప, నపతరించినట్లయితె। వెఱచితే
జంపక, విడుచునాలేలెమ్ము। మెఱసినీవ్రమాయా, మృగమై
రాఘవులస। త్వరముగభ్రమింపు, ధరణిజనే దెత్తు। మరు
మాటలాడనినుజంపుదు, మారీచయనిరావణుండన। వెఱచి
హరిచేఁ దెగినమోక్షము, వీనిచేఁబడనేలనికదలె. నింతి. 4

పదియాఱువన్నియ, బంగారువలెఁదనువు। పాదలమే
నిపై వెండి, పువ్వులవలెచుక్కలు, గుదిగొనమణిరుచులఁ, గొమ
రారుకొమ్ములు। కొదమరత్నము లనఁగా, గొరిసెలుదనరఁగ।
నుదుటనీలములవలెఁగన్లవ, యొప్పమారీచుండు లేడియై, కదిలి
శేషగిరీశుఁడగురా, ఘవుఁడున్నపంచవటి, జేరెను ఇంతి. 5

7. నాయకిరాగము - ఆదితాళము.

పల్లవి —దీనభక్తజనసౌఖ్యదాయకి, ప్రాణనాయకి వినవే.

అను.—ఆభానుకులుఁడువ కాంతమునసీత, తోనిటులనెరావణా
సురుఁడిదెనిను గొని, పోనడుగుదెంచెనీవంతర్హిత, వై నీదగు
ఛాయామాత్రమునిలు, మిానసువహ్నాంతమునందు పొంద,
గానీకగునననట్లనిల్చెసతి. దీన.

చెలఁగుకపట మృగముఁజూచిమాయా, సీత దీనిఁగొని
తెమ్మనినశౌరి, విలునమ్ములుఁగొనిచనుచుజానకిని, గొలిచియుండు
సౌమిత్రి నేనీలేడి, సలలితముమిాఱఁ దెత్తుననిన ల, క్ష్మణుఁడిది
మారీచుఁడుచేయుపో, కలువలదీకార్యము బూనఁగాన, గారి
స్తుతయన నిల్వకేగెహరి. దీన. 1

సర్వపూర్ణుఁడయ్యునచలుఁడయ్యును, సాక్షియయ్యులో
కానుసారియై, పర్విడిమాయామృగము వెంటఁదగిలె, భక్తపోష
ణుండనెడినుడివి విదితముగా, నుర్వీతనూజకోరికదీర్పఁగ, నుద్దం
డాటవిరఘువీరుఁడుచని, దుర్వారామర్షణుఁడై మృగంబు, నుర్విం
బడనేసెనిశితాస్త్రమున దీన. 2

త్రుళ్లడంగికపటరూపు చెడిమా, రీచుఁడొరలు చోహా
లక్ష్మణా, చెల్లరేనన్ను బ్రోవుమనిచక్రి, చీరినటులదోచనార్తరవ
మునవిలపై, ద్రెళ్లెచుమహీశసన్నిధిచేము, క్కింజెందెనచటనా
ర్తధ్వనివిని, తల్లడపడిభూమిజ రాముఁడాప, దంబొందెను జను
లక్ష్మణాయనెనుః దీన. 3

మూఁడుజగములనికిదోడరినసురా, ముఁదు భయార్తుఁ
డౌనె, చెలియ తెలియక, నాఁడితివనుమఁడినియతివసుజను
లాడరానిమాటలాడనాతండదివినఁ, గూడకహారీయనుచునన్న
చనిన, జాడంజనరావణుఁడిష్టము, చేకూడెననుచుఁజేరెనువహాని
యని, గూఢాత్మాకృతియైధరాసుతను. దీన. 4

పూజజేసిసీత పలికె, మహా, పురుషనిలుము మత్పతి
వచ్చుదనుక, నా, జనకజగనిమీరెవరుదెలుపు, నాతియనినన
యోధ్యాధిపతియగుదశరథ, రాజకోడలనురామునిభార్యను,
లక్ష్మణుఁడనుతమ్ముఁడుదానునువని, రాజీవాక్షుఁడుపదునాలుగు
వత్సరంబుల్ నిలజనకాజ్ఞవచ్చెననె. దీన. 5

విన్నవిందునన, రావణుఁడనా, నెలవులంకదనుజవిభుఁడ
జగముల, నన్నిటినిగెలిచి, నాను ననుబొందు నరునిపొందునీ
కెందుకనవినిభయంబు, నన్నేలత యోరిఖలుఁడనినురాముఁ

దస్త్రాహతుఁజేయుననక రావణుఁ, డెన్నికఁబడితల, లిరువదిక
రంబు, లిమ్మైతగరథమందుసీతనిడె. దీన. 6

అలఘుగతినిబోవ శేషగిరినిల, యాహరిరామలక్ష్మణా
యనుచుఁ, గలికివిలపింపవినిజటాయువది దెలిసివచ్చిరణమొనర్చి
కూలెను, గిరివలెఁ, గులుకుచుదశాస్యుఁడరుగగిరినైదు, గురు
కపులనుగవితోడవుల్ముడియిడి। చెలిపై చెనచటలంకాపురంబుఁ
జేరియశోకవనిసతినినిలిపె. దీన. 7

8. లలితపంచమిరాగము - ఆదితాళము.

పల్లవి.—ఓవనితామణిరో వినవే.

అను—వేవచ్చులక్ష్మణుని, వీక్షించిహరిమది నొకటిదలఁచె. నో.

నేసాక్షినాదునైన। నీజగముమాయామోహ।వ్యాసంగ
మొందఁజేతు, ననియుంచి।హాసౌమిత్రి హాసీత నచటడించివత్తురా
తప్పు, జేసితివింకనేమి, సేతుననిరాముఁగనియతఁడుపలికె. నో.

ఆర్తనాదమువిని, యవనిజనన్నుబొమ్మన్న। నార్తరక్షకుఁ
డతని కడలకుమనిన। నార్తిచేవినరానిదు,ర్వార్తలాడనీమార్గా
ను, వర్తినైవచ్చితినన్ను మన్నింపవేమోడయానిధీయనెను. ఓ.

ఆమీఁదఁబర్ణశాల, కరిగిసీతలేకున్న। రామచంద్రుఁడు
శోకవా, రాన్నిధిమునింగి। తామహాశూరుఁడయ్యుని, ర్దళిత
దుఃఖరాశియయ్యెఁ। బాదురులకుఁజూడఁ జింతా, పరవశుఁడై
వెట్లువిలపింపఁదొడఁగె. నోవని. 3

హాపూర్ణచంద్రానన, హాచకోరాక్షియింత। కోపమా
నాతోఁబలుక, కున్నావేమి। ఓపరమసాధ్వియింకనేనెట్లోర్తు
నిమిషమొకయుగమాయెఁ। బాపపుదైవమింతపగవాఁడౌటె
ఱుఁగననివనితను వెదకె. నోవని. 4

వెతకుచు రాగా హత, పక్షుఁడై పడియున్న । పతగేంద్రుఁ గని లక్ష్మణా, పరికించితే । అతివ నీతఁడు మ్రింగి, హతుఁడైనట్లు న్నాఁడు వీని । ధృతిచేఁ జంపుదు, విలునమ్ములు, దెమ్మనిన రామునే జటాయువుననె. నోవని. 5

హరిహరియని డాయఁబోయి, యతనిచే దద్వ్యథ మెల్ల । వెఱఁగి పక్షిరాజున్నై, కరమున నిమిరి । పరగఁ బోధించిన రామా, హరి పరమాత్ముఁడవు నిన్ను । కరమర్థిఁ జూచితి ముక్తి, గంటినని ప్రాణముల్విడిచె నతఁడు. ఓవని. 6

చితిఁ జేర్చి పులుఁగు మేను, శిఖిచే దహించె నంత । ధృత శంఖచక్ర గదాబ్జా, న్వితుఁడై హితుఁడై । నతుఁడై రుచిరతనుఁడై వరవిమా, నారూఢుఁడై జటాయు । వతిభక్తి శేషాచలపతియౌ రామునినుతియించఁ దొడఁగె. ఓవని. 7

9. జటాయుకృత శ్రీరామ స్తవము.

చూర్ణిక.

శ్రీమదగణితగుణ మణిగణాలంకృత రుచిరచిరతర శుభ స్వరూపం, సకలజనభయావహమహదజ్ఞానజనితకలికలుషాంధ తామిస్రనివారకభవతారకదీపం, అనుపమాద్భుతమహత్ప్రతాపం, హతదీనజనతామనస్తాపం, కరధృతవిదితామోఘశర చాపం, జగదుదయస్థితిసంహారావిర్భావతిరోధానాదిమహామా యావినోదనిదానం, అంగీకృతరంగన్మంగళాభంగతుంబురునార దసంగీతవీణామృదుగానం, భూతభవిష్యద్వర్తమానకాలత్ర యాబాధ్యమానం, అసమానం । అక్షీణకటాక్షవీక్షణరక్షిత దాక్షాయణీప్రముఖనిఖిలభక్తజనసమూహం, నిర్దళితసకలసం దేహం, దుర్వారోర్వీభరణహరణ నిర్వహరణచరణలీలామాన

వదేహం, నిరీహం, శ్రీమత్కరుణావలోకనమాత్రక్షపితఫాలాక్షచతుర్ముఖాదిసర్వసుపర్వాఖర్వఖేదం, నిరంతరామనస్కసమాధిపరిపూర్ణపరమయోగీంద్రహృదయ సరసీరుహకర్ణికోపరిస్థిత వితతజగత్పవిత్రీకృతాద్భుతప్రభావ భాసురవియన్నదీజనక విభవాభిశోభిత కిసలయమృదుపాదం, సమస్తజనానుమోదం, నతజనసంతతసకలకల్యాణగుణసంపాదం । దళత్పుండరీకపత్రజైత్రవిపులతరమనోహరవిలోచనం, శిలామయమానియోషాఘుర్షణ దోషవిమోచనం, యాచితవైరోచనం । కుముదబాంధవ కిరీటప్రచండకోదండ ఖండనోద్దండ దోర్దండసముద్దామం, దేవతాసార్వభౌమం, రవికులపయఃపారావార పరిపూర్ణసోమం, గర్వితపూర్వగీర్వాణవాహినీసందోహకఠినకంఠలుంఠనగళచ్ఛోణితారుణిత సహస్రకర సహస్రకోటిప్రభాభాసమాన మహాభూతభయంకరసుదర్శనాభిధానావక్ర చక్రాయుధాభిరామం, మారీచసుబాహువిరామం, హారహీరనీహారకర్పూరసుధాసారడిండీరశరన్నీరద శారదానారదపూర్ణిమాచంద్రచంద్రికాధిక్కారదశదిగ్వ్యాపితధవళయశోధామం, శ్రీరామం । జననమరణాదిఘోరసంసారమహాగహనదావదహనాయమాన సకలజగజ్జేగీయమానపావననామధేయం, సూరిజనభాగవిధేయం, ఇంద్రనీలమణిప్రతీకాశాతిస్ఫుటసుందరకాయం । రమాకాంతాకుచకుట్మలతటిచర్చితపటీరకుంకుమసంకుమద మిళచ్చందనపంకముద్రితశోభనవిశాలవక్షసం, హత ఖరదూషణాదిరాక్షసం । రూక్షేక్షాశిక్షితవిపక్షం, ప్రపన్నావనదీక్షం । పరధనపరదారావిముఖమునిజనసేవ్యం, దుష్టజనదుర్విభావ్యం, ప్రణవైకసంస్తవ్యం, శ్రుతిశిరోవీధికాశ్రావ్యం । విలూనదంభాభిమాన

నానాభువనసంస్తూయమానమానవవపుర్నిర్మాణా సమానమానససరోవర మహోర్మిహారుద్గతసముత్తుంగాఖండానందవీచీపరంపరాళీలాడోలాందోళితచిన్మయరాజహంసం, రాజకులావతంసంస్మితమనోజ్ఞాననేందుమండలం, రత్నప్రభాచకచ్చకితచామీకరచారుకిరీటకుండలం, పోషితాఖండలం । గుణత్రయశక్తిత్రయమూర్తిత్రయానువృత్తం, కరుణామయచిత్తం । పనసామ్రకదలీక్రముకఖర్జూరజంబునింబజంబీరపున్నాగచంపక మధూకవకుళాశోకతమాలసాలరసాలాది కోరకితపుష్పితఫలితలలిత మహామహీరుహారాజీవిరాజిత రత్నచ్ఛవిచ్ఛటాలంకృత సానుప్రదేశసంతతసముత్పతన్నిర్ఝరాకలిత ప్రశస్తసమస్తవిలాసోల్లసిత శేషాచలశిఖరమధ్యసువర్ణప్రాసాదవిహారణశీలం, తోషితాశేషభూపాలం । సురాసురయక్షరక్షోరగ గరుడగంధర్వసిద్ధసాధ్యకిన్నరకింపురుషవిద్యాధర చారణాప్సరోబృందరచితబహువందనం, భక్తజనచందనం, రఘునందనం, త్వాం భజామి త్వాం భజామి.

10. శహాన - అటతాళము.

పల్లవి.—కోరికూరిమిమీరికౌమారిక । రారిచరితము వినవే.

అను.—శ్రీరాముఁడుజటాయువుభక్తికిమెచ్చి । శ్రీమీఱఁగఁగై
వల్యమిచ్చియావలజని హెచ్చి కోరి.

సానుజుఁడై సీతనరయుచు రాముఁడు, జనిఘోరాకారుఁడైనరక్కసునిఁజూచి । మానధనుఁడౌలక్ష్మణునితోడఁ బలికెను, వీనిబాహువులలోన నిప్పుడు మనము । పూనిచిక్కితిమికన్నులు గాళ్లుఁదలలేదు, వీనికినని తెగువతోన రాఘవులిరువురు । వాని

యోజనదీర్ఘబాహుద్వయముఁ దెగనఱికినఁగబంధుఁడు । దాని
కద్భుతమంది మీరెవ రేనెఱుఁగననఁజక్రి పలికెను. కోరి. 1

దశరథసూనులము రామలక్ష్మణులము, తండ్రియాజ్ఞ
వనమునసీతతోడ । వసియించియుండుమము వంచించియొవఁ
డో నా, వామాత్మఁగొనిచనెను, వెదకుచువచ్చి। వెసనిన్నుఁగంటి
నీవెవఁడనినగంధర్వ, విభుఁడజునివరమునను జిరజీవినై । కొసరి
యష్టావక్రమునిగనుఁ, గొనినగిననసురవగుమనిత । పసిశపించె
విమోచనముఁరఘుపతి సేయున నెనుదైత్యుఁడు. కోరి. 2

దనుజతనువుగాల్చి మెఱఁగింతు సీతావృత్తాంత, మన
నన్నిట్లుసేయఁయరుదరుడిది । యననసురాకృతివిడిచి దివ్యగంధ
ర్వుఁడై , వినుతించెహరినీమాయ మానవాకాయ । మనఘదు
ష్టనిగ్రహార్థముబూనితివిపరమాత్ముఁడవుదైవరాయ,సన్మునిగేయ।
మనోవాగగోచరుఁడవనా, దినిధనుఁడవఖిలసాక్షివిచి, ద్ఘనానంద
మయుఁడవు । రఘునందన వందనములుచేకొనుమనె కోరి. 3

రూపరహితుఁడవయ్యు రెండురూపములుగల, వోపర
మపురుషనీకు, స్థూలసూక్ష్మముల । ప్రాపునజగములు గలుగు
వెలయునడఁగు నీపాదమానపరాకు, హిరణ్యగర్భ । యేపున
సూక్ష్మమయి విరాట్టనువుస్థూలమై, దీపించెనదిమాకుఁ, జెలి
యుమును లలమట । కోపిధ్యానము సేయఁగ విరాట్పురుషుఁ
డన ధారణాశ్రయుఁడై । చేపట్టిరామునితనువె సుమ్మఖిలజగ
ములుననెఁ గబంధుఁడు. కోరి. 4

వానిజ్ఞానముమెచ్చి వరదుఁడుబలికెను వరమహాయోపా
వనస్తనమునుడివినవినిన । గాని,వారికిసిరులుఁ గలుగుదురితము
దొలఁగుఁగలుఁగ దెన్నఁడు భయమని సెలవియ్యఁ । గానెరావణుఁ

డనురా, కనుఁడు సీతను లంక, లోనుంచినాఁ డీదినము, శబరి
వద్దకుఁ జనుఁ, డానెలఁత చేసకలమును వినఁ, గానగునను చుఁగిన్న
రుఁడు జనె, భానుకులమౌళి శేషాచల, పతిమతంగాశ్రమము
జేరెను. కోరి.

11. మాంజిరాగము - ఆదితాళము.

పల్లవి — హితమతిసతీ పార్వతీ యీ, చరితము వినవే.

అను. — రతిపతిశతాధికరుచి, రాంగులౌ రామలక్ష్మణుల, నతి
వేడ్కఁ జనియూనం, దార్ద్రి దేలి శబరి యెదుర్కొనెను. హిత.

పదయుగళికి మ్రొక్కి, పాద్య మొసంగి, తదంబుకణా
ర్ద్రీసదమలసర్వాంగి, యై హరిదర్శన, ముదితవిలోచనజితసా
రంగియై, రాఘవులను స, న్మృదుఫలగంధమాల్యములఁ, దృ
ప్తులఁ జేసి హృదయముల, ముద మొదవఁ బలికెను రామునితో
శబరి కరఘటితాంజలియగుచు హిత. 1

నినుగని ధన్యనై తనరితి ఖలుల, దునుమఁగ మునులను
మేఁగదశర, థునిసుతుఁడై నారా, యణుఁడు జనియించు । నని నా
గురుఁడు సువ్రతుఁ, డై దెల్పెను మతంగ । మునియది నేఁడు నిజ
మాయె శరణు శరణు దైవరాయా । వనితను హీనకులజను, నిను
దెలియఁజాలనన రాముఁడు బలికె హిత. 2

కులనామాశ్రమా, దులు హేతువులు గావ, బలనను దె
లియఁగ, భక్తియొకటి వినా యజన దానతపోమంత్ర, ములు భ
క్తిహీనములైనవి, ఫలములు గనుక, దెలిపెద భక్తిమార్గము,
సులభమగు నపవర్గము, తొలుత సత్సంగతి యౌ, వలమత్కథాలా
పగుణరతులనెను. హిత. 3

ననుఁగొనియాడుటయు, ఘనగురుసేవయు, మనియ
మాదులను, ననుబూఁజించుట, ననుభజించినవారలను, గని
సంభావించుట సకలభూతముల, ననుగాఁగనిశమదమముల, నెన
యుటవిమల చిత్తముల, ననువివరించుటయునివినవవిధభక్తు, లని
తిరుగాహారిబలికె హిత. 4

భావముసజ్జన, సేవనువిమలమైనది నీకు, గావుననను
జూడఁ, గాఁగలిగెనిఁకజానకితెలుఁగు, వేవేగమెజాడగాఁదెలుపు
ముపసతిని, రావణుఁడెత్తుకొనివేగ, లంకకుఁజనెమహాభాగా, దే
వాదిదేవనీకుఁదెలియని, దిగలదేయనుచుఁజెలిపలికె హిత. 5

పంపానామసరో, వరతటిబుశ్యమూకాద్రిపైఁ, బెంపున
సుగ్రీవుఁడున్నాఁ, డతనిసఖ్యము చేయుఁడింపుననతఁడుదోడ్ప, డు
వని తెలిపి శబరి, తెంపుననచటఁజితిఁజేర్చి, దేహముచిచ్చుతోఁ
గూర్చి, సొంపునశ్రీవిభునిదలఁ, చుచుదనువెడసిపరమపదమున
కరిగె. హిత. 6

ఈరఘువరస్తవము, నెవరుబఠించిన వినిన, వారుకోరిన
కోర్కెలనిచ్చు శేషాచలేశుఁడుకృపను, ఘోరదురితములనుబు,
చ్చునిదిజయా, కరముసూరిజనానందకరము, దారిద్ర్యసంకట
హరము, ఆరణ్యకాండము శ్రీమీరసుబ్రహ్మణ్యకవి తెనిఁగించె।
హిత. 7

శ్రీమదధ్యాత్మ రామాయణ కీర్తనలు

ఆరణ్యకాండము సంపూర్ణము.

శ్రీ ర స్తు.

శ్రీమదధ్యాత్మరామాయణకీర్తనలు.

కి ష్కిం ధా కాం డ ము.

---

1. మారువరాగము - ఝంపతాళము.

పల్లవి.—శ్రీహిమాచల వరసుతాయీకథన, మాహితమతివై వినవే.

అను —మోహనాబ్జోత్పలా, మోదయుతమైవిమల, మైహంస చక్రవా, కాదివిహగ కులశో, లాహలమై, పనసామ్రవకుళ కదళితరునలతతీరమైతగు పంపాతటినిడాసి, సాహసవిక్రమ కళాకు, శలులగు రాఘవులు, స్నానపానములు జేసి, శ్రమము బాసియలరిరి. శ్రీహి.

వరబుశ్యమూకాద్రి, సరణిఁదప్పకనడచు, వారిశరచాప ధరుల, నృపవరుల, నురుజటావల్కలాం, బరులఁజూచి, వెర గొంద సుగ్రీవుఁడరులనితలఁచిమంత్రి, వరుఁడైనహనుమంతు, వారినెఱుఁగఁగఁబనుప, నెఱవడుగై చనిమారుతి రామునియుం తృలు, శిరమునోఁక నతుఁడై జగదుదయ, స్థితిలయ, కరణశీలు లై పురాణ, పురుషులైతనరు, నరనారాయణులో గాకమీరె, వరని యడిగెను. 1

వినులక్ష్మణాయితని, వినుతవాక్పటిమంబు, ఘనశబ్దశాస్త్ర మతమై, శ్రుతిహితమై, తనకెనసిహారివటువు, నతిమైత్రితోఁ గని నే, దాశరథిని ననురాముఁడందురు నా, యనుజుఁడీతఁడు,

లక్ష్మణాఖ్యుఁడు సీతయనునా, వనితయు నేను నితఁడు నడవుల
చరించమ, జనకుశాసన, మునవచ్చి పంచవటినుండ, దనుజుఁ
డెవఁడొకన్మోఱఁగి సీతనెత్తుకచనె, దానివెదకెదము నీవెవరో
దెలుపుమనె రాముఁడు. శ్రీహ. 2

వానరేంద్రుఁడుసుగ్రీ, వాఖ్యుఁడీగిరినమాత్యులుఁ, దా
నున్నారువాలికి, భయపడిను, హానుభావానను మీపాలికిఁ,
బంపె। నేనుసుగ్రీవుమంత్రిని, వాయుసుతుఁడ హను।మానా
హ్వాయుఁడసూర్య, సూనునకుమీకుఁజెలిమి। మానితముగఁ
జేసెదననుటకురాఘవులు నను, మతింప వారిఁదన మూఁపుపైనిడి
తెచ్చి। భానుజుకెఱుఁగసేయఁజెలంగి రామునిపాద, పద్మముల
కెఱిగితరుశాఖపీఠమిడియెనతఁడు. శ్రీహ. 3

రామాభిగమనంబు, సౌమిత్రిచేఁబ్లవగ, రాజువినిరిపువి
హాలా, వగవేల। భూమిసుతజాడ, యేలీల, నైనందెత్తు। స్వామి
యొకదనుజుఁడొకసతినెత్తుకొనిపోవ, భామమైతోడవులిటు, పా
ఱవైచెననియియ్య। రాముఁడుఁగనిసీతాహా, యనివిలాపింపఁ
బామరునిరీతిదైన్య, పడఁదగదనిరవిజుఁ। డామహామహునిదెలిపి
యగ్నిసాక్షికముగఁ బ్రామాణికములుచేసికొనిరి సఖ్యమునకై.
శ్రీహ. 4

మయసుతుఁడుమాయావి, వాలితోనని బెనఁగిపురిలోడి
యసురతోలఁగి, గుహఁజొరని। ర్భయుఁడై ఘానితోలి, చెలఁ
గియచట, దయచేనన్నునిచి పోయితానెలకురాకున్న। లయ
మాయెనన్నయనితలఁచి, గుహన్శిలద్రోచి। భయమునజని
యదిదెల్పగసచివుల్ ననుఁగపి, పతినిజేసిరరిఁబోరిగొని మాయ

ష్ణవచ్చి । ప్రియను రాజ్యమును గొని నను దరిమిన శేషగిరీశ నేనది మొదల్, ఇచటనునికియ నెనినజుండు. శ్రీహి. 5

2. కళ్యాణిరాగము - అటతాళము.

పల్లవి.—తగవినవే యీచరిత్ర దళ, త్కంజదళమంజులనేత్రా।
నగవిభేదన మణినిచయకాంతిస్ఫుట, సుగాత్రనుతిపాత్రా.

అనుపల్లవి.—వగబొగలురవిజుఁగనిహరినీ, పగతుఁడుని మెదనన బలాధికుఁడగు వాలిగెలువనెట్లగునని, యతఁడన్న బల మెన్నఁ గడఁగెను. తగవిన.

దుందుభియనెడిదనుజుఁ డాహవ, దోహలతమహిషరూపుఁ । జెందివాలినిదొడరగొమ్ముల, సందెడలఁజీల్చి యతఁడేపు। మ్రందించి కాలందన్నినత, ద్రక్తమీగిరినెఱయవాలిని । ఇందు రాఁదలపగులునని శపి, యించెను మతంగుఁడనెగపిపతి తగ. 1

అది మొదలిచటనుందునభయత, ననఘదుందుభిశిరంబు, అదేయోజనముజిమ్మినవాలి, ననిగెలుతువనవినిముదంబు, గదుర పదియోజనాల్ జిమ్మినఁ గనిసప్తతాళపత్రములత, గదమియొకపరిగోయునటులవి, చిదుముమనహరినగి విలుకొనియె. తగవిన. 2

శరమొకటి శ్రీరాముఁడేసిన, సప్తసాలములఁద్రుంచి। గిరిధరాతలరసాతల, నెఱఁగిపొదిజేరెనదిగాంచి । తరుచరాధిపుఁడు రామునిపా, దములకలరుచుమ్రొక్కి శరణని । చరాచరమూల మైనపరా, త్పరవస్తువనిపొగడఁదొడఁగెను తగవిన. 3

నాపూర్వపుణ్యఫలముజగ, న్నాథనినుఁగనుట నేఁడు, ప్రాపనితలంత్రునినుసంసా, రనివృత్తికై ఘనులుజూడు । శ్రీపతిసతి

సుతధనములకాం, క్షించిబుద్బుదసమంబనినీ । ప్రాపువెన్నిధివేద
కబ్బిన, పగిదినేఁగంటిననెనినజూడుము. తగవిన. 4

క్షణమైనఁడునీయందు మదిని, కృపలముగానుంచువాని ।
ఘనమోహలతసమూలముఁదెగు, నినుదాసదాసుయనువాని ।
వినుతించ బ్రహ్మహత్యాశత, మణఁగునిఖిలబ్రహ్మామునితో । చెన
టంచుఁగౌఁగలించెనుశ్రీ, శేషగిరిపతినిసుగ్రీవుఁడు. తగవిన. 5

3. రేగుప్తిరాగము - ఆదితాళము.

పల్లవి.—గరుడగమను సచ్చరిత్రమువినవే, గౌరిసుకుమారీ.

అనుపల్లవి—సురుచిరాలింగనముఁజేఁ బరిహృత, గురుకలుషుఁ
డైతపసుసుగ్రీవుని, వరదయాదృష్టిఁగని చిఱునగవున, వదన
శశిశృంగార, శ్రీమీఱఁ బరతత్త్వమెఱిఁగిపలికితివౌనను ప్రా
కృతు లెఱుఁగక రఘుకులుఁడంద్రు । కరిటులనుమాయచేత
మోహితులుఁ, గాఁజేతుననిపల్కె శ్రీపతి గరుడ.

లేలెమ్మికవాలితోననికిఁజను, కిలుగురు తెఱఁగిరిప్రుఁ
ద్రుంతునని । మేలుగహరిపల్కసకిష్కింధకు, నిఃహిరతనయుఁ
డరిగి, కెరలుచు । చాలిసింహనాదము జేసినరిపు, శబ్దము విని
రోషారుణనేత్రుఁడై । వాలిరానతసియురమినజూఁడరిచె, కేల
బోడిచెవాలియమునిబోలి । వ్రాలుచుసోలుచు నొకరినొకరేచి,
జాలప్రొద్దుబోరాడి వాలిచే। దూలిరుధిరములుగ్రక్కుచుఁజని
హరి, తోసనియె గపిరాజుతోడిబడి. గరు. 1

రామానను జంపింపఁగఁదలఁచితి, వోమాయన్నచేసటు
లైనానీవే। సామీనను బొరిగొనుమనిపొగలిన, రాముఁడు
కడువగచి, నేనుసఖా।యేమిసేతు మీరిద్దఱొకరూప, మైమెఱ
యుటనేయక తడసితినని, సౌమిత్రి గని యితనికొకగుఱితిడి

యీమాటుబంపు మాయననతఁడనుపమ । హేమపుష్పమాలిక
యొసఁగిపనుప, ధామనిధిసుతుఁడరిగి వాలిఁబిలువ । నేమిచోద్య
మనియాజికతఁడుబో, గా మగనితోఁ దారపలికెను. గరు. 2

పోవలదుమహాత్మా ప్రాపులేకితఁడు, పోరికితిరిగివచ్చునా
యననగివాలి । నేవీరుఁడనైపో కునికితగదు, వేవేలువచ్చినను నే
వెఱవ । వేవేగనతనిప్రాపుతోడ, జావనడిచివత్తుననినంగడు
చేవింటి రాముఁడడవులకువచ్చి, సీతఁగోల్పడి నేఁడరవిజానితోడ।
తావహ్నిసాక్షిగా మైత్రిజేసి, నేవాలినిజంపుదుసనినాఁడట ।
దేవదేవుఁడతని శరణమనిసుగ్రీవునిసచివుఁ జేయుమనెసతి. గరు.

రాముఁడు సాక్షాన్నారాయణుఁడై, బ్రహ్మాదిసురలు
ప్రార్థింపరఘుకుల । సోముఁడై జనించె రావణవధకు, నామహి
తునకౌరులుస్వజనులు। యేమి లేరబలపొమ్మనితమ్ముని, నెదిరిపోడు
వదరువు మరువుననుండి । రాముఁడైంద్ర బాణ మేయఁబడెను,
త్రామసుతుఁడు సోలిగిరిబోలి । మైమఱపుకొంతవడికిఁదెలిసిగుణ,
ధాముధృతజటాస్తోముకువలయ । శ్యామ లక్ష్మణకపీంద్రాభి
రాము, రామునిజూచివాలిపలికెను గరు. 4

నాచేనీకపకార మేమిదిన, నాథసుతునివలన నుపకార
మేమి । రాచనడక తెలియకచేసితివి, నీచతఁజంపవచ్చునాకో
యవై । కాచిపొంచియేసిన కీర్తియేమి, క్షత్రియుఁడవై తేనిన
న్నెదిర్చి చూచినయశమగుసీతకొఱకురవి, సుతుశరణములేమి,
రామస్వామీ। నాచతురతయెఱుఁగవు రావణుసాన్వయముతో
సీతతోనిటకుఁదెత్తుఁ। దోఁచదాయెదోసమాయెనికను, దుందుభి
వైరితోన్నృపుఁడనియె. గరు. 5

సకలధర్మపాలుఁడవై చరింతు, శాసింతువిలుకాఁడవై ఖ
లులవా । రక గూఁతురుగోడలుదోడబుట్టువు, భ్రాతృభార్య
బలుకసరియగు । నకటా నీవెఱుఁగక తమ్ముని సతి, నతిబలాత్కార
మునఁ బట్టిన పా । తకుని నిన్నుఁ జంపినఁ బాపము లే, దనిన వాలి స్రు
క్కి హరికి మ్రొక్కి । యిఁకఁ దప్పులు లేవు శ్రీపతి విజగ, దీశుఁడవని
తెలిసెనన శేషగిరి । నికేతనుఁడు శరము బెఱుక వాలియు, నిందర్య
మగు కైవల్యమొందెను. గరు. 6

4. ఘంటారాగము - ఆదితాళము.

పల్లవి — కోమలారుణ, పల్లవపాణి, కోరివిన వేళార్వాణి.

అను. — భీమసంగ్రామహతుఁడైనవాలి, జేర్కొనివానరుల్ శో
కించిరి. కోమ.

తోరముగా సో, గకనుల బాష్ప, ధారలు భోరున నొలుక,
తారహారములు రాలఁ కిష్కింధాపురి వెడలి నడుమళుక। తారవద
నవిజితరాకాతారాపతి నిజపతిని జేరి । వీరాధివీరానను బాసి
పోయి, తేరమణహా, హాయనియడలెను. కోమ. 1

రామా యే బాణమున నేసితో, నామగని నా బాణమునఁ ।
దామసింపక ననుజంపుమనుచుఁ, దరణిసుతుని గని, కోపమున ।
స్వామిదయ నఖిలము గల్గెనీ, కేమి సుఖమనుభవించుమని । భామా
మణి విలపింప, రాముఁడామగువసూ, రార్పఁగడఁగెను. 2

ఊరక నేలపా గలశోకమునకు, పేరైపోయిన తతికి। నారీ
నీపతి, జీవుఁడో యీయాశ, రీరమో నీమదికి। కోరి గుణభూతేంద్రియ
ములు, చేరికలిగె నదితనువుశే । రీరి నిత్యుఁడచలుఁడెవ్వరి, కీరీతి
వగ చెదవ నెనుహరి. కోమ. 3

అనఘతనువు దారువువలె జడముచి, దాత్మ జీవుఁడు నిత్యుఁ

డని । మొనసిపల్కితివీసుఖదుఃఖము లనుభవించువా రెవ్వరని।
వనితామణి యడుగ రాఘవుఁడు, వినియహంకారాద్యను బంధ
మోఘనసంసారముజీవునకుసుఖాసుఖములజ్ఞానములనె. కోమ. 4

బలుకోర్కులు గలవానికిరానివి, కలలోఁదోఁచు నెటు
లటులనె । చెలియనాద్యవిద్యాసంబంధముజీవికహంకృతియందు
ననె। తలపెసంసారమదియెబంధము శుద్ధస్ఫటికమున గెంపు। నిలు
వనెఱుపైనట్లు మతీంద్రియా కలననాత్మకు సంసృతియనె. కో.

జీవుఁడుమనోయుతుఁడై యదిబోవు, త్రోవబోవుచు జన్మ
మృతి । భావమొందుచుఁబుణ్యవశతనా, భక్తులసంగతిసుగతి।
త్రోవదెలిసిమహాదాదులకు, నేవేరా బ్రహ్మమనిదలఁచు । నీవు
పూర్వసుకృతమునను సేవించి ధన్యవైతివనె హరి. కోమ. 6

నాచేఁబలుకఁబడిన ఈవిధమా, లోచననేసి సన్మతివై ।
యేచి సుఖింపుమన, రాముని నుతి, యించెఁ దారకహితవై ।
ఆచక్రిమహిసుగ్రీవుని, కానందప్రదమయ్యెనతనిఁ।జూచి వాలికి
క్రియల్ సేయు, సూచించిపంచెశ్రీరామచంద్రుఁడు. కోమ. 7

తరణిజుఁడంగదపురస్సరుఁడై జ,ప్పరమున వాలితనువుంచి।
పరేతోర్వికేగిదహానాద్యపర, కరణీయములొనరించెఁ । పరమా
హ్లాదమున రామపద, సరోజాతములుగాంచి మ్రొక్కిన। హరి
వీరులకెల్ల దొరదినక, రాత్మజుఁడు మంత్రియంగదుండ నె.కోమ.

సిరియు రాజ్యము నీదె నినుసేవిం,చెద ననుసుగ్రీవుఁగని
హరి । యరయ నీవే నేను రాజ వగుమని, యానతీయ లక్ష్మ
ణుఁడుపురి । త్వరతోఁజేరి సుగ్రీవునకలరిపట్టముగట్టివర్ష ఋతు।
వరుగరమ్మనిచనియె శేషగిరీశుఁ, డగు శ్రీరామునియొద్దికి. కోమ.

౫. యమునరాగము - రూపకతాళము.

పల్లవి.—ఫణిశయనుని చరితము విను, దాక్షా । యణీభక్తజన
పరాయణి.

అను.—గుణనిధులౌ దాశరథులు ప్రవ, ర్షణాచలశిఖర స్థవిలస
త్ఫలసుమ, తరు । గణావృతమై బహువర్ణమృ, గవిహగసేవి
తమైమణిఘృతమైవర్షవాత సహమగునొకగుహానుండిరి. ఫణి.

శ్రీనివాసుఁడు నరాకృతిఁ జేకొనినాఁడని । మౌనివరులు
సురలు, కరమనురాగమున । మానితఖగమృగశరీరులై సేవింతురు,
పూనియనుదినము రాముని, యహోరాత్రుల । ధ్యానమానసి
కుఁడై లక్ష్మణుఁడే కాం, తముచవికసితముఖుఁడై తగురఘుపతిని
జేరి । భానునిభానీచేమునువిన్న బోధనేమఱచితిఁ, గానసుల
భమౌ క్రియాసంయోగము సెలవిమ్మనియెను ఫణి. 1

అనుజుఁడననుఁబూజించగ నంతము లేదైన । వినుసంక్షేప
ముగా, వినుపింతుగురుదయ । ననుపమమంత్రోపదేశమైధీమం
తుడు । మొనసిగురునిచేఁ బూజావిధి తెలిసితననుసభక్తికముగా
నారాధించి ప్రాత, స్స్నానాదికమగు నాహ్నికము । లొనర్చిశిలా
స్థాపనము జేసి, కృతసంకల్పుఁడై గంధకుసుమాదుల । నను ప్రతి
మాదిపూజసేయగవలెననె రాముఁడు. ఫణి. 2

నాసన్నిధి భక్తినేమియొసఁగిన నేనందు, ననె యలరుదు
చాలాభక్ష్యభోజ్యచందన । వాసోముఖ పూజాద్రవ్యములు
దెచ్చిసి, ద్ధాసనమున దేవునియెదుటఁ గూర్చుండి లీలాభాసుర
బహిరంతరమాతృకా, న్యాసంబులు గేశవాదికముమూర్తిపం
జర । న్యాసంబులు జేసి హృదబ్జరవివిమలజీవకళాధ్యాసియై
శిలాదులకుకలాసిద్ధిఁ జేయవలెననె రాముఁడు ఫణి. 3

హృదయావరణాది పూజలాగమవిధినొన, రించియర్ఘ్య
పాద్యాచమనమధుపర్కసదమలధూపదీప నైవేద్యనీరాజనాది,
విదితోపచారముల నర్చించవలెనన్నవిద్య। పొదలుచు నగ్ని
ప్రతిష్ఠాపనం, బుచేసి యగస్త్యోక్తమార్గమున హోమము వేల్చి
దహనుఁ దప్తసువర్ణసముగ, మణిభూషణుగవిష్ణు। పదస్థితుగా
బుధుల్ సదాభావింతురనెనుహరి. ఫణి. 4

బలిపార్షదులకునిడినమంత్రజ, పము జేసిచెలఁగివిడెమిచ్చి
నృత్యగీతవాద్యము। లలరగనాముందరస్వస్తివచనాదులు, సలిపి
నాప్రసాదము శిరసావహించిహెచ్చి। లలిదండమర్పించి కర
యుగళినాపాద, జలజంబులుస్పృశించితలనుంచి మహాసంసృతి,
వలన బ్రోవుమనియు ధ్యానమునుచేయునతఁడిహాపర, ములొం
దునని శేషగిరినిలయుఁడనుజన్మునకుఁదెలిపె. ఫణి. 5

6. పంతువరాళి - అటతాళము.

పల్లవి.—కలికియలరులమొలికిచిలుకల, కొలికివీనులసుధ జిలికి కథవినవే.

అనుపల్లవి.—చెలఁగిలక్ష్మణదేవుని దెలిపి ప్రాకృతునివలెమాయ। యలవడహాసీతా, యనినిద్రజెందఁడాయెనుహరి. కలికి.

అచటకిష్కింధాపురిలోహనుమంతుఁ, డతినీతిమంతుఁ
డగచరేంద్రుఁడగుసుగ్రీవునిచేరి రాజా। ప్రచురతధనరాజ్యములఁ
గొని, రామచంద్రు మహానుభావునిమఱచినావు। ఖచరపతి
సుతుఁడు తెగినగతిచెడక రాఘవునిజేరుము। విచికిత్సవలదనిన
విభుఁడు బిలుపింపుమనెగపులను. కలికి. 1

అంజనాసుతుఁడధిపునియాజ్ఞ వానరులరాఁబనిచినఖిల
దిక్కులు బిక్కటిల్లఁగపివీరులు। మంజుతరగిరినిభశరీరులు, మహా

యునాకసము భేదిల్లవచ్చిరంతఁ। గంజదళనేత్రుఁడై తగు కాకుత్
స్థకులుఁడచలమునమణి । పుంజసానుస్థితుఁడై పౌరలెపీతావిరవాః
త్రిచే. కలికి. 2

జానకీవాఃచంద్రముఖి, ప్రాణములునీమేననిలిచిన । వేన
న్ను బొసియించాకచల్లనైమా, మానవతినంటినీకరముల మఱి
నన్నుదాకుమీ రాకాసుధాకర। భానుసముఁడాయెఁజంద్రుఁడు,
పరికింపు లక్ష్మణాయిదివఱ। కేణాక్షి, దనుజు చేఁబడి, యెటు
లౌటయెఱుఁగ ననెరాముఁడు. కలికి. 3

స్త్రీసక్తుఁడై పానమదచేష్టనిటురాఁడుసు, గ్రీవునిద్రుంతు
నని రాఘవుఁడు దొడరననుబంపుతీ। వ్రాసిహతునిగఁజేతు నిన
సుతునని యనుజుఁ, డలుగ హరికడురాయిడిసేయఁదగ। వాసో
మిత్రినీవు చని వాలి, వలె జెడకుమనుమిఁకదడ। జేసినఁజెడు
ననిన దవ, శిఖికరణికపిపురికినతఁడరిగెను. కలికి. 4

విలుగుణధ్వనిచేయఁగ, విని యంగదుఁడువచ్చిమ్రొక్కిన,
వేగ మీఁదొరకుమారాక దెల్పుమనఁజని। కలఁగిపురివాఁకిట
నిలిచెలక్ష్మణుఁడు, కపిరాజాపరాకాయనసుగ్రీవుఁడు। దెలిసి
మారుతి నీవలుక, దీర్చి యాఘునుని దెమ్మనఁజని। వలగొనికినుక
వత్సలాను, జావలదని. తోడితెచ్చెను కలికి. 5

పతిపనుపదారాంగనచని, భయభక్తివినయ సంభ్రమ
ముల। నతిజేసికుశలమేబావా, కోపమేమిరా। అతిభీతుఁడై వారి
విభుఁడున, న్ననిచెమిముదేరరాదేవా యనిచెయిబట్టి సతియుం
తఃపురికితోడ్తేర నతనిగనుఁగొని కపి। పతిరుమాయుతుఁడై పా
న్పువనుండి యులికి, పడిలేచెవెఱపరివలె. కలికి. 6

మదలోల లోచనుఁడై, మలయు రవిసుతుఁ గనియలిగి

రా,మానుజుఁడువలికె సుగ్రీవాచేసినమేలు। పదటఁగలిపిరుమా
వధూరతి, పరవశతమఱచియున్నా వాకాని వాలిని । పదరి ప్రా
ణము, లుగొన్న శిత, ప్రదర మెదు రెదుర జూచుచునున్న
దనినరామకార్యము, నఘుయితఁడు మఱువఁడ నేఁబావని. కలికి.

వానరులనిదెచూడు డెబ్బదిరెండు వే, ల్వాలనుగూడుక,
భానుజుఁడు రాఁదలఁచినాఁడు అని పలికినపవ । మానసుతుచతు
రోక్తులగతా, మర్షతనున్నరా కొమరు వేఁడుకొని। భానుజుఁడు
పూని వందనముజేసిన, వానిఁగౌఁగిటనిడి యూర్మిళా । జాని
యాసీనుఁడయి సరసపూ, జలుగొనె సఖునిచే. కలికి. 8

రామదర్శనలాలసుఁడయిరథమెక్కె, లక్ష్మణకపీంద్రులు
రణభే । రీమృదంగములుఁబొదలఁగాఁగదలిపా, న్యామస్నిలాంగ
దనలాది । భూమిరుహాచరపతులు గు, ములుగొనికొల్వఁగాఁ।
జామరసి తాతపత్ర, సద్విభవయుతులై శేషగిరి । ధాముఁడయి
రఘుకులాబ్ధి సోముఁడగు, రాముఁవిభుఁ జేరిరి. కలికి. 9

7. కాంభోజిరాగము - అటతాళము.

పల్లవి.—రామాభిరామ గుణధామ, రామ కథాసుధామా,
ధురి సామాన్యమా.

అనుపల్లవి —రామునకనతిదూరమే తేరుడిగివచ్చి, సౌమిత్రిరవి,
సుతులు, జేసిరినతులు, స్వామికౌఁగిటనిడియర్హాపూ, జా
మాన్యుఁజేయ, హరిపతిహరి । వామభాగాసీనుఁడయిరఘు,
రామనృపయిటుజూడువచ్చెఁ। కామరూపులనగణితులఁగపు
లజితరిపులననె విను. రామా.

మేరుమందరహిమవ, త్పారియాత్రాదిగిరులఁ జేరియుం
డెడివీరులు, దేవాంశభవులు । భూరిశైలాకారులు, రణోదారు

లు, సారకరిబలులు, దశశతసహస్రాయుతులువి । స్తారవారణ
సత్త్వులు నిస్తులులు, చారుసౌవర్ణతనులమలశ । రీరులగణింగులు
వినీలా । కారులిదెగర్జలిడిపరువిడ కడఁగినీపనికి ప్రాణములీఁ,గోరి
నారిఁకవీరు మీయాజ్ఞావశులభిజ్ఞాయను. రామా. 1

గోనకోనిభల్లూక, కోట్లుగొల్వఁగఁదగునీ । గుణనిధిజాం
బవంతుఁ, డునితఁ డుపవన । తనయుఁడు హనుమంతుఁడు, నల
నీలతార । పనసగజగవయగ, వాక్షగంధమా । దనసుషేణదధి
ముఖులుకేసరిప్రముఖులు । వినుమితఁడు, శతబలిదశరథుఁడితఁ
డనఘవాలికొడుకంగదుఁడితఁ । డనుపమానబలాఢ్యులనుపని
గొనుమనిన, నినతనయునాలిం । గనముచేసిసమోదాశ్రులో
చనుఁడయిహరిబలికెఘనుఁడయి. రామా. 2

ధరణిజవెదకవా, నరులంబంపుమునీ, వెఱుఁగవాకా
ర్యసరణి, యనిపలికినదా । శరధియానతిఁ దరణిసుతుఁడగ, చ
రుల । హరిదంతములకనిచెనవనిజ, సడినెలలో నెఱిఁగింపకున్న
వారిద్రుంతుననిభేరి । నొరయించియంగదజాంబవ, ద్వినుతహ
నుమన్నలసుషేణుల । శరభమైందద్వివిదులననిచె, సరసదక్షిణా
దిశకనిలజుని, హరిబిలిచిముద్రికసీతకొసఁ, గుమనియొసఁగెఁ
బొసఁగ. రామా. 3

శ్రీరామునిచే నా, శీర్వాదములుగాంచి, మారుతిము
ఖ్యులరిగి । గిరిసరిత్కుంజభూధరదుర్గముల్దిరిగి, వింధ్యాటవి ।
నీరువట్టునడస్సినీరపత్తులుగు, హద్వారమువెడలిరాఁగాఁ, గనిబి
లములోఁగా । హాఁరేగిసింహాసనస్థలి, వరనియతినున్న యోగిని
గని । కోరిమ్రొక్కిన మీరెవ రనుచుఁ జెలియడుగ । గా

రామదూతలమన వారిఫలములుగొనఁగ సెలవిచ్చె సతిమదిని హెచ్చె. రామా. 4

జలఫలతృప్తులై, లలననీవెవరనిన। నలవిశ్వకర్మతన,యను హేమయందురునను । తొలుతనాట్యమునంద్రి, నయను మెప్పించిన। లలితసద్వస్తుని, స్తులమహానీపురమిచ్చె। నలికాత్ముండది మొదలీగతినుందుపాదలి । యలఘుమతులారయనివారల, ననిచితాఁబోయి శేషాచల । నిలయుఁడగురఘువరుపదాంబుజ, ములకెఱఁగి శ్రుతిసూక్తినతినుతి। సలిపిచెలిబదరి, కాశ్రమము ననుగైవల్యమొందెను. రామా. 5

8. గౌరీరాగము - ఆదితాళము.

పల్లవి.—ఇందిరారమణుచరితమువినవే, సుందరీమణి.

అను.—మందయానమునఁజనికపులుమ్రాని । క్రిందనాసీనులై యెటుబోదము। ఎందరయుదముసీతననినవాలి। నందనుఁడను జనకాత్మజనుగన్గొనక । యందరిగితిమేనిననుజంపు, ముందుగారవరాజానినే। నిందుమృతినొందువాఁడనననందు, కొంద ఱందెయుంద మెందుకుమృతియనిరి ఇంది.

రామబాణమునకభేద్యముజగ, త్త్రయమునందుఁ, గల డాచిఱుతయిట్లను । ఏమితెలివివలదా, గుహానుందమను నో మరులనుడివినకు రాఘవునకు । సౌమిత్రికన్ననీమీఁదఁబ్రేమ, చాలగలదింకొక రహస్యము । రాముఁడనఁగనారాయణుఁడు సీత, శ్రీమహాలక్ష్మణుఁడాదిశేషుఁడు । స్వామిపార్శ్వదులము మన మును, వైకుంఠనివాసులముహరి । భూమిభరముమాన్పదాశరథియై, పుట్టెననిదెలిపెనంగదునకుఁ బావని నిం. 1

మనమురామ కార్యనిర్వాహకుల, మయినశుభముఁగలు

గుననిననందరీ । ఘనునిబుద్ధిమెలఁగుచే మేలనిచని, చనిమహేం
ద్రాచలమెక్కితరుచరుల్ । ఘనమకరకమఠ, కర్కటజలూక ।
ఫణితిమితిమింగిలాదిజలచరా, భంగమైతరంగాలింగితస్వర్గంగా ।
మనోజ్ఞాంగవల్లియైతనరు, వనధిఁజూచిభీతిల్లియది । మనముదాఁ
టుటెడ రావణుఁడేడ, ననుచుఁ బ్రాయోపవేశపరులై రపుడు. 2

గిరిగుహ వెలువడిసంపాతియనుఖ, గేంద్రుఁడువానరులఁ
గనిపొరిఁగొందు । నిరతముఁదిందుకరులవలెనున్నారని, పరువిడి
రాదుర్మృతిభీతిప్లవగుల్ హారి । హారిజటాయువెంతసుకృతియై
మరణమొందెననహారిసంపాతిసహో । దరునిమృతి దెలియవిని
హారి, వరులచ్చటికివచ్చుటయు నెఱిఁగివారునుజలధికిరా । నరి
గితమ్మునకుఁదిలోదకములిడి మరలునతనిసీత, సడియడిగిరగచ
రు. లింది. 3

నగశిఖరమెక్కినిక్కిలంకలో, నశోకవనినవనిసుతగంటి
నిదె । మొగమాటముగాదనిపల్కిసంపాతి, తగనిట్లనునాతమ్ము
నిజంపిన । పగదీరరావణునిద్రుంతు, పక్షయుగములేకునికి నెగ
రలేను చిన్ననాఁడోమహాత్ములార, పంతముమీఱఁగ । నొగి
జటాయునేనురవిమండ, లోన్నతంబెగురగాను అరు, ణగభ
స్తిదీప్తిచే ఱెక్కలవిసి, పొగరడఁగి పడితినతఁడు వడుకెఱుఁగ
ననె. నింది. 4

ప్రాణములుమూఁడుదినములకువచ్చి, పరగశేషశైల,వా
సునిదయ । నేనుదెలివొందిచాలావగనోముఁడఁగ । మానిఁజే
రఁజని మ్రొక్కినఁగనిసంపాతినీకీవిరూపమెటువచ్చె । మేనుగృశిం
చుటేమనినజగతిలోమీఱెఱుఁగని దేమిసంయమిస్వామి । యై
నవినుమనిమదీయచేష్టిత, మంతయుఁదెలుపవినికడ । లేనియడ

లూనియున్న నన్నూరడించమునిదలఁచెననేఁగపులకుఖగపతి
యింది. 5

9. పూరిరాగము - ఆదితాళము.

పల్లవి.—వినవె రామచరిత్రము, దాక్షాయణీ, వినవె.

అను —మునిచంద్రుఁడౌచంద్రముఁడు, తనుదెల్పురీతిసంపాతి ।
యనియోఁగపులతో శోకమూలమిా, తనువుతనుకారణము
కర్మమనుచు.

నేను దేహిననేబుద్ధి, చేతపురుషునికర్మమును అహామవి
ద్యవల్ల । నౌనుకాఁగినయినుమువలెఁదాను, మాయాయుతుఁ
డై వెలి । లోనుగుణమయమైయీ, మేనునేననిభ్రమసి । తేను
తెలివిపట్టౌను, దానసంసారమాయా తానా అవికారిదురభి ।
మానమునఁగర్మములు జేసిఫలా, ధీనుఁడగుచుఁ జెడితిరుగుచీ
వుఁడనె. వినవె. 1

యాగాదులు జేసిస్వర్గ, భోగమొందియాఫలము । భో
గాభువిపైఁబడినరుఁడు, బాగాచతుర్విధభోజనస । రాగస్త్రీపు
రుషసం, యోగమునరేతోమయుఁడై వేగ మె స్త్రీ గర్భము,
లోఁగాఁజొచ్చినెత్తుటఁ।దోఁగియొకనాటకలల, వైగట్టియైయైదు
నా । శ్లేఁగబుగ్గవలెనైపదియవదినము, రాగమాంసపేశియౌ
నని తెలిపె. వినవె. 2

పదియేనహములకామాంసపు, పొదిసెత్తుటజొత్తిల్లునం
దద్రయంకురములువైయై, దుదినమ్ములకుప్పతిల్లునెల । మొ
దలుతలమెడమూఁపువీఁపు, నుదరమివియైదుబోడముకర । పద
పార్శ్వకటిజానూరువు, లుదుకైయొసఁగురెన్నెలలాముదితగర్భి
ణికోర్కె, విదితమౌమూఁడవనెలను । పాదలనంగసంధులక్షి

లాంగుళము, లుదయమౌనాల్గునెలలకనిపలికె. వినవె. 3.

తెలిగన్నులుముక్కుఁజెవులుబలు, దిన్నెలచాలునఖము
లైదవ । నెలగల్గునాఱవనెలనుగర్ణ, బిలగుహ్యగుదములుపో।
క్కిలియొదవురోమ, ములునుబెన్నెరులందముగను । మొలచు
నాఱునునొక్కటౌ, నెలను ఎనిమిదవనెలను । లలితావయవో
జ్జ్వలమాన, స్ఖలితజ్ఞానియైజీవుఁ డలరిమాతృభుక్తసారమైనవ,
నెలమొదల్సచేతనుఁడైకొనునని. వినవె. 4.

నానాయోనులజన్మించి, నేనాలుబిడ్డలకై । హీనవృత్తి
కిఁజొచ్చి, యైనాకుటుంబభరణముం । దేనామది నిల్పెఁగలలో,
నైనాహారినిదలఁచనైతి।గాన ననుభవించెద, నీనారీగర్భనరక
ము।నేనుతొలఁగినపుఁ అచిపోను హరినసిశిశువుమేనుకదలివెడలు
మాతృగర్భము । లోనుండి పదోనెలహరిదయననె. వినవె. 5

తానుబ్రహ్మానందాద్వయ, ఘనతత్త్వబోధాత్ముఁగా ।
దనుతా నెఱిఁగిననజ్ఞాన, జనితమగుమోహామడఁగును । విను
తాపత్రామదినిడిచే, కొనితాలిమిఁజెందుమనె మాని । యని
శాఖగపతివానరులఁ, గని తద్దయుమ్రొక్కితెక్క । లనువారవ
చ్చెశేషాద్రినివాసునిదలఁచినగ్ర । క్కునభవాబ్ధిఖలుఁడయిన
దాఁటుభ, క్తులగుమీకీవనధియెంతనిచనె. వినవె. 6

10. ముఖారిరాగము - అటతాళము.

పల్లవి.—శౌరిశ్రీగౌరిభవ్యచరిత్రము వినవె.

అను—వారినిధివానరముఖ్యులు, చేరిదాఁటుదారిగానక । తా
రియొకరొకరిమొగములు, సారెకుఁజూచుకొనుచుదైన్యము
దేరనున్నవనౌకసులఁగని, తారకొమరుఁడుబలికెనలవేర్పడఁ
గ. శౌరి.

కడలియిం దెవ్వఁడు, గడచిసీతనుగనిరాఁ, గలవాఁడు మాకెల్ల। గడు ప్రాణబంధుఁడా, ఘనుఁడెరక్షకుఁడు రాఘవసుగ్రీవునకెలమి జెల్ల । తడవుపలదుమీమీబలములు, నుడువుఁడన వుడుమోదమునఁగపు। లుడుగకపది మొదలుదొంబది, యోజనములదనుకమేమీ । జడధిదాఁటఁగఁగలమనినవిని, జాంబవంతుఁడుయువరాజుతోఁబలికె. కోరి. 1

మును త్రివిక్రమదే, వునకు ముయ్యేడుమా, ర్లొనరఁ । బ్రదక్షిణములు । నొనరించినానిప్పు, డోదవెవార్ధకముదాటను జాలశతయోజనములు। అనినవాలితనయుఁ, డంబుధి దాఁటిచని నరాఁగలనోరా లేనోయనెను । అనఘునిను బొమ్మనఁదగు నేమమ్మంపఁదగుదీవు రాజ । వని రుక్షపతి పలికె నంగదుఁ, డంతఁ బ్రామోపవేశముసుఖమనెను. కోరి. 2

బలవంతుహనుమంతుఁ బ్రస్తుతింత మితఁడు, గలుగఁ జింతిలనేటికిఁ।జలధిదాఁటి యాజానకినిజూచిరా, గలఁడనిడాసి ముష్మాటికిఁ। దెలిసినిన్నెన్నఁ, దర మేమముగా, వలసిపొమ్మనిల తనయ, పవనుఁడె । చెలఁగితోడగునీకనుచునా, శీర్వాదము లెనసిజేసి । యలరించ బ్రహ్మపుత్రునిగని, యాంజనేయుఁడు త్రివిక్రమువలెఁ బ్రబలె. కోరి. 3

మారుతి బ్రహ్మాండమగలనార్చి పలికె, నీరధియుత్తరించి। ఆరావణునిఁ ద్రుంచి, యవనిజఁదెత్తునో, ధీరులార మేలెంచి । ఆ రాక్షసపతిఁగట్టిలంకతో, నే రామునిసన్నిధికిఁ దెత్తునోత్వరఁగాఁ। జేరి త్రిజగన్మాతయైన, సీతనుజూచిరానోయనవుడు । పౌరుషము మీఁదనగునవనిజఁ, బరికించిరమ్మనిరికపులందఱును. కోరి. 4

తుహినాద్రిసముఁడత్య, ద్భుతస్వర్ణ వర్ణుఁడు మహిఁతా

రుణాననుఁడు । అహికులసార్వభౌ, మాభదీర్ఘవాలుఁ, డనుప
మసుయశోవిశాలుఁడు । అహితాంతకుఁడౌ, హనుమంతుఁడొ
ప్పెనా, మహేంద్రాచలమస్తకమునఁజూడ। రహివిరాజశ్రీమద
ధ్యాత్మ రామాయణమున కిష్కింధ కాండము । బహుళార్థము
తెనిఁగించెను, బ్రహ్మణ్యకవి శేషగిరిపతి పేర. కోరి. 5.

కిష్కింధాకాండము - సంపూర్ణము.

శ్రీరస్తు.

శ్రీమదధ్యాత్మరామాయణకీర్తనలు

సుందరకాండము.

1. సౌరాష్ట్రరాగము - ఆదితాళము.

పల్లవి—శ్రీరజతాద్రిసదనా వేడుకౌశే, పాద్రీశచరిత్ర వినవిన.

అను—మారుతిసాగరముఁ, శతయోజన, దూరమొకనిబ్బర మునదాఁటఁగఁ। గోరియానందకందళితుఁడయి, శ్రీరాముని భజియించికపులఁగాంచి। కూరిమివనచరులారా, కనుఁ, గొనుఁడీ నన్ను లంకఁజేర। భూరివేగమునఁజనిజానకిఁగని, పొసఁగవత్తు యశము దెత్తుమీకనియెను. శ్రీర.

నేనుధన్యుఁడనుధన్యుఁడహరిపద, నీరజములమఱలగందు నెవ్వఁ। డైనామృతికాలమందు, రాముని, శ్రీనామస్మరణనొందుభవాం। భోనిధిఁ బుడిసిటియందు, నడచి, మానితముగఁ బరమపదమాఘనుఁడు। తానొందుశ్రీజానిదూత నతనిముద్రిక చేఁ, బూనితిరఘుపతిని నెమ్మదిలో। ధ్యానించుననువాయిజడధి, దాఁటెదననిహనుమంతుఁ, డరికృతాంతుఁడు। పూనిబాహువులుజాఁచి మెడపొడవుగనిక్కించిమీఁదుజూచి। మేనువంచితోఁక బెంచిపాదములూనియెగసెవాని పొగ రేమిజెప్పుదు. శ్రీర. 1

పోవుచున్న పవనాత్మజుబలమును, రావళిజూడఁదలంచి సురసా। దేవికి నుపదేశించిపంచిన, పావనినదియెదిరించిపెరిగిన।

నావీరుఁడు రెట్టించి ప్రబలె । నావెలది మఱియు బలియ సూక్ష్మతనుఁ
డై పొంచి। యా దేవి కడుపుజొచ్చి వెడలిననగ, ధీరుని గని మెచ్చి
జయమగునని । తావచ్చుటసతి దెల్పి జనెనతఁ, డావలఁ బోవమై
నాకగిరి డగ్గరి । రావయ్య హనుమంతా నీ । రధిపని చెనాయందు
సుంత । నీవు విశ్రమించి పొమ్మననిలక, నేస్పృశించి నేప్పమిం । చి
పోఁదొడఁగెను. శ్రీ. 2

ఎదుటను సింహిక యను రాక్షసి పట్టన. గేంద్రుమై నీడ
ద్రుంగి, త్రోవ। గుదియించనతఁ డెఱింగితనఘున, పదమునఁదన్నిన
గ్రుంగి గెడసె । నదిగనగరుడుని, భంగిసభమున, బోదలుచు
హరిపతియుదధి దాఁటెను బొంగికడు । ముదమునను సువేలాచల
మెక్కియు, ద్భుతమతియై శ్రీలదనరి మణి । సదనగోపుర ప్రాకార
సౌధో, జ్జ్వలమహా దానిలంకా రాజధాని । కుదురు గని మెచ్చు
చుండగ రవి, గ్రుంకె దన్వ్వారు లెఱుఁగకుండ । కదసి హాయుజాఁ
డణుమాత్రుఁడయి లం, కాపురంబు గోపురంబు జేరినిలిచె. శ్రీ 3

లంకిణియను రాక్షసి యనిలజుఁగని, లావు మెఱిపి పో
నీక యోరి। కొంకు కొసరు ఇంత లేక, పోయెదు, లంకిణి నను గై కోక
వానరా । యింకనైన జెడిపోక, యెవఁడవు, మంకుతనము మాని
కలరూపు చెప్పుమని । ఝంకకనర చేతనదియడచిన, సామీరి
యుభూతతతి బెదరఁగాఁ । బొంకపు పిడికిటఁ దానిఁ బొడిచిన, భువిఁ
బడి రక్తము గ్రక్కుచు మొక్కుచు రామ। కింకర నతి నీ పాదములకి
దె చెడు, లంకయింక మీఁదఁ। బంకజాసనుని వాక్యమ దెయనుచుఁ,
బడఁతి రామకథవి రామమిడక దెలిపె. శ్రీ. 4

రావణునంతగ పురమునఁ గ్రీడా, రణ్యమున నున్నది
సీత, రాముని । పావనస్మృతి సంజాత, మాయెనా కీవఱకు

సుకృతముచేత నినుగంటి । శ్రీవరభక్తవ్రాతా, గ్రణినీ, సేవగ
లైనేధన్యనోజయశ్రీసమేత, రామ । భూవిభుఁడునామదిరంజిల్లు
గా,కేవేళననిమదినిదివికదిజనె । నావారధియంజనీసుతుఁడుదాఁ
టి, నప్పుడుధరాసుతకునాదశగ్రీవునకు । శ్రీవిలయకారణములై
యదరె, వామభుజాక్షులుద్రవములై । వేవిధముల శుభ
సూచకమైరఘు, వీరుదక్షిణోరుక్షణమెయదరెను. శ్రీరజ. 5

2. కేదారగౌళరాగము - అటతాళము.

పల్లవి.—నలిననయనుకథాసుధనప । ర్ణా, కర్ణాంజలులఁగ్రోలవే
అను.—బలియుఁడగునిలతనయుఁడా, వలలంకలోఁజొచ్చి ।
యిలాసుతవిలాసతనువల్లి, నెల్లచోనరయుచుఁడిరిగెఁబురి.నలి.

రావణుసంతిపు, రమునకేగిజనక, భూవరాత్మజనందు,
శోధించివిసువక । దేవకిన్నరమరున్నాగ, స్త్రీలుచెరనున్నకడనా
రసియందుఁ । బావనీత్రిలోక, పావనిన్నృప, దేవిగానకలంకిణీ
వాక్యముదలంచిజనెరమణీయమగు నశోకవనమునకు నలిన. 1

రతనంపుమెటికల, రంగైన బావులు, రాజిల్లువిరితా
వులు, దేవతాశాఖి । తతులనతులముగ, జతలగుఖగ, రుతము
లకలరులేడి । పిల్లలతీవులు, అతిమృదులమధురఫలభరన, వ్రా
వనిజశాఖాలం । కృతస్థలులగ, నిమారుతియ, ద్భుతమతివెదకె
తితిసుతనచట. నలిన. 2

అందమైవహృదయా, నందమైవనలక్ష్మిచందమైఘునమై
త్రిగలసుకృతిగతిమి । న్నందిశతశాతకుంభస్తం, భాన్వితంబగు
మేడగనిభూపుత్రి । అందులేకున్నఁబోయి మరున్నందనుఁడు
తిలకించె । ముందరనుశింశుపావృక్షము, మొదటసీతనులోక
మాతను। నలి. 3.

దనుజాంగనలమ । ధ్యముననున్నదానిశ్రీ - తరుణివలె
నొప్పుదాని, దీనతయుజడగ । ట్టినకురులునుపవాసముల గ్రు, స్సి
నమేనుమాసినచీరెగలదాని । తనుగావవిభుఁడురామికినెం,తయు
వగఁగన్గవనుజడిగొను బాష్ప । కణములదాని రామునినుడువు,
పడఁతిగనెఁగపిపతి. నలిన. 4

అవనిజగంటిఁగృతార్థుఁడనైతిరా - ఘువుపనినాచేతను,
సాధింపఁబడెనని । భువికిదిగుతఱినగరివెలుపలఁ - బుట్టినొక
కలకలమది, యుఁగనినేను।రవికులునిసతినలరింతునని, పవమాన
సుతుఁడుండెఁ । బవళించిరావణుఁడుకలరఘు, పతిభటునివాన
రుఁగనిలేచె. నలిన. 5

ఇదిదుస్స్వప్నమని, క్రీడావనికిదశ, వదనుఁడురాకాంత
శత । పదకటకములరొదలువినినిశిచర, పతిగనిబలుదిగులునడఁ
గితలవంచుకచింతా । పదమైనమది శేషశిఖరి, సదనుఁడా రాము
ని । గదియించి చిత్తరుప్రతిమవలెఁ, గదలకిట్లుండెనళికికలికి.
నలిన. 6

3. బేగడరాగము - ఝంపాతాళము.

పల్లవి.—వింటివాస్సీ రేజ, పాణివాణీ, వినుతగీర్వాణీభవానీ.
అను.—తుంటవిల్తునిబారి, తారిసురవైరి, తుదిదైవమాడింప
వైదేహిజారివా । ల్గంటిరోయింకమీఁద, దయరా,దాలవి
తమగునీకటాక్షవీక్షణముననన్ను । గంటివాపట్టంపురాణిఁజే
తువరింపు, దంటతనమేలనే, బాలతాళఁజాలనవె. వింటి.

వేదమానవుపిరా, ఘువునినమ్మి యతఁ, డేదిక్కనితలం
చెదవునీ । బోధకేమందు విభుఁడిందు । రాఁదలఁచినావే
మోగాని కపులగుములందు । సాధైనృపుఁడున్నాఁడనివిన్నా,

సత్వహీను నభిమానహీనుని గుణహీను । నాదరింపకునీవుము
నుపటివలె నెంచినావు, లేదనితలఁపబలనను బొందుమనెరావ
ణుఁడు. వింటి. 1

దశముఖునిపలుకువిని సీత బలికెఁ దృణమంతరువుగాఁ
గొనికినుకచేత । దశరథసుతునకళికి, కాదా, యొక బీదతపసివై
కన్నొఱఁగి, ననుదెచ్చుటక్రవ్యాద । పసహావిస్సుకుక్క గొనులె
క్క, వెసననుభవింతువాఫలంబురామబాణ । విశికలాంగుఁడ
వైలయమొందు తఱినృపాల, శశినెఱఁగెదవుదధిదాఁటివచ్చి
పొగరడఁచుననె. వింటి. 2

పిడుగుల కన్నకడిదిగాను మాటలను పడఁతినసిగొని వ్రే
యఁబూను । దుడుకురక్కసులదొర, నెదిరిమందోదరి తొగలేని
చెలులు పదువేవురున్నారుమఱి । గడసరియిదిమనుజాం, గన
దనుజా, గ్రణిదీనిపైఁ బ్రేమమానిపోదమురమ్మ । నుడుద్విమాస
ముల నాపొందొల్ల దేనిలలన, యొడలుశావలివాదుతినుఁడని
చనిరొ రావణుఁడు, వింటి. 3

అవనిజనుస్వతర్జనముల బెదరించి, రసురాంగనలుబహు
విధముల । సవినయముపల్కుఁడీ సతికిరఘుపతికి, జయమైరావ
తమునెక్కి, రామలక్ష్మణులిచ్చటికివచ్చి । తవిలిలంకఁగాల్చి,
యరిగూల్చిధరణిజనుగొనియయోధ్యఁ జేరఁగఁగలగంటి । వివ
సనుండై తెలమంటుకగుంటఁగూల, వింశతిభుజుఁగంటినిదితప్ప
దని త్రిజటపలికె. వింటి. 4

లంకవిభీషణుఁడేల, గంటిజానకిరామాంకముననుండఁ
గలఁ గంటి । నింకభూసుతకువలగొనుఁడీ మేలనుఁడీయింతినుధి
విని మ్రొక్కి, చెలులునిద్రించిరలజడి । పంకజాక్షిసీతశ్రమచేత

వడియెలుంగెత్తియేడ్చెఘుంటారవంబునఁ । గొంకకీతరి శేషగిరిరా
ముఁ డభిలాష, గొనిరాని దేమితనువనిత్యజించనూహించెను.
వింటి. 5

4. నాటకురంజిరాగము - ఆదితాళము.

పల్లవి.—వినురఘువరచరి, తముపార్వతీ, వినుతమేచకా. కృతీ.
అను.—హనుమంతుఁడు జానకితోఁ భాషింపంగ, ననువాతఁడి
యిదియని తాఁబలికెను. విను.

మనువంశ్యుఁడు దశరథుఁడను నృపుఁడిలఁ, దనరునాదొర,
కునల్వురు । తనయులు రామలక్ష్మణభరతశత్రుఘ్నులను వారలు
రాముఁ డగ్రజుఁడానల్వురకు । జనకాజ్ఞ నడవి కేఁగి సీతాలక్ష్మ
ణులతోఁ బంచవటినుండ రావణుఁడుసీత । నినకులులనువం
చించి, కొని, చనెవెదకిజటాయువుగాంచి । జనపతిఁజూడనిన్ను
సుగ్రీవు చెలిమిగనివాలినిగీటడంచెననెమారుతి, విను. 1

వైదేహినరయ, నాల్గుదిక్కులకు, వానరులను, బంపఁ
గొందరము । ఈదెస వెదకఁగ, వచ్చితిమందునే, నీవారధిదాఁటి
లంకఁజొచ్చి తిలకింప । నాదు భాగ్యరమయనన శోకవని నవ్య
శింశుపా, తరువుక్రిందనాతల్లి । నిదేవతామతల్లిఁ, దనునిందిత
హైరణ్మయవల్లి । నే దర్శించితిసీతనను మాట, మేదినీసుతవిని
మహాద్భుత మొందెనెద. విను. 2

మిన్నుమ్రోఁతయో, పవనునిపలుకో, కన్నకలయో,
నేను రామకథ । యెన్నాళ్లకు వింటిఁగర్ణామృతముగ, నెన్నఁడు
నిద్ర లేదు, కలగాదు,సత్యమై తేను।కన్నులయెదుట ప్రసన్నుఁడౌ
గాకనిన, మ్రాను దిగివచ్చిసీతకుమ్రొక్కి । పిన్న పిచ్చుకంతటి
వాఁడై విన, తారుణముఖుఁడైయచటివా। రెన్నం జనీసుతుఁడ

శేషాచలేశుఁడైనరామునిదూతనేననెను. విను. 3

2. శహానరాగము - త్రిపుటతాళము.

పల్లవి.—వినవేయాననజితచంద్రబింబ, హేరంబ జననివరసరస గుణమణినికురుంబ.

అను.—జనకసుతచిఱుతతనువొందిన హనుమం । తునిగనిరావణునిమాయలనిబలుకకయుండె. వినవే.

తల్లి నేమాయకుఁడగానానంద వల్లిగుణములపాలవెల్లి । నాయందరమరలుమానుమిఁకనునింతసేయఁ । జెల్లు, నాకోసల పురీధాముఁడైతగు, నల్లశ్రీరామదాసుఁడను మారుతసుతుఁడ । నల్ల,సుగ్రీవుని మంత్రిని నేను । కల్లగాదంచునంజలియొనరించు, కపిఁ జూచి నరవానరుల కెట్లుపొందగుననె సీత. వినవే. 1

మాయమ్మారావణుఁడునిక్క గొనిచనిన, చాయవెదకుచునృపుఁడు । బోయ, చెలిచేసితెలుఁగువినిపంపకడన్వేసింప । రాయ, బారమంపెనను సుగ్రీవుఁడచటికి, బ్రహ్మచారినై చని వారలయభి । ప్రాయమెఱిఁగి శాకొమరులఁదెచ్చితి । ఆయెనర వానరేంద్రులకు చెలిమిఖలుఁ, డౌ వాలినిరాఘవుఁ డుజంపెననె నంజనీసుతుఁడు. వినవే. 2

మాతనిన్నారయఁగపులఁబంచి నీచేత, నన్నియునగును. వాతాత్మజమనలక్ష్మణులమేలునానేమముదెల్పె । సీతా, సతికిమ్ము ముద్దుటుంగరమని హరియొసఁగెఁ, జేకొని । ప్రయత్నమునఁదెచ్చితి, నృపతి । చేతిముద్రికయనిసీతకతఁడిచ్చెను । ప్రీతిచేఁ గొనిశేషాద్రీశుఁ డౌ, రామవిభునామాంగుళియక మోదలఁ దాల్చెను సీత. వినవే. 3

6. యదుకులకాంభోజిరాగము - అటతాళము.

పల్లవి.—రామదాసుఁడవౌ నీవు హనుమంతా, రావయ్యా యనేకాంతా.

అను.—క్షేమమా సూర్యవంశాంబుధిపూర్ణ । సోముఁడైనశ్రీ రాముఁడు, ఆలక్ష్మణుఁడు. రామ.

ప్రాణదాతవు జగత్ప్రాణకుమారా భూనుతవిహార పుణ్యవిచార । మానితకల్యాణక్షోణీధరాకార మహితానంద సారా । కంటివా నాయిడుములు, భూనాథునిదయ, రానాఁనవి పవమానాత్మజ దెలుపు । మానాఁడు నేనాడినమాటల, కలగవలదని నామఱఁదితోఁ । భానుసన్నిభునితోఁ దెలుపుము, పరమ ధార్మికత ధారుణి, విలసిల్లుము. రామ 1

గడువు రెన్నెలలదాఁ, కాహరి రాకున్న, చెడుగురాక్షసులు భక్షింతురు నన్ను ఆ । రడి సేయు రావణుని, మడియించి, జయముగొన్న । కడుకీర్తియనవన్న, పతితోఁ దడవువలదని । నుడువు కరితుంగ మడువుఁ జొచ్చిన, వడువున నులంక । వడిజొచ్చి దానవుల వ్రచ్చియు, వారక్యతఖగేంద్రుఁ డమృతముఁగొను।కడఁక రాముఁడు నన్ను గొనిచనఁ, గాఁ బ్రయత్నము సుయత్నముగఁ జేయు. రామ. 2

నాచేనీయునికివి, న్నపుడె సానుజుఁడై, రాచూలివచ్చి రావణుఁ ద్రుంచి ఘనుఁడై । యేచియయోధ్యకు, నిదె నిన్నుఁ గొనిచను, నింద్రాదిసురనుతుఁడై, అనవాచాలకతనిట్లు చాలెద వబ్ధి,కీచయ వారెట్లు దాఁటుదురనిన । ఓచంద్రముఖి రాఘవులనా, మూఁపునవహించి దెత్తునిటకు । నాచేతి కానవాలిమ్మని, నను నమ్మి నెమ్మి చూడామణియొసఁగె. రామ. 3

శ్రీరాముఁడొకనాఁడు, చిత్రకూటగిరికోరినాతోడలనై
కూర్కియున్నతఱి । మీఱియొకకాకియా, మిషమనినాకాలి
బొటన, వ్రేలుఱింపెనుడగ్గరినిద్ర । దీరిమారీచ, వైరికాకిపై,
పూరిమంత్రించి, కేరియేయశరమై । గారింపముజ్జగముదిరిగి,
కావుమనిరామునివేడఁగ । న్నీరునీరసముగాఁదనక, న్నిచ్చిచనె
నదిరొఱుకసేయుము పతికి. రామ. 4

చిఱుతవీరక్కసుల చిక్కులఁబడక జరుగనెట్లగుననిన,
జననినానడక । యొఱుఁగవుమిన్నంది, పెరిగెదభయముపడక,
వీక్షింపుమనికడఁక, తెలియ । హరిపీరుఁడుదాల్చె, నరివీర
భయంకరవి,గ్రహముశ్రీహరివిష్ణుఁడు త్రివిక్రమ,శ । రీరమును
ధరించు తెఱంగునధరణీధరాభమగునీతను । వరయనాతరమె
శేషాద్రీశ్వరునిరఘువరునిజేరఁగఁజనుమింకను. రామ. 5

7. సారంగరాగము - ఆదితాళము.

పల్లవి.—రఘుప్రవరుచరితము, రాజముఖిసఖివినవే.

అను.—అఘుప్రహారియాహనుమంతుఁ, డవనిజాతకునమస్కరించివన । విఘ్నట్టనమునకుఁగానికాదుసుర, విపత్తునిసమిత్తు మనుచుఁ దలఁచె రఘు.

ఫలములుదుల్చివిరుల్ రాల్చితరు, పంక్తులుబడఁగూల్చి
యళి।కులముజోపి పెరలురేపివాపీ, కూపజలములయడుసుపై
కిఁదేల్చి । అలచిత్తరువుమేడమరుత్తనయుఁ, డాగ్రహమునఁ
దన్ని నేలఁగలిపిన । కెలమివారురావణునికెఱఁగింపఁ, గెరలి
లక్షరాక్షసభటులఁ బనిచె. రఘు. 1

దండిమగలుగండుమిగిలిరాఁగని,గుండెలగలనార్చిగదా ।
దండముగొనిఖండించెనగచరా, ఖండలుఁ డదివిని యమరారి

వేర్చి । మండిపడిపంచసేనాధిపతులఁ, జండకోపకాండచాప
ధరులై । దండనాథులేవురు రాఁగ పిజము, దండకనిచె వారి
రావణుండులికె. రఘు. 2

దశముఖుఁడు సప్తమంత్రికుమారులఁ, దగువీరులఁబం
పవా । రసమశూలభిండివాలకరవా, లాదిసాధనములననిలజు
నొంప । నసమానబలాఢ్యుఁడై యేద్వీరను, గసిమసంగితోర
ణస్తంభమున । వెసనుండెహాతశేషులవలనవిని యసురేంద్రుఁ
డక్షకుమారుననిచె. రఘు. 3

కరులుహరులునరదములుభటులసం, ఖ్యాతము లేతేర,
బం । ధురకృపాణతనుత్రాణసబాణతూణధనుర్ధరుఁడై యేపు
మీఱ । నరిదివీరుఁడననేఁగియత్తుఁడు, శరములనొంపమారుతి
యలిగిము । ద్గరముచే వ్రేసియతనిఁజంపినై, న్యమును ద్రుంచె
రావణుఁడదియువినె. రఘు. 4

కనులనశ్రుకణములు నెలుఁగున గద్గదికయడరఁగాను
రా । వణుఁ డింద్రజిత్తు గని గజిబిజిగా, వానరుఁ డొకఁ డిం
తఁజేసితేను । కని సహించుటెట్లు వానిఁ జంపెద, ననినదేవనీవు
బోవనేటికి, వనచరుని, బట్టి దెత్తు నిచటికని, చనిరెను మేఘ
నాథుఁడు సేనతో. రఘు. 5

వాలుబెలుకుగదవిల్ తూపులవ, జ్రాల జోడుదాల్చిర ।
త్నాలసారు దేరు తేరుధీరో, న్నతినెక్కిచనిసామీరినదల్చి వా
లమ్ములై దెనిమిదాఱునొకటి, ఘాలవహ్నాదయపద వాలముననసు
ర । గీలింపఁగనలిగరుడుఁడననెగసి, కీశవిభుఁడుగూల్చెరథరథ్య
ముల. రఘు. 6

ఎంతవాఁడువీఁ, డని వేఱొకతే, రెక్కి బ్రహ్మాస్త్రము

దనుజ । కాంతుఁడేసియంత డాసియతిధీ, మంతుహనుమంతుబం
ధించెక్షణము । సంతతమెవనిఁ జేర్కొనినజనుల,జ్ఞానకర్మబంధ
ములూడిముక్తి । గాంతురట్టి శేషగిరీశుఁడగురా । ఘువదాసుని
కితరబంధములెంత. రఘు. 7

8. గుమ్మకాంభోజిరాగము - ఆటతాళము.

పల్లవి.—నారీమణీవినవేయీకథాసరణి. నారీ.

అను.—ఆరాక్షసేశ్వరుపట్టిపట్టి । తేరఁగట్టుఁబడవచ్చువానియ।
ధీరాత్మునివలెఁబురముగనువాని వీరహనుమంతుగ్రుద్ధుచుఁ।
బౌరులుచేరిరా, బ్రహ్మాస్త్రమొకలక్షణముతనువంటిచనుట ।
వీరుఁడెఱిఁగియుగార్యగౌరవముచే । నూరకజనియెఁజేరోల
గమున, నున్నదనుజవిభునెదుట రావణియిడె నతవి. నారీ.

వ్వాని బ్రహ్మాస్త్రమునఁ గట్టుబడెవీఁడు, మానులువిఱి
చె । వీనిచేదనుజుల్ కారాకులుగాలి, చేనొరలుగతిఁబడిరనేకు
లుశాస్తి । వీనికెయ్యదియోవివేకులు జెప్పిన, దానిఁజేయింపుము
ల్లోకులుమెచ్చ । గానీవనిన, సుతుమాటలంకా, జాని, వినిప్ర
హస్తుఁడనుమంత్రులతేనిజూచిపలికెవీఁడెవ్వఁడో, తానిచ్చటికి
వచ్చుటేమో క్రీడా । కాననముఁబెఱుకుటేమోసుభటులఁజం
పుటేమోయీవానరుని, యడుగుమననతఁడటులనేయడిగినవన
చర। నేనువిడిపింతునిన్నుభయముమాని, నిజమాడుసభలోననె.

రావణాలోకత్రయవి, ద్రావణవిన, రోరి, సకల । జీవ
హృదయస్థుఁడై మీఱిచేవ, దేవుఁడౌ శ్రీరామశౌరిపాద । సే
వకుఁడనురాసురారిమారా, మానవేంద్రునినారీమణిని । నీవుకు
నకము, హవిస్సుగొనుగతిఁదెచ్చి, నావు ఇట్లా, యేలరా చెడిపో,
యెవ్వపుఇంకనాబుద్ధివింటేబ్రతి, కేవు,రఘుపతి, ఋష్యమూకము

నసుగ్రీవుఁడనుకపిరాజుతోఁజెలిమిచేసి యొకతూఁపున । నేవా
లిఁజంపి కపులకుఁబతిని జేసిరవిజున్కపి దేవుఁడవనిజనుజూడనం
పఁ, గావచ్చితినిఁ బవనజుఁడననె. నారీ. 2

కంటి, రాతమ్మికంటి, సీతను నేనీతోఁటఁ, గూల్చితిఁగొం
టెచేష్టలఁగోఁతినౌట ౘంపెద । మంటవచ్చిచస్తే నే, పూటా అన్నిటి
కంటెమైప్రియమనుమాటవినవే । వింటి, నీకొడుకు నన్ను
సాధించె, నంటపొంగినావు బ్రహ్మాస్త్రము । యొంటనంటి చనె
నీకుప్రియముజెప్పే, నంటబంధునివలెదయచేవచ్చితి । కంట
కపుమతిత్యజింపుముజ, గముగతివిచారింపుము । బంటకొను
మెఱుకనదిముక్తిదను, పౌలస్త్యకుల నీ । వంటివాని కసురత్వ
ము తను, వాత్మగానెన్నుటననెనతఁడు. నారీ. 3

మేనుకంటెను నేనన్యుఁడనియెంచి, తేనిపరాపరమైనవస్తు
వౌదువు । గానీకరయఁ బ్రాణబుద్ధీంద్రియదుఃఖ, శ్రేణి లేదజ్ఞా
నమెమూలమని । దీనిదెలిసి తేనీకుమేలుకడ, లేనిదీవిగతిగాను
తనువు । లోనీవున్నావంట, యేనుతనసంసృతిబంధమగునది ।
మానుచిన్మాత్రుఁడనజుఁడనక్షరుఁడ నేనుఆనందస్వభావుఁడనన
రా । మేనుప్రాణముమనసుమతిమొద, లౌనివిభూమిమరుద ।
హామికప్రకృతివికారజాతము, లౌనందెనయొడునిరభి । మానిని
రుపాధికుఁడీశ్వరుఁడు, తాననియెఱుంగఘనుఁడగుననె. నారీ. 4

దశముఖసావధానమతి వైయొకటి, వినరాముక్తి । వెస
నబ్బుహరిభక్తి, గనరా, దాన, నిశితజ్ఞానముగల్గినన రా, జ్ఞానా ।
భ్యాసనమునను సోహమనరా, దాననసమానభవముచేకొనరా ।
యోరీ! దశరథాత్మజుఁడు ప్రకృతికంటెనుపరుఁడు బిభరుహాఁతుఁడు
విష్ణుఁడు శ్రీదేవి । వసుధాపుత్రియాఁచెలిమున్నిడుకొని, రత్న

సమూహముతోవచ్చియిచ్చెశరణను । వెసనీవెయపరాధిననుమ
తఁ, డు శరణాగతప్రియుఁ । డోసఁగభయము శేషగిరివిభుఁడు
అనిపవనసుతుఁడమ్మ । తసమానముగఁబల్కుపల్కుల, కసురేం
ద్రుఁడలిగినలిరేగెను. నా రీ. 5

9. కర్ణాటకసారంగరాగము - ఆదితాళము.

పల్లవి.—తరుణీయీచరిత్రము, సరణిసుజనాదరణీయము.

అను.—ఇరువదికన్నులను రోషానల మిరవై ప్రజ్వరిలను రావ
ణుఁడు । హరిదాసునిహనుమంతుఁగని వనచరాధమానిను
ద్రుంతుసీతనువధింతు । తరిమిరామలక్ష్మణుల నరిమురిఁజంపి
కపికులాగ్రణుల । తరణిసుతాంగదాదులఁబోరిగొందు,ధరణి
యందుయశము గందుననియెను. తరుణీ.

నూరుకోట్లరావణకీటములునా, తోసమానమాసురారి
నేను । శ్రీరామదూతనై మీఱినానునా, పేరు హనుమంతుఁ
డోకసారిగ్రుద్దితేను,ఓరినీపనిదీఱునీవునీ, వారునాకెంతమాత్ర
మురా దోసకారియని । మారుతిపోనాడవినికిన్కచే నారాక్షస
చూడామణియాతిక్క । దారికోఁతికండలుతెగవ్రేసిభూ, తము
లకు బలిసేయుఁడని సెలవీయఁ।జేరిజంపగడఁగెడుభటులని, వా
రించి తనయన్ననుగని । సారభాషణుఁడైనవిభీషణుఁడు, చారు
లెందు నవధ్యులందురనెను. తరుణీ. 1

వానరుఁజంపుట, పాపమదిగాక, వార్తలెవరు దెలుపు,
వారు వీని । చేనింతయువినిరాఁగోరు, శ్రీరామ, భూనా
థునితోఁ బోరు, వేవేగ, మేనీకుఁజేకూరునో, దానవేంద్రవీనికిఁ
దగినశాస్తి మీరు, సేయఁగానియమింపుఁడనఁదమ్మునినుడి, తా
నెదనిడి రావణాసురుఁడుకపులప్రాణపదముతోఁకయదికాల్చివీని

పోనిండనిపల్క, దనుజభటులలక్క । మానకననిలజుఁగట్టి,బహు
వస్త్రచయము తోఁకకుఁజుట్టి । నూనెలోనద్దివహ్నిఁదరికొల్పి,
యానగరమందుఁద్రిప్పి రేమందు. తరుణీ. 2

పావనిచిఱుతమే, నొందెనంతనెవదలె, బంధముల్ ఘన
తనుఁడై తనవెంటవచ్చు । కాపరులఁద్రుంచియింటింటనిజవాల,
దావాగ్నిఁబెట్టిబూడిద పెంటఁజేసెపుర । మావిభీషణునిలువినా,
మంటతోఁగంటక।పావనుఁడుచల్లనాయగరు, వలిచెలిసీతాస్తుతి
గంటగపిపతి । యావనధిలోలాంగూలముముంచిచల్లార్చె,నేవిభు
నామముమూలముదెలిసినజనులు । పావనులైతాపత్రయానల
ముఁ, బాయుదురారఘువరుభటుఁడీవై శ్వానరుని। చేవేగమెతత్క్ష
ణముజని, సీతాసతికిప్రదక్షిణము । గావించిమ్రొక్కిరామసన్ని
ధికి, దేవిసెలవిమ్మనినఁబలికెఁ గొమ్మ. తరుణీ. 3

నిన్నుచూచియూఱడియుంటిని, నేనెట్లునిచటనిర్వహిం
తుననిన।కన్నతల్లిమూఁపునధరియింతు రామునితో, నిన్నుగూర్చి
వినుతిగాంతుననినమ।రున్నందనునిభక్తిమంతుఁగని విను,మన్న
నేనేవగనైనా ప్రాణముల్ ధరింతునీవావా । రాన్నిధియింకించి
వైనబంధించిదైన, రాముఁడువచ్చి యనిలోనదశకంఠుఁజంపి
నన్నుఁ జేకొనినఁగీర్తియందాక, మిన్నకుందుఁ బొమ్మా హరిఁ
దోడితెమ్మా । యన్న నాంజనేయుఁడు చనిసువేలాచలమెక్కి
యార్చెనువిని । యెన్నిరంగదజాంబవత్ప్రముఖులు ఇదివాయు
సుతునివిజయ నాదమని. తరుణీ. 4

తరుచరపతిచరణములూనినతరి, గిరధరిత్రికిసరిగాఁ గ్రుం
గి, యెగురు । తరిముప్పదియోజనముల్ నింగి, కెగరుసాగరము
దాఁటిఖగరాజుభంగి, మహేంద్ర । ధరణీధరమెక్కెనుబొంగి.

సామీరినిసరసికౌఁగలించిరియంగదాదులు । చెలంగిపోయినపని।
నెఱవేఱెనాయనినమీకృపచేఁగంటి, ధరణిజనని నడచినతెఱఁ
గంతఁదెల్ప । హరివీరులనిలజునిఁగొనియాడిరి, యానందమున
నాడిరి,తోఁకముద్దాడిరి।పఱచిమధువనమునకుఁజనిమధు, ఫలము
లడుగశేషాద్రిధని।కరుణగలుగఫలంబుల కేమీయని, మరుత్సు
తుఁడిచ్చె, సెల వెలమిహెచ్చి. తరుణీ. 5

10. నవరోజురాగము - ఆదితాళము.

పల్లవి—సరిగారీసచ్చరిత్రము వినువారి, కరయనెవ్వారిలను, గౌరి.

అను.—తరుచరులమ్మధువనపాలకులనె, న్నక తేనెలాని, ఫలములుగొని కాపరులఁ । జరణతలతాడితులఁజేసిన, వెఱచఱచి దధిముఖాదులుజని తరణిసుతునకెఱిఁగివనభంగ, సరణిదెలిపిన నతఁడెదఁబొదలె. సరిగా.

చూచివచ్చెహను, మంతుఁడుసీతా, సుందరీమణి, నీవా మధువన । మాచెల్వమునఁజొచ్చిరనురవిజునిమాటహరివీనులల రవిని । నాచెవికవనిజఁజేరొ—నినట్లున్న, దనిననౌనోమహాత్మా। రాచకార్యమునెఱపిహనుమ, త్ప్రిముఖులిదెవచ్చిరని పిలువవ । నేచరులనంపఁజనిమిముఁగపి, నేతముదమునరమ్మనెననిరి. సరిగా.

మిన్నుముట్టియాడుచువానరులుమ, రున్నందనాంగదుల ప్రాపునరామ । సన్నిధిఁబెన్నిధి, గన్నట్లుగనిమ్రొక్కి, రున్నతి మదిఁబొదల । చెన్నలరఁగంటిసీ, తనులోకమాతమీ, సేమ మరసెరామ।చంద్రరాజేంద్ర।విన్నపమశోకవనిజానకి, యున్నది కృశించిజడగట్టిన । పెన్నెఱులతో రామరామా, యన్ననుడి తోడననెమారుతి. సరిగా. 2

నేనుశింశుపా, తరుశాఖలనుండి, నీకథవివరించినవిని భూపుత్రి । వీనులకమృతసమానముగాఁబల్కు, వీఁడెవ్వఁడని యెంచిన । మానవతీమణియెదుటవానరశిశువు, నై నిలిచి మ్రొక్కి నమ్మికబుట్టునట్టుగా।పూని యాద్యంతములు తేటముగానెఱుఁగఁ జెప్పిముద్రికవిభుఁ । డానవాలంపిరనియొసఁగిన, నందిమిన్నందె ననేఁబావని. సరిగా. 3

ననునమ్మిమాయమ్మపల్కెరా,ముని కెట్లు నామీఁదదయా రసము । జనియించునట్లువిన్న,వించునాయిడుములు, గనినవాఁ డవుగావా । అనిన రాఘవుఁడు ని,న్నెడబాసినది మొదలు, హా సీతాయనిశోకించుచున్నాఁడు నేఁ । జనినీయునికిదెల్పనృపుఁడను, జార్కసుతయుతుఁడై కపులఁదో । డ్కొనివచ్చియరివ్రచ్చినిను జేకొనునంటినంజనీసుతుఁడు. సరిగా. 4

అనతీవమ్మ రామునియొద్దికననభి,జ్ఞానార్థముగఁ జూడా రత్న మొసఁగి । అనాఁడు కాకముమదమడఁచుటఁదెల్పు, మనె సామినీతోడ । నేననామఱఁదిలక్ష్మణునిదుర్భాషల, జ్ఞానమున నంటినదిశమింపు మని । అనెలఁత కన్నీరుమున్నీ । రననించనూర డించిఘనో । ద్యాన మగలించి యక్షముఖదనుజాల వధించితి ననె నతఁడు. సరిగా. 5

కొంకక రావణుఁగాంచిభాషించి, లంకాపురిగాల్చిసీతా జ్ఞచేఁ । బొంకముగావచ్చితిరామనీపాదాం, బుజములౌదలఁ దాల్చి । కింకరుఁడదయజూడుమనివాయుజుఁడుబ, ల్కనరాఘ వేంద్రుఁడానందసాంద్రుఁడై । పంకజభవాదులకశక్యము, పవన సుతనీకేతగునీపని । కింకొకటిసాటిగాదనిగది, యించెఁగౌఁగిట రాముఁడనిలజు. సరిగా. 6

పరమాత్ముఁడనౌనా, పరిరంభణముదుర్ల, భముమినుసా
మీరి, యనెనెవ్వని । చరణాబ్జయుగళతులసీదళమ్ములఁబూజ,
సలిపిన శ్రీమిాఁజె ! పరమపదమందు, దు రారాముని చేనాలింగి,
తుఁడయ్యె హనుమంతుఁడేమందు । గరిమనధ్యాత్మ రామాయణ,
కావ్యమున సుందరకాండమిది । యరసి తేనిఁగించె సుబ్రహ్మణ్య
కవి శేషగిరీశు పేరిట. సరిగా. 7

సుందరకాండము సంపూర్ణము.

శ్రీరస్తు.

శ్రీమదధ్యాత్మరామాయణకీర్తనలు.

యుద్ధకాండము.

---

1. భైరవిరాగము - ఆదితాళము.

పల్లవి.—శ్రీరాజరాజేశ్వరి యీచ, రిత్రమార్యనుతిపాత్రము.
అను.—చేరిదాశరథి, మోదముమది, మీఱదయాశరథి, ప్రై
పలికె। మారుతిచేసినపని దేవతలచేఁ, దీరదొరులతరమెసాగరమె।
వ్వారుదాఁటువారు లంక యె,వ్వరికిఁగాల్చిరాదీలుసా। మీరి
వలననేను రఘుకులము సౌ,మిత్రియు రవిసుతుఁడును బ్రతుక
గలిగెననె. శ్రీరా.

ఈ సుగ్రీవునిభాగ్యమహిమనుతి, యింపఁ దరముగాఁదు,
కడలినక్రాహి। వైసారిణములకుపాదు, ఇదిదాఁట, నేసరిణెనా
నిఁకమీఁదు, రావ। ణాసురుఁగెల్చియొట్లాసీతఁజేకొన, నగునిదే
టివాడు। మోసమాయబలాయనినరా,మునిఁ గని ప్లవగకులా
గ్రణిపలికె। నీసముద్రమెంత రావణుఁడెంత, యేమిటికీచింత
గెలుపువింత। నీసరిలేరనివిల్లుఁగొని, నిల్వనిన్నెదుర నెవరివశము।
వేసంద్రముదాఁటనూహింపురఘు, వీరరావణునిమృతునిగదలం
పుమనె. శ్రీరా. 1

వానరవీరులు కామరూపు లని, వార్యబలులు చూడు,
నీపనికై యగ్ని।లోనైనఁజొరనున్నారు నేడనిభక్తి మానుషము
లేర్పడనాడు భాను, సూనువాక్యముల, కలరియంజని, సుతు

గనిపుడమితేఁడు । నేనీచేలంకారూపమువిని, దానిపొంకమింకఁ
జేతునన।భూనుత దివ్యతేజోధికమై లంకాపురి త్రికూటగిరిపై
నున్నదియొరపై । దానిచుట్టువారాన్నిధియగ,డ్త యగుకోట
మణిహైరణ్మయము ! పూనిధర్మార్థకామమోక్షముల, నానలరు
చతుర్ద్వారముల ననె నతఁడు. శ్రీరా. 2

తరణిశశాంకుల, పైవిరోధమున, దమవారలకన్న, ము
న్నొ ఆసెనన్న । కరణి గోపురములుమిన్నొ, వరించెను, పరిగెలు
గృహములనన్న మేల్చి । త్తరువుకూటముల, మణికవాటము
లఁ, దనరుసుప్రసన్న । సరసోద్యానములనడబావుల. చలువచ
ప్పురములవరవిపణి । సరణుల దేవాలయములముత్యాపు, సరులఁ
దోరణాలఁదనరెశ్రీల । కిరవప్పురినిక్కిచూడ లేఁ,డింద్రుఁడై ననలు
చక్కకరుల । హరులరథసహస్రములనెక్కి సక, లాస్త్రకుశలుల
సుర లరయుదురనెనతఁడు. శ్రీరా. 3

రాజసింహమిట్లున్న రావణుబల, రాజినాల్గవపాలుహత
మయ్యెనాచే । జేజేరామపదివేలుప్రణతుల్, నేఁజేసెదనన్నేలు
బంట।నోజయశ్రీరమణయనినహరిహాను, మంతునిమేలు।పూజ
హాస్నమములఁజేసితపన, పుత్త్రుఁగనిసైన్యములనడిపింపుమి ।
దేజయముహూర్తమని రాముఁడాన, తీయఁ బ్రయాణభేరిమ్రో
యించె శౌరి । అజితనయుఁ డనిలాత్మజు నెక్కె, నంగదుఁడు
వహించె లక్ష్మణుని । ఆన కగచరేంద్రపాలితకపిబ, లాళి యిల
యీనుగతినడచె దక్షిణము. శ్రీరా. 4

తరుచరులెగురుచు బరువులిడుచురుచి, కరములయినపం
డ్లుదినితేనెలాని । గిరులెత్తుచుఁబుట్టచెండ్లునానె, గరవైచుచుగో
ప్పగుండ్లుదాఁటుచు । హరిమేమేదశాస్యుఁ ద్రుంతుమేఁగెననిర

తన్నూతేండ్లు। మఱి రేఁబగలనక వింధ్య, సహ్యమలయాద్రులుఘ
నకాననములును । ఉరువడి దాఁటి కర్కాటకకమఠ మ్మకరఝ
షోగ్రాభంగరంగత్తరంగా । కరమై భీకరమైన రత్నాకరముఁజేరి
యాదారమైత్రిఁగని । మురువుగ నిటసేనవిడియ నియమింపు
మనినస్వామి మహాప్రసాదమనెను. శ్రీరా. 5

ఆవేళ సీతనుదలఁచి రాముఁడా, హాయనివిరహార్తినొందెనే
మందు । నావిభుఁడు సత్యజ్ఞానస్ఫూర్తిప్రజ్ఞానఘన కేవలానం
దమూర్తి, యోగ । కోవిదభావానువర్తిసుకీర్తి, దేవతాచక్ర
వర్తి । శ్రీవిభునెఱిఁగినదుఃఖాదులు, చెందనేరవాగినా, ఘను
నెనయునే।జీవాభిమానికేదుఃఖజాలము, చిద్రూపమౌపరమా
త్మకులేదుమా । భావమునకెశోకాదులునిదుర, వోవఁగలవెయొ
లుకేకా, నిలిచెఁ । గావునశేషాద్రిపతిరాముఁడు సకలసాక్షి
యనితలఁపనయ్యె బుధులచే. శ్రీరా. 6

2. శంకరాభరణము - ఆదితాళము.

పల్లవి.—వినవెమదవతీసతీ, వినయదయాదాక్షిణ్యాలసన్మతీ.
అను.—హనుమంతుచేసైనసా, హాసము, గని సిగ్గునఁ దలవంచి
రావణుఁడు।చనదుసురలనేనైననిటుసేయు, నని, మంత్రులఁ
బిలువనంపిపలికె. వినవె.

హితులారా కదనవిజితవిమతులారా ప్రభంజన । సుతుఁ
డుచేసినపనిగంటిరె, శూరతమీరాఱ । గౌతుకకలంకఁ బ్రవేశించి
భూసుతఁగాంచి యక్షాదులఁ బొలియించి । వితతమగులంకఁ
గాల్చిగెల్చిచనె, వెరవేమిచెప్పుఁడనెదనుజపతి. వినవె. 1

ఓదేవా, క్షానముదితమ, హాదేవా, వలదునీ । తాదయి
తువలనిభయముజగత్త్రయజయప్రభావా । ఆదేవేంద్రుఁజెఱ

నిడె నీకొడుకలకాపతియలికిపుష్పకమొసఁగె । నాదరింపువరి
ఇుని యమునికి భయము నొందనిదెంతనిరిహితులు, వినవె. 2

మయుఁడుబాలామణినీకొసఁగి, నయముచాలాగాంచె
నీ । దయనుహనుమంతుఁ డిటుచేసెనని, దనుజలోకపాలా । మ
యమునఁబడనేలకోఁతియనియే, మఱియుంటిమతఁడందునబ్రది
కిచనె।నియమింపు మొనర్తు మిల నమర్త్యగ, నిర్వానర గానని
రసురులు వినవె. 3

నిదురదేరికుంభకర్ణుఁడు, చదురుఁ జేరియీమాటల ।
యుదుటగాంచిరావణునిఁ దిలకించిరోదోసకారి । పదరియేపనిఁ
జేసితివిదీన, ఫలమేమినీకిదె చేటుకాలము । చిదచిదాత్మకుఁడు
రాముఁడు శ్రీహరి, సీతాసతి శ్రీదేవియనెను. వినవె. 4

రామసౌమిత్రులఁగపులసం, గ్రామభూమిఁబొరిగొందు ।
సామినేఁగల్గినీమదికివి, చారమేమిా । శేముషీజితాబ్జజయని
యింద్రజిత్తు వల్క నత్తఱిని భాగవత । గ్రామణివిభీషణుఁడు
శేషాచలకాంతాంఘ్రులెదనిడిసభకుఁజనె. వినవె. 5

3. కల్యాణిరాగము - ఝంపాతాళము.

పల్లవి.—కాళీ విను సుజ్ఞాన, జనమానసకాసారకేళీవిహార
మరాళి.

అను.—మేలుగోరిసురారికోమలాంఘ్రులకుఁ, గేలుగదియించి,
విభీషణుఁడన్నమన్నన । చాలఁజెందిసభికులఁదిలకించిదనుజే,
శ్వరుఁడుకామాతురుని గాంచి పలికె శ్రీ. కాళీ.

రావణాయీకుంభకర్ణుఁడునీయింద్రజిత్తు మహోదరమ
హాపార్శ్వులు । దేవాయీకుంభనికుంభాతికాయులీ, దేవాంతక
నరాంతకులుమొదలౌవీరులు, నిను । గావలేరారఘుకులేశ్వరుని

ఖారి, నీవుపడు వేళనిను సీతయనుబల్గాము। గావుగొన్నదివెర
వెన్న మఱిలేదుసీత, నీవలెఁజూరగావలెఁ హరిశరణనె. కాళీ.

ఇనకులాగ్రణి బాణముల్ లంకాపురి, ఘనంబుగనిండి
రాక్షసులప్రాణముల్ । గొనకమున్నె జానకిరాఘవునకొసఁగఁ
దగు, కులగోత్రాకారులు నఖదంష్ట్రాయుధుల్ । వనచరులునిరు
పమబలుఁల్ లంకఁజొచ్చి, వారకగలంచకమును రామునకుసతిని।
మ్మనఘునీవుబ్రదుక, లేవుహరిసురేంద్రాదు, లాదరించిననిను
హరించురాముఁడనె. కాళీ. 2

రాముఁడె నీపాలిమృత్యువుపాతా, శలోకమునకేఁగినఁ
బోనిచ్చునా, యేమందునిన్ననినతమ్మునిహితోక్తుల, హితమా
రయనన్న కౌషధమురోగిమెచ్చునా । యామినీచరగ్రామణివిధివ
శుఁడై, యామెయివిభీషణునిగనియోరినేవొసఁగు । కామితా
ర్థములసమర్థత నొందిపొగరునఁ, గాఉలాడుచు వైరులఁబొగ
డెదవనె. కాళీ. 3

కలిగినాఁడు విభీషణుఁడనుశత్రుఁడు, ఖలుఁడుకృతఘ్నుఁ
డతనితోఁజెలిమి, దలఁపఁగూడునాదాయాది, చెడగోరునను,
పలుకునిజమాయె నొరుఁడిటుపలికినబలిమి । దలతెగవ్రేతును
బగదీరనసుర,కులాధమానినుగాల్పనేయని దశముఖుఁడు। పలు
కవినిరోషమున విభీషణుఁడునల్వురమం,త్రులును దానెగసె
నుగదాయతభుజుఁడై. కాళీ. 4

గగనమార్గమునందునిల్చివిభీషణుఁడు, గంభీరరవంబునఁ
బల్కెనురావణా । అగడుఁజెంది చెడిపోకుప్రియవాదినైహిత,
వాచరించుననుదిరస్కరించితివట్టైనా, తగినమన్ననఁజేసితిని మ
త్పితృసముఁడవు,దశరథతనూజుఁడై యవతరించెఁగాలుఁడు। జగతి

రూపరూపమైమహీ, జాతసీతయనఁగ జనించెనుజనకునింటననె నతఁడు. కాళీ. 5

ధరణీభారముఁమాన్ప సీతారాములు, దలంచిరి విధి ప్రేరితుఁడవై నేఁ । గలిపినహితవాక్యములు వినవై తివిప్రకృతి, కరయసాక్షిభూతములవెలిలోనుతానె। బెరయనానారూపనామ భేదముల,భిన్నునివలెఁదరువులందనలుఁ డొకఁడైన। కరణిరాగవ స్తుయోగమునరక్తస్ఫటిక,మనినట్లాహరిగుణాకరుఁడగునని. కా.

కాలమవ్యక్తముప్రధానపురుషులనఁ, గనాల్గుప్రధానపు రుషులచేజగము।లీలఁ దనరుభగవంతుఁడురాముఁడై సంహరిం చునిన్నునీవారితోనిదినిజమ్ము, బాలినేఁజనిహరికినేమమునమ్రొ క్కి, శ్రీలలరనుందుననివిభీషణుఁడువారల, జోలిమాలి, భ్రమ లఁదోలిశేషాద్రిపతియ,శోవిశాలునిసేవఁజేయునపుడె చనె. కా.

4. సావేరిరాగము - అటతాళము.

పల్లవి.—కామలీలాకార్ము, కవిజయభూశిలతా । ఖిలపావనను వ్రతా, హిమశైలసుతావినవే.

అను—ధీమంతుఁడగు విభీషణుఁడు నల్వురుమంత్రులతో వ చ్చిదివినినిల్చిరాముని। శ్రీమహితనాముని పాదనీరేజాతము లఁజూచినతుఁడై । రామరాజీవలోచన నాసామిరావినుమ నిపలికె ఘనముగను జెవులపండుగను. కామలీలా.

నేవిభీషణుఁడనీసతినిమ్రుచ్చిలినట్టి, రావణుని తమ్ముఁడను రామాఅన్న । చేవిడువఁబడితిగుణ, ధామాయింక నీవేగతి ఘనశ్యామాసీతా । దేవిరామునికిమ్మని దశముఖునితోఁ, దెలి పినఁజంపవచ్చెనురణభీమాఆ । దేవారికివెఱచినేవచ్చితినేనీ, నే వార్థము దేవదేవదీనులకు।నీవేదిక్కనినసుడివిని, సుగ్రీవుఁడితని

నమ్మకుముమా । యావిపగతుని యనుజుఁడుబలియుఁ డనఘునెల
విమ్ముద్రుంతు సచివులతోననియె రఘుపతితోవినవె. కామలీ. 1

ఇనకులమణిరవిజునిమాటవినినవ్వి, యనెనేఁదలఁచినమా
త్రమునజగముఁలనుజగత్పతులనిమిషమున ద్రుంతు, జననమొం
దింతువేగమునఁదెమ్మా । దనుజునిసకలభూతాభయదానకంక
ణముగట్టితినే లోకమున, ననిన । జననాయకుఁ బొగడి దినవా
థాత్మజుఁడో, యననావిభీషణనాముని దెచ్చికనుంపిఁప । గని
మ్రొక్కి రామునిఘనశ్యామునివిశాలాక్షుని । మనోజముఖా
బ్జునిధనుశ్శర,మహితకరుని ప్రశాంతుని లక్ష్మణాన్వితుఁబొగడఁ
దొడంగెవిను. కామలీ. 2

శ్రీరామరాజలలామ మ్రొక్కెదనీకు, సీతాహృదయా
భిరామా । ధనుర్ధారిపూరితభక్తకామా శాంతా, కారాయ
నంతశ్రీధామా నమ । స్కారము సుగ్రీవమిత్ర జేజేనీకం, జలిర
ఘువరసార్వభౌమాజగము । గోరి పుట్టింపఁజేరిరక్షింపవిరారి
శిక్షింపనీరీతులకాది । కారణంబగునీకునతి త్రిజగద్గురుఁడవైతగు
నీకుజో । హారనాదిగృహస్థవగునీ, కమితసాష్టాంగములుచేతు
హరీనుత వాగ్ఝరీయనెనువిను. కామలీ. 3

చరాచరభూతములు వెలితో వ్యాపక, స్వరూపమున
వశించియుండు । లెఱుఁగరజ్ఞులుమాయనుంచియొఱుక, మఱచి
జన్మమృతులుగాంచియెపుడు । తిరుగుచుందురు శరణాగతులఁ
బ్రోవవేదేవ, దయారసమునించిసుజనా । దరణీయముగాదు
ధరణీధరలోకసరణిశుక్తిరజతము కరణిభ్రమయని । యరయక
జ్ఞులుపుత్రదారగృహాదులందాసనేయుచు విష । యరతులగు

మురతుదనవిశోక, కరములగుసుజనుఁడిదిగనువరదాపాలితద్విర
దాయనెను. కామ. 4

నీవేయింద్రుఁడీశానుఁడాద్యంతమైనది, గ్దేవతలునీవణువు
కన్ననణువు । నీవుగొప్పవుగొప్పకన్న ద్రిభువ । నావళితలితంద్రి
వన్ననీవె । నీవాదిమధ్యాంతరహితుఁడవు పూర్ణుఁడవు నీవవ్య
యుఁడవు సుప్రసన్న శిరో । గ్రీవశ్రోత్రవక్షుర్నేత్ర,శ్రేణి
వజితుఁడవుమాయావాసనాసాక్షివి । నీవుద్రష్టవుశ్రోతవుగుణా,
న్వితపంచకోశాతీతుఁడవు । నీవనాశ్రయుఁడవవికారివి, భావర
హితుఁడ వాదిపురుషుఁడవు ప్రకృతి కవ్వలివాఁడ వనె. కామ.

మాయచేనిజరూపుముబువిడి నరునివలె మహింజూపట్టి
తివగుణియించుననుని । ర్నాయకునిగానునిలుచు, మహితధీ
యుతుఁడు మోక్షముగాంచు, గాన । నీయంఘ్రిభక్తియును
నిచ్చనచేఁగందు, నీచిత్సుఖపుమేడసంచు యోగి । ధ్యేయసు
జనవిధేయశుభనామధేయ, ప్రణతగాధేయనను బ్రోవుము । శ్రీ
యుతాంఘ్రిలకునతియనినుతిఁ, జేసినవిభీషణునిగనిరఘు । నాయ
కుఁడుహితముగోరుము, ఇపుడే మొసంగుదు దనుజకులతిల,
కాయనిపలుకనతఁడుప్పొంగె. కామ. 6

నేనుధన్యుఁడఁగృతకృత్యుఁడనైతి నినుగంటినీదయగంటి
బ్ర । హ్మానందము చేకొంటి జగతిలో నెవ్వఁడు నరువంటి
ఘనుఁడు । నేనొల్లసతీసుతసంపదలహరి నీయందేభక్తియుండ
వలెనంటినట్లు । గానిమ్మనన సురజానికి మదిమెచ్చి నేనెమ్మ
దిలోనిన్నెనమ్మితిననిన । వానిమది, సీతాసమేతుఁడనై నిల్తునను
టిలుఁడవైనను, ధ్యానించుభవజలధిదాఁటుము, నన్యమిాస్తవ
ముదీనిఁబఠించు, నతఁడుకోర్కులుగాంచునని. కామ. 7

నసుగన్న ఫలమిప్పుడేగాంచువీఁడు లక్ష్మణాలంకయేలిం తుజూడు, జలము । గొని తెమ్మభిషేకింతునేఁడుశిరుల, దనర దీవింతునీతోడుయెంత । దను కాచంద్రార్కులెందాక యిల నాకథ యెందాఁకనుండు, నందాఁకవీఁడురాజ్య । మనుజేయు నటంచు మనుజేంద్రుఁడుబల్కి, దనుజేశుఁ బట్టభద్రునిఁ జేసెమంత్రులతో । వనచరులలరిరినజుఁడాలిం । గనముచేసివిభీషణా రావణవధకు తోడుగమ్మనిప, ల్కినకీర్తిసాంద్రుఁ డగు శేషగిరీంద్రునిసేవయొనరింతమనె. కామ. 8

5. కాఫిరాగము - ఆదితాళము.

పల్లవి.—అళినీలకుటిలాల కాని । స్తులకస్తూరికాలంకృతఫాల ఫలకా, సఖిజనతిలకా. వినె.

అను.—అలపంక్తికంఠుఁడంపఁశుకుఁడను నసురుఁడటువచ్చివిను వీథినిల్చి । పలికె సుగ్రీవమహారాజ రావణుఁడునీ గరవు మనినమాటలనెను. అళి.

మంచికులమునజనించినావు కపిమండలాధిపతివైనావు । యెంచినాననుజ, సమునిగాను నెపుడునధముడఁగుడువకపోవు మోహించి రాకొమరుసతి దెచ్చితేనీ, కేమిపురికేగుమిఁక నీవు । మించిసురులులంకఁజొరలేరెంత, మీరనిదశముఖుఁడు దెల్పెననెశుకుఁ. డళి. 1

వానరులానుడివినిపట్టికట్టి వానిఁగొట్టిన నొచ్చిరామా। భానువంశాబ్ధిసోమ దూతల, వధ్యులనకజంపెద రఘువీరామ దయ । చేనివారింపు మనినభయమిచ్చితి వెఱవవలదనెనురామ । క్ష్మానాథుండుకపిసేనశుకుఁడరసి మాదొరతోనేమందుని నజయనె. నళి. 2

వాలిమాయన్నయెటులట్లనీవు । వధకర్తుఁడవసురాధ
మా । కాలమైవచ్చెనీకుసకులము, గానినుజంపురాముఁడనితె
ల్పుమా, యనిలీలనాదిత్యసుతుఁడు బలుకవాఁడేగి రావణుని
తోనుపమ । శాలియై యదంతయును దెల్పిన విషాదహృదయుఁ
డై యుండెడనుజపతి. యలి. 3

అటుమీఁదటరాముఁ డబ్ధియుప్పొంగుటఁ గనికనులెఱ్ఱఁ
గఁజేసి । కుటిలభృకుటిరైయపలికె కనుఁగొనులక్ష్మణ ననుగనక
వారాశిది । క్తటములాక్రమింపఁగడగెవీనిమ । దమడంతుఁగపు
లుశ్రమముఁబాసి । చటులగతినడిచిపోదురుగాకని చాపమెక్కు
డిమహాశుగముదొడిగె. నలి. 4

గడగడవడఁకెను బుడమిదిశలవిసెఁ, గడలిదివ్యతనువు
ధరించి । వడిగావచ్చిసన్మణులను రఘువరుముందరనుంచినమ
స్కరించినే । జడుఁడనుశ్రీరామశుభనామ నాయెడఁదప్పులను
మన్నించి । కడుదయఁగావుకావు భూతపంచకములకు జడిమ
స్వధర్మమనిపలికె. నలి. 5

నీవు నిర్గుణుఁడవవికారివిమా, యావివొతఆవిరాడ్రూ
పు । నీవంగీకరించి జగముల నేర్పునసృజింతువారనీవైపులో ।
దేవ నీసత్వమునసురులయిరివి, ధిప్రముఖులకునీవేప్రాపు । భా
వజారినికినుకచేఁబొడమెభవ్యగుణసాంద్ర రాఘవేంద్రయనె. న.

పుండరీకాక్ష మాయామనుజతనుండవనినిను దెలియఁ
గలదే । దండమేమూర్ఖులకుసన్మార్గదము పశువులకు మునుకోల
వలెనేనికనీ । దండచేరితిదండమయాశో, దండధారియుభయ
మిమ్మింకనే । నిండుభక్తిలంకకుఁద్రోవయయిత్తునీకనుచు సరిత్ప
తివిన్నవించె. నలి. 7

రిత్తవోదీమహాశరముదీని కిత్తతిగురిఁజూపుమనిహరి । రొత్తి బల్కినన్ను బాధించుచు నున్నారుఖలుద్రుమకుల్యమనుదరినా । మొత్తముపై వేయుమనిపల్కెను సముద్రుఁడు రఘువీరుఁడు నలరి । సత్తుగ శరము నేయ నాభీరుల, రిత్తఁజేసియపుడెపొదిఁజేరెనది. యళి. 8

చెలఁగి విశ్వకర్మసుతుఁ డానలునిచే సేతువొనరింపు మితఁడు । తొలుత నేవరముగొనెనిందుకని పలికిహరి కెరగిచనె సాగరుఁడుకడు । నలరెలక్ష్మణకపీంద్రులతో శ్రీ,సాచలేశుఁడ గురఘువిభుఁడు । నలునిజలధికి సేతువుగట్టుమని సెలవొసంగెనగ చరులు హర్షించి. రళినీల. 9

6. సురటిరాగము - అటతాళము.

పల్లవి.—రామలింగావృషభతు, రంగా రాజితాంగా. రామ.
అను.—కామితప్రద సత్కరుణాపాంగా, కామగర్వభంగా గంగోత్తమాంగా. రామ.

అమరాచలచాప అజ్ఞానాంధదీప । శమనాంతకరూప సుగుణకలాప అమితప్రతాప । శమితనమజ్జనజన్మసంచితపాప, విమతాంతకరూప విశ్వనిర్లేప. రామ. 1

బాలేందుకిరీట భవ్యజటాజూట । శ్రీలసల్లలాట శ్రుతిచయఘోట, త్రిపురదావకృపీట । లీలాహాస నిర్మూలితనిశాట, శూలాయుధఖేట సుజనహేమకూట. రామ. 2

సోమార్కానలనేత్ర సుందరీజనచైత్ర । హైమవతీకళత్ర, సన్నుతిపాత్ర కామలతాలవిత్ర । సామజాసురజైత్ర,సకలలోకసూత్ర, శ్రీమచ్చరిత్ర, శేషాద్రిశమిత్ర. రామ. 3

తాంకిటతకతకిటరిమరిస రీ,తహాతఝ్ఝంరిమపధత కుంద

ఝుంతారి తధపధమప. తాహతకిటతక, ఝుంతారిస్సరిమరీ సనిసరీసనిధప, తాంతకిట పధమనిధ పమధళాంగు ధిమితక దధిగిణతోం. రామ. 4

7. బిలహరిరాగము – ఆదితాళము.

పల్లవి.—వినుసర్వమంగళానయనకళా, విజితాంబుజదళశంఖ సుందరగళా.

అను.—ఇనకులమణి సేతువు మొదటనురా, మేశ్వరునొనరించి పూజించియే। మనుజుఁడు సేతుస్స్నానము, రామలింగదర్శన సన్మానము। గనునతఁడుపంచమహాపాతకము, లనుజయించు నాధయనటంచుఁ బలికెను. విను.

నరుఁడు కాశికిఁబోయిగంగాజలముగొని। యరుదెంచిరా మేశ్వరునినభిషేకించి। బరువు జలధిలోఁబడవైవ బ్రహ్మప్రాప్తుఁ డౌననియాకరణి। తరణికులాబ్ధిసోముఁడు శ్రీరాముఁడుపల్కఁగ దరుచరులుత్సహించి చలము రెట్టించి। గురుగులగతిదొంతరగాఁ బలుగిరులుతరగతిఁగొనితరలగా। అరుదుగ నలుఁడందినాఁడు సేతువా, నరిచెనోజఁబదునాల్గుయోజనములిఁక. విను. 1

ఇరువై యిరువై యొక్కటియిరువై రెండిరువయిమూఁడు। మరునాడు మూఁడవనాఁడు చతుర్థపంచవా। సరములశతయోజనములుకపులు సేతువు పరువడిగట్టిరిజూడుమారి। వరిపరివృతు లయిదా, శరథులుహనుమంతాంగదులనెక్కి మైబోదల। మెఱసి సువేలాద్రికిఁ జనికాం, చిరిపరిఘుధ్వజతోరణమణీ। హీర క్ష్మాయప్రాకారసౌధగృహావరవిటంకధ్యై తనరులంకఁ బొంకము. విను. 2

పదితలలనుమణికిరీటములుంచి చెవుల స్వర్ణకుండలములు బెట్టిచేతులఁ । గదియరతనాలకడ్యాలుగీలుకొల్పి కలితాంగుళములనుంగరములు । పదిలపఱిచిఱొమ్మున వేల్పుటేనుఁగుకొమ్ముపతకమైతనరార ఘనరుచి దేరఁ । త్రిదశులఁగెలిచిన బీరముతనపాదమునఁదగుగండపెండేరము । చదురనుత్తర గోపురమునిూఁద దశాననుండు కొలువుండె నిండుమనమున. విను. 3

పాఠాంతరము.

చలువగొడుగులనీడ రావణుఁడు వి, శాలసౌధముననుండ. యోధవరులతో. విను.

అపుడుశుకుఁడనుచారుఁడా రావణునిగనివిపులమౌదనుజ సేనకు కపిసేనకు । నెపుడుసంధిగాదు దేవాసురులవలె నిఁకనొక పనితడవుసేయకు । నృపకుంజరునకు వైదేహినిచ్చుటొండె జగడమిచ్చుటొండె రాముఁడుసుగుణాభిరాముఁడు । విపులాత్మజనే బలముఁగొని వెఱువక దెచ్చితివా, బలము । ఇపుడుజూపునీసతుల లంకరమియింపుమని నీతోఁదెల్పుమనిపలికెనని. విను. 4

శ్రీరామలక్ష్మణులుసుగ్రీవవిభీషణులు చెలఁగినల్వురొక్కచో నున్నారుచూడు । వీరెలంకనశింపఁజేయఁజాలుదురితర వీరులనేకులున్నారెన్నుచో । సారమౌప్లవగసేనసంఖ్యసేయనాతరమా, మేరుమందరతుల్యులు, యోధాగ్రేసరులు । చేరివిను లంకకెదురై పలుమాఱుదల్పుచు ధృతికిఁగుదురై । మీఱి యూథపులు నూఱువేల్గొలువ, మెలఁగునతఁడుదివాకరసుతుఁడనిపలికె. విను. 5

ఇతఁడగ్నినందనుఁడు సేనాపతినీలుఁడు, ఇతఁడు వాలికొడుకంగదుఁడుయువరా । జితఁడక్షహంతయా హనుమంతుఁడీ

ఘునుఁడెసీతనీక్షించిచనెరామునికడకు। ఇతఁడు శ్వేతుఁడురంభుఁ
డితఁడుశరభుఁడుపనసుఁడు।ఇతఁడుమైందుఁడుద్వివిదుఁడు యో
ధాగ్రేసరుఁడు । ఇతఁడ విశ్వకర్మసుతుఁడునలుండీ, బలములెన్న
లేఁడీశుఁడు । అతులశౌర్య లతిబలాఢ్యులందఱు, చతురులసుర
వధకు దనుజవర యనియెను. విను. 6

ఇరువదియొక్క వేలకోటు, లిరువదియొక వేలశంఖము।
లిరువదియొకవేలబృందములు సుగ్రీవునిమంత్రి । వరసేనలసుగ్యల
బలములెక్కపెట్టనా, వశముగాదు, రేయుఁబగలుఁ । బరమా
త్మఁడాదినారాయణుఁడు రాముఁడు, పరాపరశక్తిభూపుత్రిలోక
జనయిత్రి । మఱివారివలనజగముసం, భవమాయెవారితోవై
రము కొఱగాదఖిలమాతసీతనీవు । గోరితెచ్చుకొనుటకార్పిచ్చు
తెఱుఁగనె. విను. 7

జలబుద్బుదమువలెఁజంచలముసంసారము, క్షణభంగు
రముకాయము, పంచభూతముల । వలనైపంచవింశతితత్వాత్మక
మైజడమై, పొలుపొందుబట్టి తెలియమాయము । ఇలనెవఁడు
దీనియందుమమతసేయు, మలమూత్రాదులగంపరోతకొంప,
హాంకృతితెంప । సలుపుటేమిటికికలుషముసుఖా। దుఃఖెందునే
ది యదిదేహము కలుగకర్తవనుటజీవునకు జన్మలయంబులటు
గానమమతలణఁపుమనె. విను. 8

అతిశుద్ధమతినిర్మల, మాత్మవిజ్ఞానరూప, మచలమవ్య
యంబుస్వజ్ఞానమున । వెతఁజెందిజీవుఁడు మోహితుఁడౌగానసీ
వుస, న్మతిచేనాత్మననిశంబు । నుతియింపుదారపుత్రా, దులయం
దువిరక్తిఁజెందు।సుతుఁడవువిశ్రవసునకు, సుఖములొసతమనకు ।
క్షితి సుతరామునకిచ్చి రాజీ, వాక్షుని మఱుంగుఁజొచ్చి ।

బ్రతుకు మిల శేషశైలపతి, భక్తిరావణాయనిబల్కె శుకుఁడా
యెడనిఁక. విను. 9

8. అసావేరిరాగము - అటతాళము.

పల్లవి —పాలతియీచరితము, పాలఁతీతిలకింపవె.

అను.—లలితములౌశుకుని, పలుకులువినిపది, తలలవాఁడలిగి
శిఖవలెనైవానితోఁ। బలికెఁబ్రియమాడిబ్రతికెడినీవు, సిగ్గు
లేకజగత్ప్రభునినసుబోధింపవచ్చేవు, ఇపుడెచంపుదునిను ।
దలఁపవధకర్తుఁడవుగావిఁకఁ, దలఁగిపోమూఢుఁడాయనవి
హ్వలతచేఁజనె శుకుఁడుమును బ్రాహ్మణుఁడు వానప్రస్థగతి
నుండె. పాల.

సురలకుమేల్కీడ, సురులకు చేయఁగసరణిశుకుఁడు సేయు
జన్నములుజెఱుపవజ్రదంష్ట్రుఁ। డరయఁగనొకనాఁడా, ధరణిసు
రునిడాయనగస్త్యముని । యరుదేరఁబూజించి యతఁడారగించి
పొ, మ్మనమునియొప్పిపాయసాన్నముసేయ । తరివేచివజ్రదం
ష్ట్రాసురుఁడగస్త్యుఁడైవచ్చి, తగమాంసాన్నము వేయుమని
వేఁడిన । త్వర ఛాగమాంసమువంటకమువండిరి, మునీశ్వరుఁడు
భుజింపనయ్యెడవచ్చి కూర్చున్న । తఱిశుకునిభార్య నావేశిం,
చిరక్కసుఁడువానికి । నరమాంసమిడిచనియెభ్రమియిం, చి
కూడుకూరలుముని । వరుఁడరసిమనుజామిషమోగ్యమిదిపెట్టితి
వనిశపించెన । సురవగుమనుచు నెఱుఁగననిశుకుఁ, డరువఁగా
ధ్యా, నించిమునిపలికె. పాల. 1

అవిచారముచేసి, ట్లయ్యెనానుడిదప్ప దనఘుత్రేతాయు
గమున, రావణుఁజంప । రవికులమునహరి, రాముఁడైపుట్టినీ,
రధిగట్టుసమయమున, దశముఖుఁడంపఁ । దవిలిద్దూతకృ, త్య
మునకుఁజనిరాముని, దర్శించెదవుముదమున, నకలంకమా । న

వనీసురత్వమునీ,కబ్బునని చనేఁగుంభ, భవుఁడుశుకుఁడావిధము న, సద్ద్విజుఁడయ్యె । నవలమాతామహుఁ డగుమాల్యవంతుఁడు, సవినయమున దానవవిభుని గనిరాజా, అవనీసుతపురిఁ జేరి, నదిమొదలుదుర్నిమిత్తములొాద, వెవినాశకరములై మేఘములు, గురిసెనెత్తురుజడి, శివలింగములు రోదనముఁజే, సెడికరుల కొమ్ములునల్లనై, నవియావులీనెఖరములఁగని, గవిసెనెలుకలుపిల్లితోననియె. పొల. 2

ఒకవింత దనుజేంద్ర, యొకబోడిమగవాఁడూ, రికనిల్లిల్లు దిరుగునిర్భయమున, వికటదంష్ట్రానన, వివరము దెలిచుచు, నిక్కాకులముమను తె, అఁగునినుసేతను, సకలేశుఁడగు రామ, చంద్రునకిచ్చిమ।చ్చికవచ్చినీమఱుగుఁజొచ్చితినను । అకుటిల కరుణాఢ్యుఁడై, నిన్నుగాచు శ్రీహరిరాముఁడైపరఁగు, ననితత్త్వము । ప్రకటముగామాల్యవంతుఁడు దెల్పరో, పకపాయితలోచనుఁడై రావణుఁడుమా । టికిదిక్పతులగెలిచినానవనీదేవమునిరూపుని । ఒకపేదమానవునిరాఘు, వునిశరణొందునామి । న్నకలంచములురిపులచేఁగొని, నావేమోగాన పొగడదెవరి, నీకబుద్ధిగాదుడుగుతాతని, యొంచినాను పొమ్మనిన నతఁడరిగె. పొల. 3

రావణాసురువైభవముఁజూచి, రాముఁడు లక్ష్మణుని।చే విలుగొనియర్ధచంద్రాస్త్ర, మావింటదొడిగినిండారదీసియేయ । నదియసురాధిపుపైఁజనియొక్కటి పదినూ । రై వెయ్యిసంఖ్యలను గడచి, పదితలల కిరీటములు బడగొని వెలిగొడుగుల। వేవేగద్రుంచి యవలీలఁబొదిఁజేరెశర । మావేళదనుజాగ్రణి, సిగ్గునగుందీ। వేవేగనంతగపురావాసమునకేఁగి ధీవరులవెరవరుల

శావించి, భావించి । లావునిర్భయముశిరోత్సవమునాపైదయ యుఁగల దేవీపలకు వారలాహవము, సేయఁజనుఁడుమదా । జ్ఞావిముఖులరణభయులఁబీచమ, ణంతునన శేషాచల । దేవుఁ డగురాఘువుని చేసనిఁ దెగిన మేలనితలంచికందఱుఁను. పాఁ. 4

ప్రథమయుద్ధారంభము.

9. నాటరాగము - ఝంపాతాళము..

పల్లవి —గౌరీవచోజితశారీవినుశ్రీమిాఁజీ.

అను.—శూరు, లైయనికివివిజాపు లేఁగుచోరణ । భేరీ, మృదంగముల్, పృథులశంఖారవముఁల్ । వారక మ్రోయించి మహిషఖరహరికరి, వాహనములనారోహించి, ఘన । వైరి భయదకరవాలగదాశూలభిండి, వాలచాపములు, ధరించి యాయతంబైరి. గా.

అటకుమున్నే రాఘు, వాజ్ఞ చేవానరుల్ । పటు ఘోష భీషణ, స్ఫుటశౌర్యులై మహా । విటపముల్ బలుగిరుల్, బెక లించికొనివచ్చి।కుటిలరావణబలము, గూలు రాముఁడు గెల్చుఁ। జటులజయమొందు లక్ష్మణుఁడినజుఁడరినోర్చు । నీటుజూడుఁడ టుంచుఁదలపడిరరులతో, నేపుమిాఁరికరణమొనరించునా।ర్భటుల హానుమదంగదనీలకుముదశరభనలజాంబవత్సుషేణాదియోధ వరులు. గౌరీ. 1

లంకవాకిళ్లాని, లావుమైకపులుని । శ్శంకనసురులనఖాస్త్రములవిదళించఁగా । బింకములుదనుజులై, మ్మెయిఁబల్కఁన లిరేగి । పొంకమాపురద్వారములవెడలియసితోమ । రాంకుశ శరాళిచే, నగచరులగీలించి । అంకెలువైవఁగనిప్లవగులహితుల ఛీ, రంబడంచిరాజితస్థలినిబహు । పంకమై మేదోమాంసరాశి

నెత్తురు, వంకలై పఱచెమహాద్భుతముగనయ్యెడను. గౌరి. 2
మరలిదితిజులుకరుల,హరులఁదేరులసతి । త్వరగఁబురికొ
ల్పసం, గరకేళిసల్పిర । త్తరివనేచరులున, ట్లనఁబేర్చిరిజయే
చ్ఛఁ । తరుచరుల్రామభ,ద్రదయార్ద్రదృష్టిచే । నెరపుబలము
నుగల్గివెలసిరమృతముఁగొనిన । సురులవలెరావణా, సురుఁడలసీ
తాచోరుఁడైనపాపమువలననిశి । చరులు, దొరలుదరలిరిలఁజతు
ర్థాంశశేష, సైన్యములుబఱచెభయద్రుతంబులయికలఁగి. గౌరి.
తనబలములిట్లౌటఁ, గనికనత్కోపుఁడై । ఘనుఁడింద్ర
జిత్తుమే, ఘములలోడాఁగిక్ర । న్ననశితాశుగవితా,నములొలి
వర్షించెఁ । వనజసంభవునివర, మునఁగన్నబ్రహ్మాస్త్ర । మున
మర్కటానీక, ములనెల్లఁబడనేసె । నినకులమణికోదండదీక్షా
గురుఁడ, య్యనుబ్రహ్మాస్త్రమునుమన్నించి, త । క్షణమూరక
యుండిస్వబలములుగూలుటరసి । యనలసన్నిభ, జ్వాలద్భయద
నేత్రుఁడయ్యె. గౌరి. 4
ధనువుఁదేలక్ష్మణా దనుజభస్మీకరిం । తునుబ్రహ్మా
సాయకం, బునఁజూడునాబలం । బనశేషాద్రిపతిబ, ల్కినవాఁ
డుజననంత । వనచరులుపడుటఁగనుఁ, గొనిరాముఁడడలిరో
హనుమంతక్షీరాబ్ధి, కావలదివ్యౌషధి జనకమగుద్రోణనామ
గిరి గలదదివే, గొనివచ్చికపులఁబ్రోవు, మనఁ, బావనిజవ,
మునఁజనితెచ్చి, వనౌకసులసజీ, వులఁజేసినగముమున్పటిచో
నిడివచ్చె. గౌరి. 5.

10. ఆరభిరాగము - ఆదితాళము.

పల్లవి.—సారదయాధురీణసంగీతవిద్యాప్రవీణావినవే.
అను.—ధీరులైనవారలుచెలఁగిభీక । రారవములనుజుంకెలు.

వైచి। మీఱినవిపినిరావణుఁడు మదిని, నారసివందురి రాముఁడు
నాకెన్న దేవతానిర్మితుఁడైనవైరి। పోరనతనిఁజంపయూథపు
లెల్లఁ, బొండిటుసేయనివా, రిఁ జంపుదుననెను. సార.

రావణానతిసబలులై చనిధూ, మ్రాక్షయూపాక్షశోణి
తాక్షమ। హావీరమహాకాయప్రహ, స్తాకంపనమహోదరమహా
పార్శ్వులు। దేవాంతకనరాంతకాతికాయ, త్రిశిరప్రజంఘ
కుంభనికుంభు। లావనచరౌఘము, తోఁదలపడిరా। రావీరి
యద్భుతరౌద్రరసములే, మనందగు గదా ముసలాశుగతు।
రీవిశేషసాధనాళిచేవిద, ళించిరిదానవులుకపిసేనాపతుల. సా. 1

మర్కటుల్ బలియురై కొండలఁబెను, మ్రాఁకులఁ బండ్ల
గోళ్లఁబిడికిళ్లఁ। గర్కశపదఘట్టనశిలోరు, కరకపోలోదరము
ఖాంగములగల। మార్కొనివైచిమోదికఱచిఱిరి, మర్దించిత
న్నినవెఱనసురులె। దుర్కొనరైరిలంకకై పాఱిరి। కుర్కుర
శబ్దములాబలీముఖులు, కొలందిడకబలుతఱిమిన ప్రహస్తుఁ।
డర్కకులచంద్రముదితాగచరబ, లాంబుధిఁ జెల్లెలికట్టకై వడి
నిలిపె. సార. 2

ఒకనిఁబడిటనూటవెయ్యింటవ। నొకసులనొక్కొక్క
ములికిఁగూల్చి। నికషాత్మజమంత్రిజయప్రశస్తి నెఱయనీలుఁడద
లించి పేర్చికడిమిఁ। నొకతరువుఁబూనివానితేరుమీఁ, ధికిఁబోయి
సూతుఁ జంపిహయముల। మకురడఁచివిలుద్రుంచ నిలనిలిచి,
తికమక నొందకనాగకేతనుండిభంబుగతి రోఁకటనడువ నీలుఁ।
డొకటనొలసి తెలిసిపెఁ గిరివైచి, యుఱువడి రావణు
మాతులుఁ బొరిగొనియె. సార. 3

తలలువీడరక్కసుల్బర్వఁగని, తారాసూనుపై నరాంత

కుఁడు। చలమున హయముఁదోలి శక్తి నేయఁ, జలమున నంగ
దుఁడు వాజిపడనడచెన్। తలకొండక వాఁడురస్థలిఁ బిడికిటన్
వ్రేయ సోలివాలికొడుకటఁ, దెలివొందిముష్టిన్ బొడువఁ గుండి।
వాలిసెనరాఱియు దేవాంతకుఁ డప్పు డంగదునిదాఁక హను
మంతుఁడాఁ। కలిగొనినపులోయనన్ ఎడఁజొచ్చి ఘనుఁడగు
దేవాంతకుని రూపమడంచె సార. 4

అంతకాభీలుఁడగు నీలుఁడు పెల్లార్వ మహోదరుఁడ
దల్చితన। దంతినిథేయనిడీకొల్పి పరిఘ తాటించినఁ గపిసేనాపతి
నొచ్చి పంతంబుమీఱ నగంబు గొని స, త్వరంబుగ నేయఁగ రితో
నొరలి। గంతుగొనె మహోదరుఁడంతనె జంతరమునం ద్రిశిరుఁడ
నిలసుతుని శరావృతుని జేయనతఁడరదమిం। తింతలుగఁ జేసి వారి
మూఁడుతలలిలఁ గూల్చె వజ్రము గిరిం గూల్చులాగున. సార. 5

అంజనీతనయుని గదన్ గొని ధూ, మ్రాక్షుఁడేసిన బిట్టలిగి
ప్లవగ। కుంజరుఁడురుశైలము దెచ్చి వైవఁ, గూలె వజ్రధారఁ బడు
బలునికరణి। కెంజాయకనుల్మిడిబడిన బొమలు పెంజీఁకటి నేలు మై
తొడవుల। రంజిల నకంపనుఁడు తేరెక్కి వీకన్। శింజిని మ్రోయించి
పావని మైశితాస్త్రములఁ, జించఁగ సకోపుఁడై ప్ర।భంజనాత్మ
జుఁడు మ్రాని చేవాని, భంజించెన్ దేవతలు జేజేయనఁగ. సా.

గదఁబట్టుక ద్రిప్పి మహాపార్శ్వుఁడు కాలాగ్ని సన్నిభు
బుషభు నేయఁ। జదికిలపడి మూర్ఛిలి తేరి అమ్ముపృథులకీశ వరుఁడు
బొడువ వాఁడీల్గెన్। విదితుఁడై మహాకాయుఁడరదంబు వెసం బఱపి
సజ్యకార్ముకుఁడై। బెదరకుఁడీ కపులారా వినుఁడీ। కదనము వీరాగ్రే
సరుఁడగు రాఘవేశుతోఁ గాని సేయమాతం। ద్రిదివిజుల గెలిచెఁ
గైలాసమెత్తె, నేపను గావుననలఁతిగాననిపల్కె. సా. 7

అంగదుఁడు మహాకాయునిగనియా, హాఁ జాలేలమిూయ
య్యను నెఱుంగుదుఁ దోఁకను జుట్టిపయోధి, లో ముంచఁడె మా
తండ్రి మున్నెఱుఁగవా। వెంగలీయనుచుఁ బాదపము వైవ, విశి
ఖంబునఁ ద్రుంచి బాణవృష్టి। నంగదు ముంచి గదఁ గొనసాల
యుఁగ। చొంగదొరంగఁబడెఁ గపులడలఁ, సురారిదైదింటఁ
బడిట నొకటఁజె। లంగి మాఁటనూటవలని, లగవయగజగ
వాతూనిల సుతాదులనేసె సా. 8

అంతనంగదుఁడు తెలివొందిఘన, గదాయుతభుజుఁడై
మహాకాయుర। థాంతమునకుఁజనిహారిసూతకే, తనచాపముల్
నుఱుమాడె నిర్వ్యాసుగదల్। వింత గాఁగొనిపోకనవివాడియయ్యె
వియఁ మల్లయుద్ధమునదుందుభి। నంత మొనర్చిన వాలియన
లావునకు నందఱసద్దనుజుఁ బొడిచివడిఁ రణోర్వీఁదలఁద్రెవ్వ
శ్రీరఘురాము। చెంతకేఁగిమ్రొక్కిన వాలిసుతు శేష గిరిం
ద్రుఁడు గౌఁగిలించెను జెలఁగి సారద. 9

అతికాయయుద్ధము.

11. శ్రీరాగము - త్రిపుటతాళము.

పల్లవి —ఆర్యసమ్మతమైహితంబగు, నార్యయీచరితమువినవే.

అను —శౌర్య, ఘనగాంభీర్య, సమరచా, తుర్య, దిసహాయుఁ
డై యతికాయుఁడై। శ్వర్యవిభవములనుసరింపన, వార్యమై
గుణరవము మ్రోయఁ। సూర్యనిభమగు రథముఁబఱపి
య, సురావళినోడఁకుడనిపలికె. నార్య.

బాణా, సారమునవనచర సేనా, నాయకులత్రుళ్లఁడఁగిం
చిదీ, నానాథులఁజంపకరామత్మ్మానాథు నెదిరిసు, జ్ఞానమూహించి
రావణసూనుఁడదలించి। మానమేలేదు, ఏనెళవుగాదు ఏనీతి

యురాదు, మాతో వాదుఁ। బూనిమానిసివైనావు గుణహీనుఁ
డవుకులగోత్ర మెఱుఁగని। వానికిపుడొదవెనిన్నియును,సమానుఁ
డవె మాతో ననిపలికె. నార్య. 1

మీనై, యంబుధిఁజొచ్చినా, గాని, చట్టుమోసినాగాని
క్షోణిక్రోడీకరించినాగాని, మానెక్కిపండ్లిగిలించినా। గాని, భి
క్షుఁడవైనటించినఁ, గానిగూనిబాపఁడవైనా। గాని, దొరతనము
మాని, మానివైనాముసలివైనా। గానీ, శాంతిగొనిపోరుడిగిన
గలికివయినాగాని నినుబో।నీను నీమీఁదనిడినతలఁపు, మానన
నెహరితో నసురవరుఁ డార్య. 2

జ్వాలా, భీలంబౌదావాగ్ని, లీల, లక్ష్మణదేవుఁడెదిరించి।
యేలరా పడుచరజ్జులుచాలా, ప్రేలెదవుచక్కఁగానిలువునీక్రొవ్వ
డంతు జేజేలలరననిన। చాలు, సౌమిత్రి, గోలవీవు పెక్కుల్
ములతెలుఁగు, లెఱుఁ, గవుజరుగు। కాలభుజగాభశరజాలము,
పాలుగావలదనదనుజును। ద్వేలఘాలమున నెత్తురొలుక, వాల
మ్ముగిలించె లక్ష్మణుఁ డార్య. 3

దానబల్ నొచ్చియీఘనుఁ, డేనన్నోర్వఁగఁ జాలునని,
యంప। వానచేముంచెరావణి, రామానుజునతఁడ। స్త్రానలముచే
దానిమాన్పిఁగవానిమైతూఁపుల। వేనవేల్నించఁగా నిష్ఫల
మయ్యెహీనునకుఁ జేసినమేల్కారణినా। లోనపవనుఁడు వచ్చియ
జుచే। దానవుఁడువజ్రకవచముగొని। పూనెనని తెలిపిచనరఘు
కులుఁ, డానిశాటునికవచమునుదునిమె. నార్య. 4

ధీరుల్, దానవమానవరాజవీరుల్దివ్యాస్త్రముల్పరగించి।
వేరల్కఁ హరిహరికరికరి నొరసినపరుసున। పిరుతివక గెలుపును
బ్బునఁబోరిరరుదారఁగ। ఘోరశరక్షత శరీరులైగైరికాగ క్తశైల

ములన, నొప్పిరి కలన। నారినరిఁబోసి బ్రహ్మాస్త్రము దారమంత్రా
న్వితము గానిం। డారఁదీసి మనుకులుఁ డేయసురారిసుతుతలఁదు
నిమెుఁ దుది నది. యార్య. 5

ఆలో, దేవత లానందమునఁ బూలవానలుగురియించిరి।
చాలా, భక్తినతుల్ జేసినతమ్ము, నాలింగనమూని మైనిమిరెఁ గర
మునద, యాలోలుఁ డయ్యెన్నృహరి బాళిగపులుని, ర్వేలహర్షా
బ్ధిఁ, దేలి రదిజూచి, సైఁచక నేచి। కాలయములనఁ గుంభనికుం
భులోలిరణకేళినగచరులం। దోలితఅమినవారిఁజంపిరి వాలిత
మ్ముఁడునతనికొమరుఁడు. నార్య. 6

యూపాతుండు ప్రజంఘుఁడు మైందుతోఁబోరాడి రణో
ర్వ్యిఁగూలిరి। కోపోద్దీపితుఁడై శోణితాక్షు నిరూపఱ ద్వివిదుఁడు
బోడిచి పాదమునఁ బ్రామెఁ బ్ర। తాపమనువొంద బాపురే
యనిధూమ్రాక్షుని హనుమంతుఁ! డేపునఁ దెగటార్చ్చి, యా
ర్చెను బెప్ప। ఆపదలఁబడిపఱచిహతశేషాసురులు రావణునకె
ఱుఁగ। రూపించిరతి కాయుఁడీల్గుట, యును శేషగిరిపుని రాముని
జయ. మార్య. 7

రావణుని ప్రథమయుద్ధము.

12. గౌళరాగము - ఆదితాళము.

పల్లవి.—శూరిజనసౌఖ్యదాయినీ యా, సుచరితము సుధీ సు
వ్రతము కాత్యాయనీ.

అను.—పోరనతికాయాదిఘనుల్ బడుట, కారాటపడి రావణుఁ
డుకసుల్స। మారసంయు తాగ్ని నెనయగా, ఖరారిపైఁజనఁగా
మదినెంచిపగ। మాఱనింద్రజిత్తులంక కాపిడిసమిదూర్జితం బై

బలంబునడువఁగ, భూరి సాయుధమగురథమెక్కి, పొగరునని
క్కి, నడచెను ద్రొక్కి సూరి.

వింట, గొనయమిడికపులనదరంట, శరములనేసి చంపె। దంట, యనుచు నినసుతాదులవెంట, నంటి । మంటఁదరునారాచములచే మదమడంచిబెబ్బులివేరాఁకట । నొంటిఁబడి వచ్చు పోల్కిఁదశా, ననుండు హరిగదిసెనదిగని త్రిదశ।కంటకు నెదిరి విభీషణుఁడుగదాకనద్బాహుఁడై తాఁకనతనిపై । నంటిన పగమ యదత్తశక్తి, నన్నసశక్తి, నేసెనుయుక్తి సూరి. 1

అయ్యొ, స్త్రముగనినాచేవర మియ్యఁ, బడినతఁడు వధకు దగఁ। డయ్యా, యనిన సౌమిత్రినృపు నెయ్యమెఱింగి । చయ్య, నఁబిఱిందికి విభీషణునొయ్యఁ, దిగిచివిల్గొనియనికి గ।రియ్యంబై నిలచెశక్తివచ్చి, నరేంద్రసుతుఁ జొచ్చి వెలిఁగెను హెచ్చి। డయ్యెఁడయ్యొ సకలశక్త్యాశ్రయుం, డనంతుఁడుహరికి తనువ్రు నగునతని । కెయ్యెది దుర్భరంబటులైన, నిఁబడెదాన, నరభావాన. సూరి 2

సోలి, పడియున్న లక్ష్మణుని, జాలి కరములనెత్తఁ బోయి । వ్రాలి, రావణుఁడుసిగ్గుపడే, జాలి జగతికి । మూలమైతగు విరాట్పురుషుఁడై, పాదలువిష్ణుగదల పగసురారి । కేలీ, లనగు రావణుగనియొకింతలోనఁజని, పావనియశనిఁ। బోలు పిడికిటనుబొడువమోకాళ్లు, భువిఁ మోదఁబడి యతఁడు ముక్కులఁ । జాలరుధిరముగ్రక్కలక్ష్మణుఁ, సామీరిఘనుం, డైకొనిచనెను. సూరి. 3

రామ, త్మోనాథుఁడనిలజుని, సామ, ర్థ్యముఁబ్రియముఁగనిపొగడె । భీమా, టోపమున ధనుర్ధరుఁ, డైమారుతి

నెక్కి । కాముగెలుచునాటి, రుద్రునివలె, గదియఁ దెలిసిదనుజ
కిరీటి మ । హాహర్షమునఁ దేరెక్కి రాగ, నరాధిపుఁడు బాగా,
అదల్చిపోగా । పామరాధమా బ్రతికిపోలే మపరాధముస్వాసర
ముఁడనైన నా । కేమిటికిఁజేసితివినిసుభళీ, యిలకిడుదు బలి,
యనెఁగడుఁగెరలి. సూరి. 4

శ్రీరా, మునినుడివినివాహనమై రా, జిలు హనుమంతు
నేనెఁ । గ్రూరా,స్త్రముల రావణుఁడు కపి, వీరాగ్రణినొచ్చి ।
భూరితేజోబలంబునవృద్ధిఁ, బొందెఘృతమ్ముచేనగ్నివలెఁ రఘు ।
వీరుఁడపుడంజనికొమరుని, వివిక్తసవ్రణునిఁ, గని రావణుని ।
తేరుగుఱ్ఱములుగొడుగువిల్సార, థికేతువులఁద్రుంచి యరచందు
రుల । కోరి యిలబడల్చెకిరీటము, ల్గూల్చెరవిసము, ల్లసత్ప్రి
భముల్. సూరి. 5

బాణా, వళినొచ్చి నావిపుడు, ప్రాణా, లతోఁబోశ్రమ
ముదీఱఁ । గోణా, ధిపానాబలమరయ, జాణ, వై రేపురా ।
కానీ, యని నృహరివలుకవా, కాండములనునొచ్చి సిగ్గరిక ।
రేణు, పతిమృగపతిచేఁ బడియరిందివిడువఁబడి, పఱుచుకై వడి ।
మానమేదిరావణుఁడుబాఱి కడువడిఁ లంకఁజొచ్చి మదినెంచె
నా । శ్రీనివాసుఁడేరాముఁడు ధరణి, శేషగిరిధని, యనఁబరగె
నని. సూరి. 6

13. తోడిరాగము - అటతాళము.

పల్లవి — కామసంజీవనౌషధికల్పలతా, శ్రీమేనకాసుతా వినవే.
అను. — ఆమీఁదవగచెరామచంద్రుఁడు, హాలక్ష్మణా హాయని
విలపించెను. కాము.

తాను విష్ణుఁడైననుమాయ, చేనుజగమునెల్లను మో
హింపఁ । గానుమదినెంచినెనరుమించి క్షోణిపైఁబడిమూర్ఛ
స్రుక్కియున్న। వానిఁ జూచి కన్నీరునించి । నానోముఫలమా
నాపెన్నిధానమానానీడనాతోడనేనీతోడఁ। బూనిరాఁదలఁచిని
నుబిలిచినగానిపల్కవదేకోపమా । నేనన్యుఁడనే కరుణఁజూడఁ
గదేనన్ను గన్నులలరగననెన్నృహరి. కామ. 1

అంత రాముఁడు, చింతాకులుఁడై ధీమంతాయోహాను,
మంతా రానా । సంతాపముఁదీర్చ, మాసంజీవినిపంతముతోఁ
దెచ్చిప్రాణములిచ్చియీ, పట్లతమ్మునిఁజేర్చుమా । మంతుకెక్కు
నీమహిమనిన కొం, డంతై పావని మ్రొక్కి చనె నాచక్కి ।
అంతయునుజారులవలనవిని, యసురపతి కాలనేమి గృహా ।
భ్యంతరముఁజేర వాఁడతని స, పర్యలఁదనిపి, కార్య మేమని
యడిగె. కామ. 2

రామానుజ ప్రాణ, మిమ్మారుతిదివ్యసామగ్రికిఁబోయె.
నామార్గమునవిఘ్న । మహామాయలుబన్ని, యీరేయిగడుపునీ
మేలుమఱువ న, నినదశాస్యునికాల । నేమిబోధించెనెన్ని,
మామారీచుఁ । డేమాయనట్లనెనేనసుమాన, మేదిరావణానీ
జీవన । మేమిహితసుతపౌత్రబాంధవు, లీల్గిరవనిజచేసిరులచే
నేమి, తను వేలహారికిసీత, నీరాజ్యము విభీషణుని కిమ్మనెను. కా.

మునినై యడవికిఁ జనినై దికకర్మఖనినై విజనస్థ, లినినై
తగుసునికి! గొనినై రాగ్యమునవిషయాసక్తి, జనునింద్రియము
లమె । ల్లనఁదిగిచిపరమాత్మ నెనయించిచిత్తమున। నినుప్రకృతికి
విలక్షణు, నిగాఁదలపోయు । మనఘుచరాచరజగము, బుధాళి
చికముకన వినఁబడెడిదేదిచతురా । ననుఁడుమునుతృణముతుద

యానిదివినుప్రకృతిజన, జననలయకారణమదియెమాయ, యనఁ
బడుననెనతఁడు, కామ. 4

శ్యామా, రుణశుక్ల, ధామా, కృతిప్రజల। నామా, య
సృజియించి, కామ, క్రోధాది। నామా, ద్భుతసుతులను, హింసే
చ్ఛాది। భామినులఁగనియదిబహు, బాళిఁజెందించఁ బరమాత్మ
నీగతులను। యేమియెల్లనియాత్మేశునందదిస్వగుణ। స్తోమము
నారోపించు దీపించు। స్వామి, నిర్మలుఁ డైనను ప్రకృతి,
సంగియై వెలిగని భ్రమసితను। దామఱచిగుణమోహితునిగా,
దలఁచితను దెలియు క్రియవినుమనెనతఁడు. కామ. 5

ఏకా, లమునవివేకా, ద్యహంకృతియైన, శ్రీకా, రణగురుని
చేకా, యిక మోహా। శోకా, దికము లేనివానిగాఁ దెలియఁ,
జేకుఱును త్తటి మరల్చిచూడ్కిఁగనునాత్మ, జీవన్ముక్తుఁడయి
ప్రాణి। ప్రాకృతగుణముల చేఁబడక నీవునిన్ను, పరిశీలించుయ
తూనీకళ। తూకరుణరతుఁడవయి ప్రకృతి, కవలివెలుఁగనియా
త్మనుఁదెలియు। నీకొదవుము క్తియదిబళువే, నిసగుణాత్మధ్యాన
మును జేయుమనె కామ. 6

ఉదయా, ర్కోజ్జ్వల, హృదయా, బ్జకర్ణికా, భ్యుదయా
సనమున, సదయామతిసీత। గదియనలరువాని, కన్దవయుదుకూలై,
పొదలువాని మెఱుపుబోలుచేలము వానికదలునందెల వాని।
విదిత, వనమాలాన్వితుని కౌస్తుభహారాంగదకటకకిరీటుని,
వీరాసనుని। ముదమొదవ కేలుదోయివిల్లు, మ్ములఁదాల్చి
కొల్చులక్ష్మణుతో। సదరహాసముగఁబల్కు రాము, చంద్ర
ధ్యానింపు, మధిపాయనెనతఁడు. కామ. 7

ఈరీ, తిగహరిచారి, త్రమువినుము, చేరి, శుభములవ్యా

రిజ, న్మానుసారి, గావచ్చినదురితౌఘములు, తారిచెడుగార్చిచ్చు।
దారిలోఁదూఁదికంట్లము నిల్చి హెచ్చునా। సారా, చారవిచార
పౌలస్త్యవీరవైరముమాని, భక్తిఁబూని। శ్రీరాముఁబరిపూర్ణ
నొకనిసదారూఢ భావభావితునిఁ। రీరసామరహితుని శేషా,
ద్రినివాసుఁదలఁపుమనెమారీచజుఁడు. శామ. 8

14. కన్నడరాగము - ఝంపతాళము.

పల్లవి.—శరణాగతసంభరణా। వరకుండలయుగళీకృతతుహిన
కరచండకిరణావినవే.

అను.—పరతత్త్వాశ్రయమహాత్మ్యాద్యసుధాత్వా। సరణిఁబల్కు-
కాలనేమిపయిఁ రావణుఁడు। కెరలితప్తఘృతంబునజలంబు
బడినక్రియ। మెఱసినినునీచుఁద్రుంతు నామాటమీఁరితి
వరులచే, లంచముబుగ్రహించి రామకింకరుఁడవై గురుని
పోల్కిఁబోధించెదవరరేయనఁగినుకవల, దంచుగదిలెవాఁడు.
శరణా.

హిమవన్నగపార్శ్వమునవనమురచి, యుంచికాలనేమి
మునివలెనుండెనుమించి। సమీరసుతునిభ్రమించఁ దలంచి।
అమితజవంబునను, గపివంశమణివై, హాయసాధ్వనేఁగుచో
ఋష్యాశ్రమముగని। తెమలితోఁవ, తోలఁగెననికలఁగి యాసం।
యమినడిగిపోదమనుచుఁ బోయితత్పాదములకు, మ్రొక్కి. దేవ
రామభద్రదూతనుహ। నుమంతుఁడనఁదగువాఁడఁదృష్ణాతు
రుఁడనుద, కముఁజూపుత్రావిపోయెదననిపలికె. శరణా. 1

అమృతోపమమాకమండలంబుతో, యంబుద్రావుఫల
నిచయంబుదినువినుతంబు। సమంత్రముగనిత్తు నౌషధంబు।

సమరతలంబునఁ బడినలక్ష్మణుఁడెలమి, నమరసర్వకాలవేత్తను.
గానఁదెలిసెను । శ్రమముదీర్పకరేపు బొమ్ము రేపకడనని। తమక
మున మౌనిపలుకఁగుంభజలమల్పము, కౌమరునసరస్సువటుని
బంపిరూపింపు । సుమహితయనుబవమానసుతు వెంటశిష్యునం
పిమడువుఁజూపిరమ్మనేఁగపటముని. శరణా. 2

కాలనాద్విజుచేననిలజుఁడుగాంచి, కోర్కెమించికనులు
ముకుళించిప్రవేశించి । జలంబుద్రావెనుసంభ్రమించి । బలుమకరి
మ్రింగెనుహరిప్రవరు తడఁబడకతండుహస్తములనడువక్ వెస.
మొసలితలబ । గిలిమృతిదైయెమదవతిదైయెచూపట్టె । బలియుఁడభ
వద్దయనుశాండిల్యశాపము, బొలిసెనేఘాన్యమాలియక్ సురాం
గనను । వలదుమునియనుచు నమ్మనిటముక్ గనిన, వానిజంపివి
జయముంజేయుమనియదిచనె. శరణా. 3

అతివేగమెయాంజనేయుఁడటుబోవ హాయిదేమియింత.
కురామియుపదేశమి । త్తుతత్వదక్షిణయీగురుస్వామి । కుతుక
మునందినమేలనక్ గొమ్మనుచుఁ, గుటి, లయతినిముష్టిఁబొడువ.
సురా । హితుఁడపుడు మతకములుబన్నంగమరున్నందనుఁడన్ని
వితగానొనర్చి కాలనేమినివధించెవి, తతమాయికునిభటుండు
మాయలక్ బడునే । శ్రితహితుఁడాక్షీరాబ్ధిఁదాటిద్రోణగిరి,
యౌషధములనుగానకగిరిఁదెచ్చె. శరణా. 4

ధరణీధరమత్తితీమారుతిడించిరామ, ధరణీశుపాదసరో.
రుహములజోహారు । శిరంబొరయ సల్పెనువేమాఱు। నర, హరి.
యాదరణమెఱయఁబ్లవగకే, సరికుమారుఁ గౌఁగిలించె సుషేణుఁ
డౌషధ । వరముగొనిసౌమిత్రికిశ్రీమీఱఁజికిత్స । నెఱపెనట.
నిద్రవోయి లేచినటులనెంచి, నిలునిలుదశాననపోరిగొందు నీవె.

చట, । జూరఁగలవసుననుజన్ము శేషాచలేశుఁడగురఘుపతిశిరము
మూర్కొనియెడనుంచె. శరణా. 5

15. ఉసేనిరాగము - అటతాళము.

పల్లవి — మాంగల్యమూర్తిలస, న్మానకీర్తిహృతాంగజార్తివినవె.

అ — ఉ, త్తుంగిరామభూజానిప్లవంగ, పుంగవులతోఁడనప్పుడు
విభీషణోపాయ । సంగతుఁడై పోరికింగడగె, నంగదాదులు,
తుంగగిరిశృంగతరుధరులై, సింగములభంగిని జెలంగిరి. మాం.

రావణుఁడు కొలువు, లోవసించి రాక్షసావళిఁ గాంచి
యనె రాముఁడునరుఁడా । భావింపమదిని, నారాయణ, దేవుఁడు
విధిని, ర్ణయమతనిచే । చావుశాకిదిని, శ్చయమిందు, కైవగ
వఁదుదినివిననరణ్యుఁడఁ । భూవిభుఁడుననుదిట్టి, మావంశ
జుఁడై హరినిను । నీవారిఁజంపుననిపూనెఁ, గావలయుపనిగాక
కుంభకర్ణుని । ద్రావణుఁదోడితెండనిపంపభటులేఁగి । వేవిధముల
బోధ, గావింపమేలుకొనిసురఁ । ద్రావిభుజియించిచనిసభన, గ్రజు
పదములకుమ్రొక్కెననుజుఁడు. మాంగ. 1

ఆదరించి తొడమీఁదనిడుకొని, యాదశగ్రీవుఁడని
రోఁదమ్ముఁడా । పోఁద్రోయరానివెతవచ్చెనిం, కేదిగతిదీనికియ
నిలోఁ గ్ర । వ్యాదజనితని, ర్మూలనమాయె, నీదుకృపాణి, చేఁ
గానిరా । మాడిశత్రులగర్వమడగ, దనిననవ్వియతఁడన్ననుగ
న్గొని, ము । న్నె తెల్పలేదాదీనచేటగుననినీ, తాదయితసాతు
న్నారాయణుఁడు ఈ । వాదులేలనారదమౌనియొకనాటినిశిగిరి,
మీఁదనేనున్నతఱిరానమ్రుఁడనై, యుదంతమడిగితిననె. మాం.

దేవతలుమీ చేవఁజెడిపోయి, రావణకుంభకర్ణాసురుల
చెట్టమీ । తోవిన్నవింపవచ్చితిమనశీ, దేవుఁడనుకంప, మతివెలి

మాన్చి । వేవేనిలింపా, వనుఁడై పరమ, పావనరఘుకులోద్భవుఁడయ్యెననిసురముని పనివినె గణుతింపరా। మావతారసహస్రాంశసమమాహరిలీ । లావతారము లెవ్వియైన రాముఁడు. శివుఁడు । నీవు రామునిభక్తిసేవింపు మెచ్చ । రావిభు భావింతురనఘులై వారవ్యయసుఖముఁగాంతురనై దైత్యుఁడు. మాంగ. 3

